


# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు







## కలసిరండి.. అద్భుతాలు సృష్టిద్దాం

- వికసిత్ భారత్ నిర్మాణంలో ఏపీ మెయిన్ గ్రోత్ ఇంజన్‌గా నిలవాలి
- దేశానికి వచ్చిన పెట్టుబడుల్లో 25.3 శాతం ఏపీకి వచ్చాయి
- పెట్టుబడిదారులను ఏపీ అభివృద్ధిలో దీర్ఘకాలిక భాగస్వాములుగా చూస్తాం
- ఏపీ వ్యాప్తంగా 23 క్లస్టర్ల అభివృద్ధి
- గుజరాత్-ఏపీ కలిసి పనిచేస్తే అద్భుతాలు సృష్టించవచ్చు
- అహ్మదాబాద్‌లో సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్ రోడ్ షోలో మంత్రి లోకేష్
- ఏపీలో పెట్టుబడులకు గుజరాత్ పారిశ్రామికవేత్తలకు పిలుపు

2

వికసిత్ భారత్ నిర్మాణంలో ఏపీ మెయిన్ గ్రోత్ ఇంజన్‌గా నిలవాలని కోరుకుంటోందని, ఇందుకు పెట్టుబడిదారులు మద్దతుగా నిలవాలని ఏపీ విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ కోరారు. ఏపీఈడీబీ ఆధ్వర్యంలో అహ్మదాబాద్‌లో జరిగిన సీఐఐ (కాన్ఫడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ) పార్టనర్ షిప్ సమ్మిట్ రోడ్ షోలో మంత్రి నారా లోకేష్ పారిశ్రామికవేత్తలకు పిలుపునిచ్చారు. 'అభివృద్ధి దిశగా ఏపీ శరవేగంగా దూసుకెళ్తోంది. ఈ ప్రయాణంలో గుజరాత్ పారిశ్రామిక రంగం భాగస్వామి కావాలని మేం కోరుకుంటున్నాం" అంటూ అద్భుతాలు సృష్టించడానికి కలసిరావాలని కోరారు.

## జెట్ 'స్పీడ్'తో స్వప్నయాత్ర

- నిండైన సంకల్పంతో 48 గంటలు పరుగు...
- లోకేష్ 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' మంత్రం
- ఢిల్లీనుంచి అహ్మదాబాద్ వరకూ... పెట్టుబడుల వేట
- ఈజ్ నుంచి స్పీడ్‌కు మారిన పాలనా సంస్కృతి
- ఒక్కో సమావేశం వెనుక ఒక్కో రంగం, ఒక్కో కల
- ఫార్మానుంచి డేటా సెంటర్ల వరకూ అన్నీ ఏపీవైపే
- యువతకు ఉద్యోగాలే అంతిమ లక్ష్యంగా పర్యటన

రాత్రి పదకొండు గంటలు దాటినా ఫోన్‌లో ఫైళ్లు తిరగేస్తున్న మంత్రి. తెల్లవారుజామునే విమానం ఎక్కి మరో నగరం చేరిన మంత్రి. ఒక సమావేశం ముగియకముందే మరో సమావేశానికి సిద్ధమవుతున్న మంత్రి. ఇదేమీ సినిమా సీన్ కాదు... ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ నిత్యజీవితంలో రెండు రోజుల టూర్ చిత్రం. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'కు రాష్ట్ర పాలనా సంస్కృతిని మార్చామని అనేక సందర్భాల్లో చెప్తూ వచ్చిన యువ మంత్రి, ఆ మాటల వెనుక నిబద్ధతను నిరూపించేలా సాగించిన ఢిల్లీ, అహ్మదాబాద్ పర్యటనల రియల్ సీన్. రెండు రోజులు. రెండు నగరాలు. ప్రతి నిమిషాన్నీ వెచ్చించిన తీరు చూస్తే, ఇది కేవలం పర్యటనగా కాకుండా, రాష్ట్ర భవిష్యత్తుకు యువ సైన్యాధినేత సాగించే యుద్ధతంత్రంలా అనిపించకపోదు.

4





## రైతుకు ధర భరోసా.. వినియోగదారుడికి ఊరట

- రైతుబజార్లలో కిలో సన్నబియ్యం రూ.50.. ఉల్లిపాయలు రూ.35
- ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా కిలో చక్కీ గోధుమపిండి రూ.27కు సరఫరా
- కొనుగోలు కార్యక్రమాలకు రూ.2,216.48 కోట్ల ఆర్థిక మద్దతు అవసరమని అంచనా
- సీఎం చంద్రబాబు సూచనలతో సమగ్ర కార్యాచరణ
- మంత్రుల బృందం భేటీలో నిర్ణయాలు వెల్లడించిన మంత్రి అచ్చెన్నాయుడు

11

రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించడం, వినియోగదారులకు నిత్యావసర వస్తువులను సరసమైన ధరలకు అందించడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. రైతుబజార్లు, ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా నిత్యావసర సరుకులను అందిస్తూ ప్రజలపై ధరల భారం తగ్గిస్తున్నామన్నారు. మరోవైపు మార్కెట్ అవసరాలకు అనుగుణంగా పంటల సాగును ప్రోత్సహించి, రైతులకు కొనుగోలు భరోసా కల్పించేలా సమగ్ర ప్రణాళిక రూపొందించినట్లు వెల్లడించారు. రాష్ట్రంలో ధరల పర్యవేక్షణ, నిత్యావసరాల ధరల స్థిరీకరణ, వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర, రబీ పంటల ప్రణాళికపై మంత్రుల బృందం తీసుకున్న నిర్ణయాలను మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించారు.

### లోపలి పేజీలో..

#### ఫార్మా రంగంలో పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టండి



- క్లస్టర్ మోడల్‌లో ఏపీలో పారిశ్రామిక అభివృద్ధి
- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ మా ప్రత్యేకత
- అహ్మదాబాద్‌లో ఫార్మా రంగంపై 'రౌండ్ టేబుల్'లో మంత్రి లోకేష్
- నక్కపల్లిలో అభివృద్ధి చేస్తున్న బల్క్ డ్రగ్ పార్క్‌లో పెట్టుబడులకు ఆహ్వానం

#### అభివృద్ధి పనుల్లో జాప్యానికి తావులేదు



- నిరంతర పర్యవేక్షణతోనే సకాలంలో పూర్తి
- అధికారులతో మంత్రి నిమ్మల రామానాయుడు
- పాలకొల్లులో కోట్ల రూపాయల పనుల పురోగతిపై మంత్రి సమీక్ష

#### యూనిఫాం గౌరవాన్ని, బాధ్యతను పెంచుతుంది



- పోలీసు విధుల్లో నిజాయితీ, క్రమశిక్షణ, సేవాభావం కీలకం
- శిక్షణ పూర్తిచేసుకున్న 231 మంది కానిస్టేబుళ్లకు మంత్రి నారాయణ అభినందనలు
- వెంకటగిరిలో పాసింగ్ అవుట్ పెరేడ్‌లో పాల్గొన్న మంత్రి




# వికసిత్ భారత్ నిర్మాణంలో ఏపీ మెయిన్ గ్రోత్ ఇంజన్‌గా నిలవాలి

- **దేశానికి వచ్చిన పెట్టుబడుల్లో 25.3 శాతం ఏపీకి వచ్చాయి**
- **పెట్టుబడిదారులను ఏపీ అభివృద్ధిలో దీర్ఘకాలిక భాగస్వాములుగా చూస్తాం**
- **ఏపీ వ్యాప్తంగా 23 క్లస్టర్ల అభివృద్ధి**
- **గుజరాత్- ఏపీ కలిసి పనిచేస్తే అద్భుతాలు సృష్టించవచ్చు**
- **అహ్మదాబాద్‌లో సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్ రోడ్ షోలో ఏపీ మంత్రి లోకేష్**
- **ఏపీలో పెట్టుబడులకు గుజరాత్ పారిశ్రామికవేత్తలకు మంత్రి పిలుపు**



అహ్మదాబాద్ (చైతన్య రథం): వికసిత్ భారత్ నిర్మాణంలో ఏపీ మెయిన్ గ్రోత్ ఇంజన్‌గా నిలవాలని కోరుకుంటోందని, ఇందుకు పెట్టుబడిదారులు మద్దతుగా నిలవాలని ఏపీ విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ కోరారు. ఏపీఈడీబీ ఆధ్వర్యంలో అహ్మదాబాద్‌లో జరిగిన సీఐఐ (కాన్ఫడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ) పార్టనర్ షిప్ సమ్మిట్ రోడ్ షోలో మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. "అహ్మదాబాద్‌కు రావడం ఎంతో ఆనందంగా ఉంది. దేశ ఆర్థిక ప్రగతిలో గుజరాత్‌కు ప్రత్యేకస్థానం ఉంది. పారిశ్రామికవేత్తల స్ఫూర్తి, మౌలిక సదుపాయాలు, విధానాలు, వాటి అమలుతో ఎలాంటి ఫలితాలు సాధించవచ్చో గుజరాత్ నిరూపించింది. ప్రధాని నరేంద్ర మోదీ గుజరాత్ అభివృద్ధి ప్రయాణాన్ని తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించారు. దేశానికి గొప్ప ప్రధానిని అందించిన గుజరాత్ ప్రజలకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నా. వైబ్రంట్ గుజరాత్ మోడల్ పెట్టుబడులు, అంతర్జాతీయ భాగస్వామ్యాలకు ఒక ప్రధాన వేదికగా ఎదిగింది. 2047 నాటికి వికసిత్ భారత్‌ను నిర్మించాలని ప్రధాని లక్ష్యంగా పెట్టుకున్నారు. వికసిత్ భారత్ ప్రయాణంలో ఏపీ కూడా ప్రధాన గ్రోత్ ఇంజన్‌గా నిలవాలని కోరుకుంటోంది. అందుకే ఈ రోజు ఇక్కడికి వచ్చాను. అభివృద్ధి దిశగా ఏపీ శరవేగంగా దూసుకెళ్తోంది. ఈ ప్రయాణంలో గుజరాత్ పారిశ్రామిక రంగం భాగస్వామి కావాలని మేం కోరుకుంటున్నాం" అని పిలుపునిచ్చారు.

### దేశానికి వచ్చిన పెట్టుబడుల్లో 25.3 శాతం ఏపీకి వచ్చాయి

"ఏపీ అభివృద్ధి విషయంలో మాకో స్పష్టమైన లక్ష్యముంది. అత్యుత్తమ పెట్టుబడులు, సాంకేతికతలు, కంపెనీలను ఆకర్షించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. అవి కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా గ్రౌండింగ్ అయ్యేలా చూస్తున్నాం. సీఎం చంద్రబాబు దార్శనిక నేత. ముందుచూపుతో ఆలోచించి, నిర్ణయాలు వేగంగా అమలు చేయాలని ఎప్పుడూ విశ్వసిస్తారు. అదే ఆలోచనా విధానం మా పెట్టుబడుల వ్యూహానికి మార్గదర్శకంగా ఉంది. 25మంది మంత్రుల్లో 17మంది కొత్తవారు. చంద్రబాబు కేబినెట్‌లో నేను సీనియర్ మంత్రిని. ఇది నా రెండో టర్మ్. అభివృద్ధి విషయంలో మా అందరిలో కసి ఉంది. 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' ఏపీ ప్రత్యేకత. 2025-26 ఆర్థిక సంవత్సరం తొలి తొమ్మిది నెలల్లోనే దేశానికి వచ్చిన పెట్టుబడుల్లో 25.3 శాతం ఏపీకి వచ్చాయి. ఇది కేవలం ప్రారంభం మాత్రమే. ప్రైవేట్ రంగాన్ని మించి ప్రభుత్వం కూడా వేగంగా పనిచేయగలదని మేం నమ్ముతున్నాం. ఇక్కడ వేదికపై ఉన్న పారిశ్రామికవేత్తలు తమ కంపెనీలను ఎలా అభివృద్ధి చేశారో చూస్తే నిజంగా అద్భుతంగా ఉంది. అదే విధంగా ప్రభుత్వం కూడా మరింత వేగంగా పనిచేయాలి. ప్రభుత్వం వేగంగా ఆలోచించాలి, పరిస్థితులకు అనుగుణంగా చురుగ్గా నిర్ణయాలు తీసుకోవాలి" అని మంత్రి లోకేష్ ఉద్ఘాటించారు.



### పెట్టుబడిదారులు విధానాల్లో స్పష్టత, స్థిరత్వం కోరుకుంటున్నారు

"ఈ రోజుల్లో పెట్టుబడిదారులు నమ్మకమైన భాగస్వాముల కోసం చూస్తున్నారు. ఆ భాగస్వాముల్లో ప్రభుత్వం కూడా ఎంతో ముఖ్యమైనది. పెట్టుబడిదారులు కేవలం ల్యాండ్ కోసం మాత్రమే చూడటం లేదు. వారికి నమ్మకమైన విద్యుత్, మౌలిక సదుపాయాలు, నైపుణ్యం కలిగిన మానవ వనరులు కావాలి. విధానాల్లో స్పష్టత, స్థిరత్వం కావాలి. స్పీడ్ కావాలి. పెట్టుబడి ప్రకటన తర్వాత కూడా తమతో కలిసి పనిచేసే ప్రభుత్వం కావాలి. అలాంటి విధానాలను మేం తీసుకువస్తున్నాం. పెట్టుబడులను ఆకర్షించడం మొదటి అడుగు మాత్రమే. పెట్టుబడుల గ్రౌండింగే అసలు పరీక్ష. గూగుల్ ఏఐ హబ్ పెట్టుబడి ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం. విశాఖలో గూగుల్ చేపడుతున్న 15 బిలియన్ డాలర్ల ఏఐ హబ్, డేటా సెంటర్ పెట్టుబడి మేం సాధించిన అతిపెద్ద పెట్టుబడుల్లో ఒకటి. ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్, ఇతర భారీ ప్రాజెక్టుల విషయంలోనూ అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేశాయి" అని లోకేష్ వివరించారు.

### ఏపీలో డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ ఉంది

గూగుల్‌ను 13 నెలల్లోనే రాష్ట్రానికి తీసుకువచ్చాం. కేంద్రంతో కలిసి అవసరమైన, విధానపరమైన మార్పులు తీసుకువచ్చాం. గుజరాత్‌లో

(తరువాయి 3లో..)

చైతన్యరథం

# వికసిత్ భారత్ నిర్మాణంలో ఏపీ మెయిన్ గ్రోత్ ఇంజన్‌గా నిలవాలి






(2వ పేజీ తరువాయి..)

డబుల్ ఇంజన్ సర్కార్ ఉంటే.. ఏపీలో డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ ఉంది. ఏపీలో నమో అంటే నరేంద్ర మోదీతో పాటు నాయుడు-మోదీజీ జోడీ అని అర్థం. ఇద్దరూ ఎంతో సమర్థంగా పనిచేస్తున్నారు. దేశ ప్రయోజనాల కోసం, రాష్ట్ర ప్రయోజనాల కోసం మేం కలిసి పనిచేస్తున్నాం. అదే గణనీయమైన మార్పును తీసుకొస్తోంది. మరో ఉదాహరణ ఆర్సెలార్ మిట్టల్ గ్రీన్‌ఫీల్డ్ స్టీల్ ప్లాంట్. ఈ ప్లాంట్ వార్షిక ఉత్పత్తి సామర్థ్యం సుమారు 17 మిలియన్ మెట్రిక్ టన్నులు. పెట్టుబడి దాదాపు 12 బిలియన్ డాలర్లకు పైగా ఉండనుంది. ఆదిత్య మిట్టల్‌తో మొదటిసారి జూమ్ ద్వారా మాట్లాడినప్పటి నుంచి శంకుస్థాపన జరిగే వరకు కేవలం 17 నెలలు పట్టింది. ఇందులో పర్యావరణ అనుమతులు, సుమారు 3వేల ఎకరాల భూమి, 660 కుటుంబాల పునరావాసం, ఆర్ అండ్ ఆర్ వంటి అంశాలు కూడా ఉన్నాయి. ఇవన్నీ ఎలాంటి సమస్యలు లేకుండా పూర్తి చేశాం. ప్రాజెక్టును 2029 మొదటి త్రైమాసికం నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఏపీ స్పీడ్‌కు ఇది నిదర్శనం. పెట్టుబడిదారులకు అవసరమైన అన్ని సేవలు వేగవంతంగా అందించడం జరుగుతుంది" అని వివరించారు.

"ఎవరైనా పారిశ్రామికవేత్త ఏదైనా సమస్యతో వచ్చినప్పుడు.. దానిని వ్యక్తిగత సమస్యగా చూడకుండా వ్యవస్థాగత సమస్యగా పరిగణిస్తా. అందుకే నన్ను కొంతమంది ఆంధ్రప్రదేశ్‌కు డోలో-650 అని సరదాగా అంటారు. మీకు తలనొప్పి వచ్చినప్పుడు నన్ను గుర్తు చేసుకుంటారు, లేకపోతే మరిచిపోతారు. కానీ పెట్టుబడిదారుడికి ఏదైనా సమస్య లేదా సవాల్ ఎదురైతే.. అది కేవలం అతని సమస్య కాదు. ఆ సమస్యకు వ్యవస్థాగత పరిష్కారం చూపాలి అనేది మా విధానం. మా యువ ఐఏఎస్ అధికారులు విధాన నిర్ణయాలు తీసుకునే స్థాయిలో ఉన్న అధికారులతో కలిసి పనిచేస్తున్నారు. ఒక పారిశ్రామికవేత్తకు ఒక సమస్య ఉంటే.. ఇలాంటి సమస్య ఇంకెవరికి రాకుండా వ్యవస్థలో ఏం మార్చాలి అని వెనక్కి వెళ్లి పరిశీలిస్తాం. ఇదే ఉత్సాహంతో మేము పనిచేస్తున్నాం" అని మంత్రి లోకేష్ ఉత్సాహంగా ప్రకటించారు.

### పెట్టుబడిదారులను ఏపీ అభివృద్ధిలో దీర్ఘకాలిక భాగస్వాములుగా చూస్తాం

"మూడు 'ఎస్'లు.. స్పీడ్, స్టెబిలిటీ, సర్వీస్ ఏపీ ప్రత్యేకతలు. పెట్టుబడిదారులు ప్రభుత్వం వద్దకు అనుమతుల కోసం వచ్చేవారిగా కాకుండా.. మేం వారిని ఏపీ అభివృద్ధిలో దీర్ఘకాలిక భాగస్వామిగా చూస్తాం. సమస్యలు ఏవైనా ఉంటే కలిసి పరిష్కరిస్తాం. పెట్టుబడిదారులు జాయింట్ వెంచర్ భాగస్వాముల కోసం చూస్తున్నారు. ఎలక్ట్రానిక్స్ రంగం ఇందుకు మంచి ఉదాహరణ. డిఫెన్స్ రంగంలో కూడా మేం ఇలాంటి విజయాలను సాధించాం. ఈ రోజు అందరూ స్కైరూట్ కంపెనీ గురించి మాట్లాడుతున్నారు. మేం వారిని ఏడాది క్రితమే గుర్తించి మా స్పేస్ సిటీలో 300 ఎకరాల భూమిని కేటాయించాం. మరో ఉదాహరణ సాగర్ డిఫెన్స్ కంపెనీ. రక్షణ రంగంలో భారతదేశం గర్వించదగిన సంస్థల్లో ఇదొకటి. ఫిషింగ్ హార్బర్‌లో 150 మీటర్ల ఫ్రంటేజ్‌ను వారికిచ్చాం. వారు స్థానిక మత్స్యకారులతో కలిసి పనిచేస్తూ మొత్తం ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేస్తున్నారు. వచ్చే ఏడాది చివరినాటికి సముద్ర డ్రోన్లను ఏపీలోనే తయారు చేయబోతున్నారు. వారు మా రాష్ట్రానికి వచ్చినప్పుడు కంపెనీ విలువ సుమారు రూ.3వేల కోట్లు. ఇప్పుడు రూ.23వేల కోట్ల వాల్యుయేషన్‌తో పెట్టుబడులు సమీకరించారు. అందువల్ల ఆంధ్రప్రదేశ్ మీ పెట్టుబడులకు ఒక ప్రత్యేకమైన ప్రయోజనాన్ని అందిస్తుంది" అని లోకేష్ వివరించారు.

### ఏపీ అభివృద్ధిలో ఇంధన రంగ ప్రాముఖ్యత

"ఏపీ అభివృద్ధి ప్రయాణంలో ఇంధన రంగం ప్రధానమైంది. ఏపీలో 175 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఏపీలో 23 రంగాల వారీగా ప్రత్యేక క్లస్టర్ల అభివృద్ధికి కృషిచేస్తున్నాం. క్లస్టర్లలో ఎలక్ట్రానిక్స్, ఆటోమోటివ్, గ్రీన్ ఎనర్జీ, ఫార్మాస్యూటికల్స్, మెడికల్ డివైసెస్, స్టీల్, డ్రోన్లు, ఆక్వాకల్చర్, అడ్వాన్స్‌డ్ మ్యానుఫ్యాక్చరింగ్ తదితర అభివృద్ధి చెందుతున్న రంగాలున్నాయి. వ్యవసాయం కూడా ముఖ్యమైన రంగమే. ఆక్వాకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నాం. ఇండియన్ హార్టికల్చర్ మిషన్‌లో లక్ష కోట్ల పెట్టుబడులు రానున్నాయి. ఒక కంపెనీని మాత్రమే ఏపీకి తీసుకురావడం మా లక్ష్యం కాదు. మొత్తం ఎకోసిస్టమ్‌ను నిర్మించడమే లక్ష్యం. ఈ క్లస్టర్లలో భాగస్వాములై ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రయాణంలో భాగం కావాలని మిమ్మల్ని ఆహ్వానిస్తున్నాం" అని మంత్రి లోకేష్ పిలుపునిచ్చారు.

### విశాఖ, అమరావతి, తిరుపతి ఎకనామిక్ రీజియన్‌లను అభివృద్ధి చేస్తాం

హైదరాబాద్ ఏవిధంగా అభివృద్ధి సాధించిందో మనం చూశాం. చంద్రబాబు ఒక విషయాన్ని నమ్మితే దానిని అమలుచేసి చూపిస్తారు. హైదరాబాద్‌ను ఏవిధంగా అభివృద్ధి చేశారో అమరావతిలో కూడా దానిని కొనసాగించాలనే పట్టుదలతో ఉన్నారు. హైదరాబాద్ ఫస్ట్ చాప్టర్. అమరావతి సెకెండ్ చాప్టర్. విశాఖ, అమరావతి, తిరుపతి ఎకనామిక్ రీజియన్‌లను అభివృద్ధి చేస్తాం. ప్రతి ప్రాంతానికి ప్రత్యేక రంగాలపై దృష్టి ఉంటుంది. క్లస్టర్ ఆధారిత అభివృద్ధి మా ప్రధాన విధానం. వ్యవసాయం నుంచి క్వాంటం టెక్నాలజీ వరకు ప్రతి రంగాన్ని గుర్తించి.. వాటిపై ప్రత్యేకంగా దృష్టి పెడుతున్నాం" అని వివరించారు.

### గుజరాత్- ఏపీ కలిసి పనిచేయాలి

గుజరాత్‌లో వ్యాపారాలను నిర్మించి, దేశమంతటా విస్తరించి ప్రపంచస్థాయిలో పోటీ పడుతున్న అనేక కంపెనీలున్నాయి. గుజరాత్ లేదా ఏపీలో ఏదోక రాష్ట్రాన్ని ఎంచుకోవాలని మేం మిమ్మల్ని కోరడం లేదు. రెండు రాష్ట్రాలు కలిసి పనిచేయగలవని విశ్వసిస్తున్నా. తూర్పు భారతదేశానికి వ్యూహాత్మక గేట్‌వేగా, మీ తదుపరి అభివృద్ధి వేదికగా ఏపీని వినియోగించుకోవాలి. గుజరాత్, ఏపీ కలిసి పనిచేస్తే అద్భుతాలు సృష్టించగలవని నమ్ముతున్నా. ఏపీలో పెట్టుబడులు పెట్టాలని గుజరాత్ పారిశ్రామికవేత్తలకు విజ్ఞప్తి చేస్తున్నా. నవంబర్‌లో పార్టనర్ షిప్ సమ్మిట్ ఉంది. ప్రస్తుతం 200 మిలియన్ డాలర్లు ఉన్న ఏపీ ఆర్థిక వ్యవస్థ.. 2047నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. 15శాతం వృద్ధిరేటు లక్ష్యంగా పెట్టుకున్నాం. మీరందరూ ఏపీకి రావాలని ఆహ్వానిస్తున్నా. వచ్చే రెండు నెలల్లోనే మనందరం కలిసి అద్భుతాలు సృష్టిద్దాం" అని మంత్రి లోకేష్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీఐఐ గుజరాత్ స్టేట్ కౌన్సిల్ ఛైర్మన్, సింఫనీ లిమిటెడ్ ఎండీ అచల్ బకేరీ, ఏపీఐఐసీ లిమిటెడ్ వైస్ ఛైర్మన్, ఎండీ ఏఎస్ దినేష్ కుమార్, రెన్యూ స్టేట్ అఫైర్స్ వైస్ ప్రెసిడెంట్ త్రిభువన్ ధర్మాన, రస్నా గ్రూప్ ఛైర్మన్ పిరుజ్ కంభట్ట, ఏపీఐఐసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (నార్త్) సి యశ్వంత్ కుమార్ రెడ్డి, గుజరాత్‌కు చెందిన పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.









చైతన్యరథం






# జెట్ 'స్పీడ్'తో స్వప్నయాత్ర

## 48 గంటల పరుగు... లక్ష్యం ఏపీ

- లోకేష్ 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' మంత్రం
- ఢిల్లీనుంచి అహ్మదాబాద్ వరకూ... పెట్టుబడుల వేట
- ఈజ్ నుంచి స్పీడ్‌కు మారిన పాలనా సంస్కృతి
- ఒక్కో సమావేశం వెనుక ఒక్కో రంగం, ఒక్కో కల
- ఫార్మానుంచి డేటా సెంటర్ల వరకూ అన్నీ ఏపీవైపే
- యువతకు ఉద్యోగాలే అంతిమ లక్ష్యంగా పర్యటన



రాత్రి పదకొండు గంటలు దాటినా ఫోన్‌లో ఫైళ్లు తిరగేస్తున్న మంత్రి. తెల్లవారుజామునే విమానం ఎక్కి మరో నగరం చేరిన మంత్రి. ఒక సమావేశం ముగియకముందే మరో సమావేశానికి సిద్ధమవుతున్న మంత్రి. ఇదేమీ సినిమా సీన్ కాదు... ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ నిత్యజీవితంలో రెండు రోజుల టూర్ చిత్రం. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'కు రాష్ట్ర పాలనా సంస్కృతిని మార్చామని అనేక సందర్భాల్లో చెప్తూ వచ్చిన యువ మంత్రి, ఆ మాటల వెనుక నిబద్ధతను నిరూపించేలా సాగించిన ఢిల్లీ, అహ్మదాబాద్ పర్యటనల రియల్ సీన్. రెండు రోజులు. రెండు నగరాలు. ప్రతి నిమిషాన్నీ వెచ్చించిన తీరు చూస్తే, ఇది కేవలం పర్యటనగా కాకుండా, రాష్ట్ర భవిష్యత్తుకు యువ సైన్యాధినేత సాగించే యుద్ధతంత్రంలా అనిపించకపోదు.

### సమయమే సంపదన్నట్టు...


దేశ రాజధాని ఢిల్లీలో ఒక రోజు, పారిశ్రామిక రాజధాని అహ్మదాబాద్‌లో మరో రోజు. ప్రతి నిమిషాన్నీ ఎంత పకడ్బందీగా ప్లాన్ చేసుకున్నారో అర్థమవుతుంది.

వీటికి తోడు ఒక రాష్ట్ర ముఖ్యమంత్రితో భేటీ, ఒక రౌండ్‌టేబుల్ సమావేశం, ఒక రోడ్‌షో, ఒక కీలక సదస్సులో పార్టిసిపేషన్ –ఇలా ప్రతి కార్యక్రమం వెనుక నిర్దుష్ట లక్ష్యముంది. సాధారణంగా రాజకీయ నాయకుల పర్యటనలంటే లాంఛనప్రాయ భేటీలు, ఫోటో సెషన్లు అనుకుంటాం. కానీ లోకేష్ పర్యటన అందుకు పూర్తి భిన్నం. ప్రతి భేటీ వెనుక ఒక రంగం ఉంది. ప్రతి చర్చ వెనుక పెట్టుబడి ప్రతిపాదన ఉంది. ప్రతి ఆహ్వానం వెనుక ఏపీలో కొత్త పరిశ్రమ, కొత్త నైపుణ్యం, కొత్త ఉపాధి కల్పించాలన్న తపన కనిపిస్తుంది.



### ఢిల్లీలో టెక్ దిగ్గజాలతో డీల్స్ దిశగా అడుగులు

పర్యటనలో మొదటి అంకం దేశ రాజధాని ఢిల్లీ నుంచే మొదలైంది. ఇక్కడ వివో, సిస్కో, అబాట్, మాస్టర్‌కార్డ్, ఎసఏపీ, గోద్రేజ్, యారావంటి అంతర్జాతీయ, జాతీయస్థాయి దిగ్గజ సంస్థల ప్రతినిధులతో మంత్రి లోకేష్ చర్చలు జరిపారు. తిరుపతిలో ఎలక్ట్రానిక్స్ తయారీ కేంద్రం ఏర్పాటు నుంచి విశాఖపట్నంలో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ (జీసీసీ) విస్తరణ వరకు, నక్కపల్లిలో మెడికల్ డివైసెస్, జెనరిక్ మందుల తయారీ నుంచి కాకినాడలో గ్రీన్ అమ్మోనియా ప్లాంటు ఏర్పాటు వరకు –ఒక్కో కంపెనీతో ఒక్కో నిర్దుష్ట ప్రతిపాదనపై మంత్రి చర్చించారు. ఇదేదో సాధారణ మర్యాదపూర్వక సమావేశాల మాదిరిగా కాకుండా, ఏ కంపెనీకి (తరువాయి 5లో..)






# జెట్ 'స్పీడ్'తో స్వప్నయాత్ర

## 48 గంటల పరుగు... లక్ష్యం ఏపీ

(4వ పేజీ తరువాయి.. )

ఏ రంగంలో బలముందో, ఏపీలో ఏ ప్రాంతం ఆ కంపెనీకి సరిగ్గా సరిపోతుందో ముందుగానే అధ్యయనం చేసి వెళ్లిన తీరుకు నిదర్శనం.

### అహ్మదాబాద్‌లో పరిశ్రమల పరంపర

ఢిల్లీ పర్వం ముగియగానే మంత్రి బృందం అహ్మదాబాద్ బాట పట్టింది. గుజరాత్ నేల పారిశ్రామిక సంస్కృతికి పెట్టింది పేరు. అక్కడ టోరెంట్, వెల్‌స్పన్, గోకుల్ ఆగ్రో, చిరిపాల్, ఎస్‌టీ టెలిమీడియా, ఈప్యాక్, ఆస్ట్రల్ పైప్స్, ఎంక్యూర్, విశాఖ గ్రూప్‌వంటి పారిశ్రామిక దిగ్గజాలతో మంత్రి లోకేష్ వరుస భేటీలు సాగించారు. ఫార్మా, పునరుత్పాదక ఇంధనం, స్టీల్, టెక్స్‌టైల్స్, సోలార్, డేటా సెంటర్లు, పైపులు, బయోసిమిలర్స్, ప్యాకేజింగ్‌వంటి విభిన్న రంగాల్లో ఏపీలో పెట్టుబడులకు గల అవకాశాలను సవివరంగా వివరించారు. రాష్ట్రానికి తరలిరమ్మంటూ ఆహ్వానించారు. ఇప్పటికే ఏపీలో అడుగుపెట్టివుంటే.. విస్తరణకూ ప్రతిపాదించారు. ఒక్కో సమావేశాన్ని పరిశీలిస్తే, మంత్రి ఎంత హోంవర్క్ చేసి వెళ్లారో అర్థమవుతుంది.

### ఫార్మా రంగంపై ప్రత్యేక దృష్టి -రౌండ్‌టేబుల్ భేటీ

అహ్మదాబాద్ పర్యటనలో అత్యంత కీలకమైనది ఫార్మా రంగంపై నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశం. సీఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్ 2026లో భాగంగా, ఏపీ ఈడీబీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో మంత్రి లోకేష్ కీలక ప్రసంగం చేశారు. అనకాపల్లి జిల్లా నక్కపల్లిలో ప్రజాప్రభుత్వం అభివృద్ధి చేస్తున్న బల్క్ డ్రగ్ పార్క్ గురించి వివరిస్తూ, ఫార్మా రంగంలో పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టాలని పారిశ్రామికవేత్తలకు పిలుపునిచ్చారు. గణాంకాలతో సహా ఏపీ ఫార్మా సామర్థ్యాన్ని మంత్రి ఆవిష్కరించిన తీరు ఆకట్టుకుంటుంది. 2030 నాటికి భారత ఫార్మా మార్కెట్ 130 బిలియన్ డాలర్ల స్థాయికి చేరనుందని, ఇందులో ఏపీ భారతదేశంలోనే మూడో అతిపెద్ద ఔషధ ఎగుమతిదారుగా నిలుస్తోందని వివరించారు. ప్రపంచ ఫార్మసీ మార్కెట్ విలువ 60 బిలియన్ డాలర్లుగా ఉంటే, అందులో ప్రపంచ సరఫరాలో భారతదేశ వాటా 20 శాతంగా ఉందని, 2030 నాటికి పేటెంట్ గడువు ముగియనున్న ఔషధాల విలువ ఏకంగా 251 బిలియన్ డాలర్లుగా ఉందని పేర్కొన్నారు. 11.05 బిలియన్ డాలర్ల విలువతో దేశంలోని టాప్-5 ఫార్మా రాష్ట్రాల్లో ఏపీ నిలిచిందన్న విషయాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు.

అనకాపల్లి, విశాఖపట్నం, శ్రీకాకుళం, నెల్లూరు, విజయనగరం ప్రాంతాల్లో నాలుగు ఫార్మాస్యూటికల్ క్లస్టర్లను అభివృద్ధి చేస్తున్నామని, విశాఖపట్నం భారతదేశపు ప్రముఖ మెడికల్ టెక్నాలజీ పార్క్ ఏఎంటీజెడ్‌కు కేంద్రంగా మారుతోందని మంత్రి వివరించారు. రాష్ట్రంలో ఆరు ఆపరేషనల్ పోర్టులు, నాలుగు గ్రీన్‌ఫీల్డ్ పోర్టులు ఉన్నాయని, నక్కపల్లి వద్ద 2,000 ఎకరాల్లో ఏర్పాటవుతున్న బల్క్ డ్రగ్ పార్క్ మొదటి దశ పూర్తయిందని చెప్పారు. విస్తారమైన భూమి, పోర్ట్ కనెక్టివిటీ, తక్కువ నిర్వహణ వ్యయాలు, బలమైన ఫార్మా ఎకోసిస్టమ్‌తో పాటు ప్రభుత్వ మద్దతు, పెట్టుబడి రాయితీలు నక్కపల్లి ఫార్మా పార్క్ ప్రధాన ఆకర్షణలుగా నిలుస్తున్నాయని పారిశ్రామికవేత్తలకు నమ్మకం కలిగించారు.

### క్లీన్ ఎనర్జీ కోసం టోరెంట్‌తో చర్చలు

టోరెంట్ గ్రూప్ చైర్మన్ సమీర్ మెహతా, డైరెక్టర్ షాన్ మెహతా, హోల్‌టైమ్ డైరెక్టర్ జిగీష్ మెహతాలతో సమావేశమైన మంత్రి లోకేష్.. ఎనర్జీ స్టోరేజ్, గ్రీన్ మాలిక్యూల్స్‌లోకి టోరెంట్ పవర్ ప్రకటించిన విస్తరణ ప్రణాళికకు అనుగుణంగా, పంప్డ్-స్టోరేజ్, గ్రీన్ హైడ్రోజన్, ఇతర క్లీన్ ఎనర్జీ ప్రాజెక్టులకు ఏపీని ఎంపిక చేసుకోవాలని ప్రతిపాదించారు. సౌర, పవన, హైబ్రిడ్ పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టుల అవకాశాలనూ పరిశీలించాలన్నారు. బ్యాక్‌వర్డ్ ఇంటిగ్రేషన్ కోసం టోరెంట్ వైజాగ్ ప్లాంట్ ఏపీఐలు, అధునాతన ఇంటర్మీడియట్‌లపై దృష్టి సారించిన నేపథ్యంలో, రాష్ట్రంలోని ఫార్మా క్లస్టర్లలో ఏపీఐ తయారీ సామర్థ్యాలను విస్తరించే అవకాశాలను అన్వేషించాలని సూచించారు. వెల్‌స్పన్ వరల్డ్ (ఇండియా) గ్రూప్ సీఈఓ నితిన్ జైన్‌తో మంత్రి భేటీ అయిన లోకేష్.. విశాఖలో వెల్‌స్పన్ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ ఏర్పాటుకు ప్రతిపాదించారు. కాకినాడలో టెక్స్‌టైల్స్, లాజిస్టిక్స్, డీఐ పైపుల తయారీ, పైపు కోటింగ్ యూనిట్, గ్రీన్ అమోనియా తయారీ యూనిట్‌లను ఏర్పాటు చేసేందుకు వీలుగా వెల్‌స్పన్ ఇండస్ట్రియల్ పార్క్‌ను నెలకొల్పాలని సూచించారు. గత ఏడాది దావోస్ సదస్సులో సీఎం చంద్రబాబుతో జరిపిన చర్చల్లో చేసిన ప్రతిపాదనల పురోగతినీ సమీక్షించారు. గోకుల్ ఆగ్రో రిసోర్సెస్ లిమిటెడ్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ కనుభాయ్ జె ఠక్కర్‌తో సమావేశమైన లోకేష్.. కంపెనీ ప్రస్తుత నెల్లూరు ప్లాంట్‌కు విస్తరణగా పామాయిల్, సోయాబీన్ ఆయిల్ రిఫైనరీ ప్లాంట్ నెలకొల్పాలని ప్రతిపాదించారు.

### విశాఖలో టైర్ల తయారీకి చిరిపాల్ గ్రూప్‌తో భేటీ

చిరిపాల్ గ్రూప్ మేనేజింగ్ డైరక్టర్ బ్రిజ్ మోహన్ చిరిపాల్, గ్రూప్ అనుబంధ సంస్థ గ్రూ సోలార్ సీఈవో వినయ్ థదానితో సమావేశమైన లోకేష్.. రాష్ట్రంలోని మౌలిక సదుపాయాలు, రోడ్లు, విధానపరమైన మద్దతును పరిగణనలోకి తీసుకొని గ్రీన్ ఫీల్డ్ టైర్ల తయారీ ప్రాజెక్టును విశాఖపట్నంలో ఏర్పాటు చేయాల్సిందిగా ప్రతిపాదించారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖ మహానగరం అత్యుత్తమమైన కనెక్టివిటీతోపాటు అన్నివిధాలా అనుకూలతలు కలిగి ఉందని వివరించారు. ఎస్‌టీ టెలిమీడియా సంస్థ వైస్ ప్రెసిడెంట్ గౌతమ్ జెనా, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ లలిత్ టి కన్నాలతో సమావేశమైన సందర్భంలో.. డేటా సెంటర్ హబ్‌గా అభివృద్ధి చెందుతున్న విశాఖలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించారు. ఇప్పటికే గూగుల్ పనులు ప్రారంభించగా, రిలయన్స్‌వంటి సంస్థలు డేటా సెంటర్ల ఏర్పాటుకు ముందుకొచ్చాయని మంత్రి వివరించారు. ఈప్యాక్ గ్రూప్ చైర్మన్ భజరంగ్ బోత్రాతో సమావేశమైన సందర్భంలో.. డేటా సెంటర్ హబ్‌గా మారుతున్న విశాఖలో ఒక ప్రీ ఫ్యాబ్ నిర్మాణ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే, ఆస్ట్రల్ పైప్స్ లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ అల్కేష్ పంచల్‌తో సమావేశమైన సందర్భంలో.. కాకినాడ లేదా అనకాపల్లిలో పైపుల తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఆహ్వానించారు. వేగవంతమైన అనుమతులతోపాటు ఇతర రాష్ట్రాలకంటే మెరుగైన ప్రోత్సాహకాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. అలాగే, బయోసిమిలర్ రంగంలో బలమైన ట్రాక్ రికార్డ్ కలిగిన ఎంక్యూర్ ఫార్మాస్యూటికల్స్ గ్లోబల్ ప్రెసిడెంట్ దీపక్ గోండాలియాతో సమావేశమైన లోకేష్.. నక్కపల్లి క్లస్టర్‌లో బయోసిమిలర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని, నక్కపల్లి బల్క్ డ్రగ్ పార్క్‌లో ఏపీఐ, ఫెర్మెంటేషన్ ఆధారిత బల్క్-డ్రగ్ సామర్థ్యాన్ని ఏర్పాటు చేసే అవకాశాలను అన్వేషించాలని ప్రతిపాదించారు. విశాఖ గ్రూప్ ఎండి జిగీష్ భాష్ దోషితో సమావేశమై.. రెన్యువబుల్ ఎనర్జీ రంగంలో శరవేగంగా దూసుకుపోతున్న ఏపీలో సోలార్ మాడ్యూల్ తయారీ ప్లాంట్ ఏర్పాటుకు ప్రతిపాదించారు. ఇప్పటికే రెన్యూ, ప్రీమియర్ ఎనర్జీవంటి సంస్థలు ఏపీకి వచ్చాయని, ఎయిర్ పోర్టు, సీ పోర్టులకు సమీపంలోని నెల్లూరు, తిరుపతి, విశాఖపట్నం, అనకాపల్లిలో ఏదోకచోట ఫ్లెక్సిబుల్ ప్యాకేజింగ్ యూనిట్ ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని కోరారు.

### రాష్ట్రాధినేతలతోనూ చర్చలు

కేవలం పారిశ్రామిక దిగ్గజాలతోనే కాక, గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్‌తో తీర రాష్ట్రాల అభివృద్ధి, పోర్టులు, లాజిస్టిక్స్, పారిశ్రామికీకరణపై మంత్రి లోకేష్ విస్తృతంగా చర్చించారు. ఐసీసీ చైర్మన్ జై షాతో ఏపీని జాతీయ క్రీడా కేంద్రంగా అభివృద్ధి చేసే అవకాశాలపై మాట్లాడారు. ఇది కేవలం పారిశ్రామిక పెట్టుబడులకే పరిమితం కాకుండా, రాష్ట్రాన్ని బహుముఖంగా అభివృద్ధి చేయాలన్న మంత్రి దార్శనికతకు నిదర్శనం. సీఐఐ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్-2026 కోసం నిర్వహించిన రోడ్‌షోలోనూ మంత్రి పాల్గొన్నారు.

### కొత్త సంస్కృతిగా స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్

క్షణం తీరికలేని ఈ పరుగే లోకేష్ 'స్పీడ్' ఆఫ్ డూయింగ్ మంత్రానికి నిదర్శనం. వ్యవసాయం నుంచి తయారీ వరకు 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'ను రాష్ట్ర సంస్కృతిగా మార్చే ప్రయత్నం చేస్తున్నామని పీఏఎఫఐ వేదికగా మంత్రి చేసిన వ్యాఖ్య ఇక్కడ ప్రత్యేకంగా ప్రస్తావనార్హం. రాష్ట్రం 23 రంగాల క్లస్టర్ల ద్వారా పెట్టుబడులు, ఆవిష్కరణలు, ఉద్యోగాలపై దృష్టి పెడుతోందని కూడా ఆయన అదే వేదికపై వివరించారు.

### అసలు లక్ష్యం -యువతకు ఉద్యోగాలు

ఈ మొత్తం పరుగు పెట్టుబడుల కోసమే కాదు. దీని వెనుక సున్నితమైన మానవీయ కోణం ఉంది. ఒక ఫ్యాక్టరీ వస్తే ఉద్యోగాలు రావాలి. ఒక కంపెనీ వస్తే నైపుణ్యాలు పెరగాలి. ఒక పెట్టుబడి వస్తే స్థానిక యువతకు అవకాశాలు పెరగాలి. ఒక పరిశ్రమ వస్తే ఒక ప్రాంతం ఆర్థికంగా ఎదగాలి. ఇదే మంత్రి లోకేష్ అంతిమ లక్ష్యం. అందుకే ఢిల్లీనుంచి అహ్మదాబాద్ వరకు సాగిన చర్చల్లో టెక్నాలజీతో పాటు ఫార్మా, తయారీ, వ్యవసాయం, పునరుత్పాదక ఇంధనం, డేటా సెంటర్లు, లాజిస్టిక్స్, క్రీడలు వంటి అనేక రంగాలు చోటు చేసుకున్నాయి.

### నిద్రలేని నాయకుడి నిబద్ధత

రెండు రోజుల్లో రెండు నగరాలు, 21 కార్యక్రమాలు, డజనుకు పైగా దిగ్గజ సంస్థలతో లోతైన చర్చలు -ఇదంతా ఒక మంత్రి షెడ్యూల్ మాత్రమే కాదు, రాష్ట్ర భవిష్యత్తుకు యువ నాయకుడు పడుతున్న శ్రమకు అద్దం పట్టే చిత్రం. ఫలితాలు రేపు కనిపించవచ్చు, ఎల్లుండి అందొచ్చు. కానీ నిరంతర ప్రయత్నం, నిద్రలేని పరుగు మాత్రం -అనుక్షణం కనిపిస్తోంది. అదే నారా లోకేష్ 'స్పీడ్ ఆఫ్ డూయింగ్'.. రాష్ట్రాభివృద్ధి తంత్రం!!

# విశాఖలో ప్రి ఫ్యాబ్ నిర్మాణ కేంద్రం ఏర్పాటు చేయండి

### ఈప్యాక్ గ్రూప్ చైర్మన్ భజరంగ్ బోత్రాతో మంత్రి లోకేష్ భేటీ

అహ్మదాబాద్ (గుజరాత్): బులియన్ ట్రేడింగ్, ప్రీసియస్ మెటల్స్, కమాడిటీస్, డ్యూరబుల్స్ తయారీలో పేరెన్నికగన్న ఈ ప్యాక్ గ్రూప్ చైర్మన్ భజరంగ్ బోత్రాతో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అహ్మదాబాద్‌లో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... డేటా సెంటర్ హబ్‌గా మారుతున్న విశాఖపట్నంలో డేటా సెంటర్ల కోసం ఒక ప్రీ ఫ్యాబ్ నిర్మాణ కేంద్రాన్ని ఏర్పాటు చేయాల్సిందిగా కోరారు. ఈప్యాక్ చైర్మన్ భజరంగ్ బోత్రా మాట్లాడుతూ... ప్రస్తుతం తమ గ్రూప్ అనుబంధ సంస్థ అయిన ఈప్యాక్  డ్యూరబుల్స్ ఆధ్వర్యాన శ్రీసిటీ మ్యానుఫ్యాక్చరింగ్ క్లస్టర్‌లో తయారీ యూనిట్‌తోపాటు, శ్రీసిటీ సమీపంలోని మాంబట్టు



వద్ద ప్రిఫ్యాబ్ పీఈబీ, ఇన్సులేటెడ్ శాండ్‌విచ్-ప్యానెల్ తయారీ కేంద్రాలను నిర్వహిస్తోంది. మాంబట్టు ఫేజ్ 2 కేంద్రం ఏప్రిల్ 2026లో వాణిజ్య ఉత్పత్తిని ప్రారంభించిందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని భజరంగ్ బోత్రా తెలిపారు.

# ఫార్మా రంగంలో పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టండి

- **క్లస్టర్ మోడల్‌లో ఏపీలో పారిశ్రామిక అభివృద్ధి**
- **స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ మా ప్రత్యేకత**
- **అహ్మదాబాద్‌లో ఫార్మా రంగంపై 'రౌండ్ టేబుల్'లో మంత్రి లోకేష్**
- **నక్కపల్లిలో అభివృద్ధి చేస్తున్న బల్క్ డ్రగ్ పార్క్‌లో పెట్టుబడులకు ఆహ్వానం**



అహ్మదాబాద్: పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా సీఐఐ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్ 2026 –ఏపీ ఈడీబీ ఆధ్వర్యంలో ఫార్మారంగంపై అహ్మదాబాద్‌లో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో మంత్రి నారా లోకేష్ మాట్లాడారు. అనకాపల్లి జిల్లా నక్కపల్లిలో ప్రజాప్రభుత్వం అభివృద్ధి చేస్తున్న బల్క్ డ్రగ్ పార్క్ గురించి వివరించారు. మంత్రి మాట్లాడుతూ.. ఫార్మా రంగంలో పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించారు. ఫార్మాస్యూటికల్ తయారీ, ఔషధ ఎగుమతులు, ఆర్ అండ్ డీ, మౌలిక వసతులు, నైపుణ్యంతో కూడిన మానవ వనరులు వంటి అన్ని అంశాలను సమన్వయం చేస్తూ భారత ఫార్మా రంగ అభివృద్ధికి ఏపీ ప్రధాన కేంద్రంగా ఎదుగుతోంది. 2030 నాటికి భారత ఫార్మా మార్కెట్ 130 బిలియన్ డాలర్ల దిశగా వేగంగా అభివృద్ధి చెందుతోంది. ఏపీ భారతదేశంలో 3వ అతిపెద్ద ఔషధ ఎగుమతిదారుగా ఉంది. ప్రపంచ ఫార్మసీ మార్కెట్ విలువ 60 బిలియన్ డాలర్లు కాగా.. ప్రపంచ సరఫరాలో భారతదేశ వాటా 20శాతంగా ఉంది. 2030నాటికి పేటెంట్ గడువు ముగియనున్న ఔషధాల విలువ 251 బిలియన్ డాలర్లుగా ఉంది. 11.05 బిలియన్ డాలర్ల విలువతో భారతదేశ టాప్–5 ఫార్మా రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ నిలిచింది" అని వివరించారు.


**నక్కపల్లిలో అభివృద్ధి చేస్తున్న బల్క్ డ్రగ్ పార్క్‌లో పెట్టుబడులకు ఆహ్వానం**

"అనకాపల్లి, విశాఖపట్నం, శ్రీకాకుళం, నెల్లూరు, విజయనగరం ప్రాంతాల్లో 4 ఫార్మాస్యూటికల్ క్లస్టర్లను అభివృద్ధి చేయడం జరుగుతోంది. విశాఖపట్నం భారతదేశపు ప్రముఖ మెడికల్ టెక్నాలజీ పార్క్ ఏఎంటీజడ్‌కు కేంద్రంగా ఉంది. 6 ఆపరేషనల్ పోర్టులు, 4 గ్రీన్‌ఫీల్డ్ పోర్టులున్నాయి. నక్కపల్లి వద్ద 2,000 ఎకరాల బల్క్ డ్రగ్ పార్క్ మొదటి దశ పూర్తైంది. నక్కపల్లి ఫార్మా పార్క్‌కు విస్తారమైన భూమి, పోర్ట్ కనెక్టివిటీ, తక్కువ నిర్వహణ వ్యయాలు, బలమైన ఫార్మా ఎకోసిస్టమ్ ఉన్నాయి. వీటితోపాటు ప్రభుత్వ మద్దతు, పెట్టుబడి రాయితీలు ప్రధాన ఆకర్షణలుగా ఉన్నాయి. అన్ని అనుకూలతలున్న బల్క్ డ్రగ్ పార్క్‌లో పెట్టుబడులు పెట్టండి" అని పారిశ్రామికవేత్తలకు మంత్రి పిలుపునిచ్చారు.

సమావేశంలో సాగా లైఫ్ సైన్సెస్ లి డైరెక్టర్, ఇండియన్ డ్రగ్ మ్యానుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ (ఐడీఎంఏ) నేషనల్ ప్రెసిడెంట్ విరంచి షా, జైడస్ గ్రూప్ సీనియర్ లీడర్ డా.గణేష్ నాయక్, స్వర్ణిమ్ స్టార్టప్ అండ్ ఇన్నోవేషన్ యూనివర్సిటీ ప్రెసిడెంట్ రిషబ్ గయప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ ఆది రిషబ్ జైన్, క్యాడిలా ఫార్మాస్యూటికల్స్ ఛైర్మన్ డా.రాజీవ్ ఆర్.మోదీ, ఎంక్యూర్ ఫార్మాస్యూటికల్స్ ప్రెసిడెంట్ డా.దీపక్ గోండాలియా, జైడస్ ఫార్మేజ్ సీనియర్ ప్రొఫెషనల్ కపిల్ రజనీకాంత్ ఆచార్య, స్వర్ణిమ్ స్టార్టప్ అండ్ ఇన్నోవేషన్ యూనివర్సిటీ డైరెక్టర్ జనరల్ డా.రాగిన్ షా, స్టాలియన్ లేబరేటరీస్ ప్రతినిధి హితేష్ ఆచార్య, నేహా లైఫ్ సైన్సెస్ ప్రతినిధి జతిన్ గాంధీ, సీఎస్ఐఆర్ –సీఎస్ఎంసీఆర్ఐ సీనియర్ సైంటిస్ట్‌లు తదితరులు పాల్గొన్నారు.







## క్లీన్ ఎనర్జీ ప్రాజెక్టుల కోసం

# ఏపీని ఎంపిక చేసుకోండి




- **టోరెంట్ గ్రూప్ ఛైర్మన్ సమీర్ మెహతాతో మంత్రి లోకేష్ భేటీ**



అహ్మదాబాద్ (గుజరాత్): ఎనర్జీ స్టోరేజ్, గ్రీన్ మాలిక్యూల్స్‌లోకి టోరెంట్ పవర్ ప్రకటించిన విస్తరణ ప్రణాళికకు అనుగుణంగా పంప్డ్–స్టోరేజ్, గ్రీన్ హైడ్రోజన్, ఇతర క్లీన్ ఎనర్జీ ప్రాజెక్టులకు ఆంధ్రప్రదేశ్‌ను ఎంపిక చేసుకోవాలని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ ప్రతిపాదించారు. సౌర, పవన, హైబ్రిడ్ పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టుల అవకాశాలను కూడా పరిశీలించాలని కోరారు. అహ్మదాబాద్‌లో ఫార్మాస్యూటికల్స్, పవర్, గ్యాస్, ఎలక్ట్రికల్ రంగాల్లో పేరెన్నికగన్న టోరెంట్ గ్రూప్ ఛైర్మన్ సమీర్ మెహతా, డైరెక్టర్ షాన్ మెహతా, హోల్‌టైమ్ డైరెక్టర్ జిగీష్ మెహతాలతో శుక్రవారం మంత్రి లోకేష్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. బ్యాక్‌వర్డ్ ఇంటిగ్రేషన్ కోసం టోరెంట్ వైజాగ్ ప్లాంట్ ఏపీఐలు, అధునాతన ఇంటర్మీడియట్‌లపై దృష్టి సారించిన నేపథ్యంలో, రాష్ట్రంలోని ఫార్మా క్లస్టర్లలో ఏపీఐ తయారీ, ఇంటర్మీడియట్ సామర్థ్యాలను విస్తరించే అవకాశాలను అన్వేషించాలని సూచించారు.

కంపెనీ తన రెన్యువబుల్ ఎనర్జీ పోర్ట్‌ఫోలియోను గణనీయంగా విస్తరించాలనే ప్రణాళికల దృష్ట్యా, ముఖ్యంగా పారిశ్రామిక, వాణిజ్య వినియోగదారులకు సరఫరా చేయడానికి ఆంధ్రప్రదేశ్‌లో సౌర, పవన, హైబ్రిడ్ పునరుత్పాదక ప్రాజెక్టుల అవకాశాలను పరిశీలించాలని ప్రతిపాదించారు.

టోరెంట్ తమ పెట్టుబడి గమ్యస్థానంగా ఏపీని విశ్వసించినందుకు మంత్రి లోకేష్ అభినందనలు తెలిపారు. టోరెంట్ గ్రూప్ ఛైర్మన్ సమీర్ మెహతా మాట్లాడుతూ.. తమ సంస్థ హై పొటెన్సీ ఉత్పత్తుల కోసం తయారీ సామర్థ్యాన్ని విస్తరిస్తున్నట్టు తెలిపారు.

టోరెంట్ పవర్ 3.96 గిగావాట్ల రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్టులు, 3 గిగావాట్ల పంప్డ్ హైడ్రో స్టోరేజీ సామర్థ్యాన్ని అభివృద్ధి చేస్తోందని, గ్రీన్ హైడ్రోజన్, ఇతర క్లీన్ ఎనర్జీ ప్రాజెక్టులను అన్వేషిస్తోందని చెప్పారు. 2030నాటికి 10 గిగావాట్ల రెన్యువబుల్ ఎనర్జీ సామర్థ్యానికి చేరుకోవడమే తమ లక్ష్యమని వివరించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసిన ప్రతిపాదనలను పరిశీలిస్తామని హామీ ఇచ్చారు.

చైతన్యరథం






# కాకినాడలో ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేయండి



## వెల్‌స్పన్ గ్రూప్ సిఇఓ నితిన్ జైన్‌తో మంత్రి లోకేష్ భేటీ

అహ్మదాబాద్ (గుజరాత్): పైప్స్ అండ్ స్టీల్, హోమ్ టెక్స్‌టైల్స్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ లాజిస్టిక్స్ రంగాల్లో పేరెన్నికగన్న వెల్‌స్పన్ వరల్డ్ (ఇండియా) గ్రూప్ సిఇఓ నితిన్ జైన్‌తో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ అహ్మదాబాద్‌లో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... "విశాఖపట్నంలో వెల్‌స్పన్ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ (జిసిసి) ఏర్పాటు చేయాల్సిందిగా ఆహ్వానించారు. కాకినాడలో టెక్స్‌టైల్స్, లాజిస్టిక్స్, డీఐ పైపుల తయారీ, పైపు కోటింగ్ యూనిట్, గ్రీన్ అమోనియా తయారీ యూనిట్‌లను ఏర్పాటు చేసేందుకు వీలుగా వెల్‌స్పన్ ఇండస్ట్రియల్ పార్క్‌ను ఏర్పాటు చేయాల్సిందిగా కోరారు. గత ఏడాది దావోస్ సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబుతో జరిగిన చర్చల్లో చేసిన ప్రతిపాదనల పురోగతిని ఈ సందర్భంగా సమీక్షించారు. వెల్‌స్పన్ సీఈవో నితిన్ జైన్ మాట్లాడుతూ... "ప్రస్తుతం తమ సంస్థ ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు, కడపలో 100 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్ట్‌ను నిర్వహిస్తోంది. కాకినాడ-శ్రీకాకుళం గ్యాస్ పైప్‌లైన్, రిలయన్స్ కేజీ-డి6 కోసం పైపుల సరఫరా చేస్తోందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ తాజా ప్రతిపాదనలను పరిశీలిస్తామని హామీ ఇచ్చారు.

# నెల్లూరులో పామాయిల్, సోయాబీన్ రిఫైనరీలను ఏర్పాటు చేయండి


### గోకుల్ ఆగ్రో రిసోర్సెస్ చైర్మన్ కనుభాయ్ ఠక్కర్‌తో మంత్రి లోకేష్ భేటీ



అహ్మదాబాద్ (గుజరాత్): ఎడిబుల్ ఆయిల్స్, ఒలియో కెమికల్స్, బయో డీజిల్ రంగాల్లో ప్రఖ్యాతిగాంచిన గోకుల్ ఆగ్రో రిసోర్సెస్ లిమిటెడ్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ కనుభాయ్ జె ఠక్కర్‌తో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ అహ్మదాబాద్‌లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... కంపెనీ ప్రస్తుత నెల్లూరు ప్లాంట్‌కు విస్తరణగా పామాయిల్, సోయాబీన్ ఆయిల్ రిఫైనరీ ప్లాంట్ ఏర్పాటు చేయాలని కోరారు. గోకుల్ ఆగ్రోస్ తమ పెట్టుబడి గమ్యస్థానంగా ఏపీని విశ్వసించినందుకు అభినందనలు తెలిపారు. గోకుల్ ఆగ్రోస్



చైర్మన్ కనుభాయ్ ఠక్కర్ మాట్లాడుతూ... "ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణపట్నంలో రోజుకు 1,400 టన్నుల సామర్థ్యంగల వంట నూనె రిఫైనరీ ప్లాంట్‌ను సంస్థ స్థాపించింది. ఇది 2024 నుంచి వాణిజ్య కార్యకలాపాలను ప్రారంభించింది" అని వివరించారు. ప్రస్తుతం కాండ్ల (గుజరాత్), కృష్ణపట్నం (ఏపీ), హల్దియా (పశ్చిమ బెంగాల్), మంగుళూరు (కర్నాటక)లలో తమ ప్లాంట్లు ఉన్నాయన్నారు. దక్షిణాది మార్కెట్లకు సేవలు అందించేందుకు తమవద్ద విస్తరణ ప్రణాళికలు ఉన్నాయని, ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని చెప్పారు.





# విశాఖపట్నంలో గ్రీన్ ఫీల్డ్ టైర్ల తయారీ ప్రాజెక్టు ఏర్పాటు చేయండి

### చిరిపాల్ గ్రూప్ ఎండి బ్రిజ్ మోహన్‌తో మంత్రి లోకేష్ భేటీ

అహ్మదాబాద్ (గుజరాత్): టెక్స్‌టైల్, ప్యాకేజింగ్ ఫిల్మ్స్, సోలార్ మ్యానుఫ్యాక్చరింగ్, కెమికల్స్ రంగాల్లో పేరెన్నికగన్న చిరిపాల్ గ్రూప్ మేనేజింగ్ డైరక్టర్ బ్రిజ్ మోహన్ చిరిపాల్, గ్రూప్ అనుబంధ సంస్థ గ్రూ సోలార్ సీఈవో వినయ్ థదానితో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అహ్మదాబాద్‌లో సమావేశ మయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... రాష్ట్రంలోని మౌలిక సదుపాయాలు, రోడ్లు, విధానపరమైన మద్దతును పరిగణనలోకి తీసుకొని గ్రీన్ ఫీల్డ్ టైర్ల తయారీ ప్రాజెక్టును విశాఖపట్నంలో ఏర్పాటు చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖ మహానగరం అత్యుత్తమమైన కనెక్టివిటీతోపాటు అన్నివిధాలా అనుకూలతలు కలిగి ఉందన్నారు. చిరిపాల్ గ్రూప్ ఎండి బ్రిజ్ మోహన్ చిరిపాల్ మాట్లాడుతూ... తమ సంస్థ ఉత్పత్తులైన వస్త్రాలు (నందన్ డెనిమ్, విశాల్ ఫ్యాబ్రిక్స్, నందన్ టెర్రీ), ప్యాకేజింగ్ ఫిల్మ్‌లు (చిరిపాల్ పాలీ ఫిల్మ్స్), సోలార్, రసాయనాలు 52కి పైగా దేశాలకు ఎగుమతి అవుతున్నట్టు చెప్పారు. ప్రస్తుతం తమకు తెలంగాణ, గుజరాత్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, జమ్మూకాశ్మీర్‌లలో మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్లున్నాయని తెలిపారు. టైర్ల తయారీ యూనిట్‌కు సంబంధించి ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని హామీ ఇచ్చారు.



# ఏపీలో పైపుల తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయండి



## ఆస్ట్రల్ పైప్స్ వైస్ ప్రెసిడెంట్ అల్కేష్ పంచల్‌తో మంత్రి లోకేష్ భేటీ

అహ్మదాబాద్ (గుజరాత్): పైపులు, వాటర్ ట్యాంకులు, పెయింట్లు, నిర్మాణ రసాయనాల తయారీలో పేరుపొందిన ఆస్ట్రల్ పైప్స్ లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ (కార్పొరేట్ ఎఫైర్స్) అల్కేష్ పంచల్‌తో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ అహ్మదాబాద్‌లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... రాష్ట్రంలో నిర్మాణ రంగం శరవేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో కాకినాడ లేదా అనకాపల్లిలో పైపుల తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాల్సిందిగా ఆహ్వానించారు. వేగవంతమైన అనుమతులతోపాటు ఇతర రాష్ట్రాలకంటే మెరుగైన ప్రోత్సాహకాలు అందజేస్తామని తెలిపారు. అల్కేష్ పంచల్ స్పందిస్తూ... తమ సంస్థకు గుజరాత్,




మహారాష్ట్ర, రాజస్థాన్, తమిళనాడు, తెలంగాణ, ఒడిస్సా తదితర రాష్ట్రాల్లో 13 ప్లంబింగ్ ప్లాంట్లు ఉన్నాయని తెలిపారు. అగ్రశ్రేణి పైపుల తయారీ సంస్థగా ఉన్న తమకు దేశవ్యాప్తంగా సుమారు 4వేలమంది డిస్ట్రిబ్యూటర్లు, 2.7 లక్షలమంది డీలర్లున్నారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని అల్కేష్ పంచల్ స్పష్టం చేశారు.

# విశాఖ డేటా సెంటర్లలో పెట్టుబడులు పెట్టండి

## ఎస్‌టి టెలీమీడియా వైస్ ప్రెసిడెంట్ గౌతమ్ జెనాతో మంత్రి లోకేష్ భేటీ



అహ్మదాబాద్ (గుజరాత్): డేటా సెంటర్లు, కమ్యూనికేషన్స్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ టెక్నాలజీలో పేరుపొందిన ఎస్‌టి టెలీమీడియా సంస్థ వైస్ ప్రెసిడెంట్ గౌతమ్ జెనా (స్ట్రాటజీ అండ్ సస్టైనబిలిటీ), చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ (గ్లోబల్ డేటాసెంటర్స్, ఇండియా) లలిత్ టి కన్నాలతో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ అహ్మదాబాద్‌లో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... డేటా సెంటర్ హబ్‌గా అభివృద్ధి చెందుతున్న విశాఖపట్నంలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా ఆహ్వానించారు. ఇప్పటికే గూగుల్ పనులు ప్రారంభించగా, రిలయన్స్‌వంటి సంస్థలు డేటా సెంటర్లు ఏర్పాటుకు ముందుకు వచ్చాయని చెప్పారు. ఎస్‌టి టెలీమీడియా వైస్ ప్రెసిడెంట్ గౌతమ్ జెనా మాట్లాడుతూ... తమ సంస్థ ఇప్పటికే 10 ప్రధాన నగరాల్లో 400 మెగావాట్ల సామర్థ్యం కలిగిన డేటా సెంటర్లను నిర్వహిస్తోందని చెప్పారు. తమకు మైక్రోసాఫ్ట్, సిస్కోవంటి వెయ్యికిపైగా కస్టమర్లు ఉన్నారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామన్నారు.

# ఏపీలో సోలార్ మాడ్యూల్ తయారీ యూనిట్ నెలకొల్పండి

## విశాఖ గ్రూప్ ఎండి జిగీష్ భాష్ దోషితో మంత్రి నారా లోకేష్ భేటీ



అహ్మదాబాద్ (గుజరాత్): ఫ్లెక్సిబుల్ ప్యాకేజింగ్, ప్లాస్టిక్స్, సోలార్ కాంపొనెంట్స్, పైప్స్ అండ్ మెటీరియల్ హ్యాండ్లింగ్‌లో ప్రఖ్యాతిగాంచిన విశాఖ గ్రూప్ ఎండి జిగీష్ భాష్ దోషితో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ అహ్మదాబాద్‌లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... రెన్యువబుల్ ఎనర్జీ రంగంలో శరవేగంగా దూసుకుపోతున్న ఆంధ్రప్రదేశ్‌లో సోలార్ మాడ్యూల్ తయారీ ప్లాంట్ ఏర్పాటు చేయాల్సిందిగా ఆహ్వానించారు. ఇప్పటికే రెన్యూ, ప్రీమియర్ ఎనర్జీవంటి సంస్థలు ఏపీకి వచ్చాయని తెలిపారు. ఎయిర్ పోర్టు, సీ పోర్టులకు సమీపంలో ఉన్న నెల్లూరు, తిరుపతి, విశాఖపట్నం, అనకాపల్లిలో ఏదోకచోట ఫ్లెక్సిబుల్ ప్యాకేజింగ్ యూనిట్ ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని కోరారు. జిగీష్ దోషి మాట్లాడుతూ... తమ సంస్థకు గాంధీనగర్ (గుజరాత్), బర్ధమాన్ (పశ్చిమ బెంగాల్)లో ప్యాకేజింగ్, ముంద్రా (గుజరాత్)లో 660 టీపీడీ సామర్థ్యం కలిగిన సోలార్ గ్లాస్ ప్లాంట్లు ఉన్నాయని తెలిపారు. కొత్తగా డౌ, ధర్మేష్ ఫుడ్స్‌తో కలసి రీసైక్లబుల్ ప్యాకేజింగ్, డబ్ల్యు అండ్ హెచ్ (జర్మనీ)తో కలసి ఫిల్మ్ లైన్ల ప్రాజెక్టులు చేపట్టేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామన్నారు.





# నక్కపల్లిలో బయోసిమిలర్ ప్లాంట్ ఏర్పాటు చేయండి

## ఎంక్యూర్ గ్లోబల్ ప్రెసిడెంట్ దీపక్ గోండాలియాతో మంత్రి లోకేష్ భేటీ

అహ్మదాబాద్ (గుజరాత్): ఎంక్యూర్ ఫార్మాస్యూటికల్స్ గ్లోబల్ ప్రెసిడెంట్ (టెక్నికల్ ఆపరేషన్స్) దీపక్ గోండాలియాతో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ అహ్మదాబాద్‌లో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... బయోసిమిలర్ రంగంలో బలమైన ట్రాక్ రికార్డ్ కలిగిన ఎంక్యూర్ నక్కపల్లి క్లస్టర్‌లో బయోసిమిలర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయాల్సిందిగా ఆహ్వానించారు. నక్కపల్లి బల్క్ డ్రగ్ పార్క్‌లో ఏపీఐ, ఫెర్మెంటేషన్ ఆధారిత బల్క్-డ్రగ్ సామర్థ్యాన్ని ఏర్పాటు చేసే అవకాశాలను అన్వేషించాలని కోరారు. ఇది మహారాష్ట్రలో బయోలాజిక్స్ కోసం ఎంక్యూర్ ఇప్పటికే నడుపుతున్న మైక్రోబియల్ (ఫెర్మెంటేషన్) ప్లాట్‌ఫామ్‌ను మరింత బలోపేతం చేయడమేగాక, ఒక ప్రత్యేకమైన బల్క్-డ్రగ్ కేంద్రాన్ని అందిస్తుందని తెలిపారు. ఎంక్యూర్ ప్రెసిడెంట్ దీపక్ గోండాలియా స్పందిస్తూ... దేశంలో తమ సంస్థ హెచ్ఐవి యాంటీ వైరల్స్ తయారీలో మొదటి స్థానం, ఉమెన్ హెల్త్ కేర్ ఫార్మాస్యూటికల్స్ ఉత్పత్తిలో రెండోస్థానంలో ఉన్నట్టు చెప్పారు. ప్రస్తుతం తాము కాంప్లెక్స్ ఇంజెక్టబుల్స్, బయోసిమిలర్స్‌పై దృష్టి సారించామని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామన్నారు.






**ఒక రాష్ట్ర భవిష్యత్తు కోసం పనిచేయడం అంటే కేవలం సమావేశాలు పెట్టడం కాదు. అవకాశాలు ఎక్కడ ఉన్నాయో వెతకాలి. పెట్టుబడులు ఎక్కడి నుంచి రావచ్చో గుర్తించాలి. పరిశ్రమలు రావడానికి ఏం కావాలో తెలుసుకోవాలి. కంపెనీలను రాష్ట్రానికి ఆహ్వానించాలి. ఆ తర్వాత ఆ చర్చలను ప్రాజెక్టులుగా మార్చే వరకు ఫాలోఅప్ చేయాలి. గత రెండు రోజుల్లో మంత్రి నారా లోకేష్ పర్యటనను చూస్తే కనిపించిన ప్రధాన అంశం ఇదే. ఢిల్లీలో వరుసగా సంస్థల ప్రతినిధులతో వన్-టు-వన్ సమావేశాలు. ఒక రౌండ్‌టేబుల్ సమావేశం. ఒక రోడ్‌షో. ఒక ఫైర్‌సైడ్ చాట్. ఆ తర్వాత అహ్మదాబాద్‌లో మరో విడత పెట్టుబడుల చర్చలు. మధ్యలో ఒక రాష్ట్ర ముఖ్యమంత్రితో సమావేశం. షెడ్యూల్ చూస్తే ఇది ఒక బిజీ టూర్‌లా కనిపిస్తుంది. కానీ ఆ సమావేశాల్లో చర్చకు వచ్చిన అంశాలను చూస్తే దాని పరిధి ఎంత విస్తృతంగా ఉందో అర్థమవుతుంది. ఎలక్ట్రానిక్స్ నుంచి డేటా సెంటర్ల వరకు... ఫార్మా నుంచి గ్రీన్ ఎనర్జీ వరకు... వ్యవసాయం నుంచి మ్యానుఫ్యాక్చరింగ్ వరకు... ఫిన్‌టెక్ నుంచి క్రీడల వరకు... ఏపీకి పెట్టుబడులు, పరిశ్రమలు, ఉద్యోగాలు, నైపుణ్యాలు తీసుకు రావడమే కేంద్రంగా చర్చలు సాగాయి.**



# నారా లోకేష్... 24 గంటల ఇన్వెస్ట్‌మెంట్ మిషన్

ఢిల్లీలో జరిగిన 'సర్ణాంధ్ర@2047-ది న్యూ గ్రోత్ ల్యాబొరేటరీ' ఫైర్‌సైడ్ చాట్‌లో లోకేష్ ప్రస్తావించిన ఒక అంశం ఈ మొత్తం పర్యటనకు సరిపోయేలా ఉంది. "స్పీడ్ ఈజ్ మనీ... టైమ్ ఈజ్ మనీ."

ప్రతి రాజకీయ పార్టీకి ఒక కల్చర్ ఉన్నట్లే ప్రభుత్వానికి కూడా ఒక పని సంస్కృతి ఉంటుందని, ఆ సంస్కృతి నాయకత్వం నుంచి వస్తుందని ఆయన వివరించారు. ఏపీలో "స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్"ను ప్రభుత్వ పని విధానంగా తీసుకెళ్లే ప్రయత్నం జరుగుతోందని చెప్పారు. ఫైళ్లు ఎంత వేగంగా పరిష్కారమవుతున్నాయి? నిర్ణయాలు ఎంత త్వరగా తీసుకుంటున్నారు? ప్రాజెక్టులు ఎంత వేగంగా గ్రౌండ్ అవుతున్నాయి? అనే అంశాలపై మంత్రులు, అధికారుల స్థాయిలో దృష్టి పెడుతున్నట్లు ఆయన వివరించారు. ఇక్కడే అసలు విషయం ఉంది. పెట్టుబడిదారుడికి సమయం కూడా పెట్టుబడే. ప్రభుత్వ నిర్ణయంలో ఆలస్యమైతే ప్రాజెక్టు ఆలస్యం అవుతుంది. ప్రాజెక్టు ఆలస్యమైతే ఉద్యోగాలు కూడా ఆలస్యం అవుతాయి. అందుకే "స్పీడ్" అనే అంశాన్ని కేవలం ఒక నినాదంగా కాకుండా ప్రాజెక్టుల గ్రౌండింగ్‌తో అనుసంధానించే ప్రయత్నం కనిపిస్తోంది.

## మొబైల్ ఫోన్ నుంచి డేటా సెంటర్ వరకు

ఢిల్లీలో వివో ఇండియా ప్రతినిధులతో జరిగిన చర్చల్లో తిరుపతిలో మొబైల్ కాంపోనెంట్స్ తయారీ కేంద్రం, సరఫరాదారుల కోసం కాంపోనెంట్స్ తయారీ పార్క్ వంటి ప్రతిపాదనలు ముందుకు వచ్చాయి. సిస్కోతో జరిగిన సమావేశంలో డేటా సెంటర్ల విలువ శ్రేణిని ఏపీలో అభివృద్ధి చేయడం, సర్వర్లు, స్విచ్‌లు, రౌటర్ల తయారీ కేంద్రం, విశాఖలో ఇంజనీరింగ్ సెంటర్ లేదా జీసీసీ ఏర్పాటు వంటి అంశాలు చర్చకు వచ్చాయి. అబాట్‌తో వైద్య పరికరాలు, డయాగ్నస్టిక్స్, ఫార్మాస్యూటికల్స్ రంగాల్లో అవకాశాలు చర్చించగా, మాస్టర్‌కార్డ్‌తో విశాఖలో జీసీసీ లేదా టెక్నాలజీ సెంటర్, ఫిన్‌టెక్ స్టార్టప్‌లకు సహకారం, నైపుణ్యాభివృద్ధి వంటి అంశాలపై చర్చ జరిగింది. ఎస్ఏపీతో డిజిటల్ గవర్నెన్స్, ఎస్ఎంఈ డిజిటలైజేషన్, విద్యార్థులకు సాంకేతిక నైపుణ్యాలు, సర్టిఫికేషన్ వంటి అంశాలు చర్చించారు.



## క్రీడల నుంచి యువత నైపుణ్యాల వరకు

ఐసీసీ చైర్మన్ జై షాతో జరిగిన సమావేశంలో ఆంధ్రప్రదేశ్‌ను క్రీడా హబ్‌గా అభివృద్ధి చేసే అంశాలపై చర్చ జరిగింది. విశాఖలో వాటర్ స్పోర్ట్స్‌కు అవకాశాలు, క్రీడా మౌలిక సదుపాయాలు, యువత నైపుణ్యాభి వృద్ధి, ఇండోర్ క్రికెట్ అకాడమీలు, పాఠశాలల్లో క్రీడా మౌలిక సదుపాయాల ఆధునికీకరణ వంటి అంశాలు ప్రస్తావించబడ్డాయి. క్రీడలు కూడా ఇప్పుడు కేవలం మెడల్స్ కోసం మాత్రమే కాదు. అవి ఆరోగ్యం, నైపుణ్యం, క్రమశిక్షణ, కెరీర్, అంతర్జాతీయ అవకాశాలకు ఒక వేదికగా మారుతున్నాయి. అందుకే క్రీడలను కూడా రాష్ట్ర అభివృద్ధి వ్యూహంలో భాగంగా చూడటం మరో ముఖ్యమైన అంశం.

## 2 నగరాలు, 21 కీలక ఎంగేజ్‌మెంట్స్



## జెన్‌జెడ్ భాషలో చెప్పాలంటే...

ఒక కంపెనీ వస్తుందా? అన్న ప్రశ్నతో ఆగకుండా... ఆ కంపెనీ వస్తే దాని చుట్టూ ఇంకెన్ని కంపెనీలు వస్తాయి? ఎన్ని కొత్త ఉద్యోగాలు పుడతాయి? ఎంత పెద్ద ఎకో సిస్టమ్ తయారవు తుంది? అనే ఆలోచనతో చర్చలు సాగుతున్నాయి. క్వాంటం మాత్రమే కాదు... పొలం కూడా ముఖ్యం. టెక్నాలజీ, ఏఐ, డేటా సెంటర్లు, సెమీ కండక్టర్లు వంటి భవిష్యత్ రంగాల గురించి మాట్లాడుతూనే వ్యవసాయం, హార్టికల్చర్, ఆక్వాకల్చర్ వంటి రంగాలను కూడా సమానంగా చూడాల్సిన అవసరాన్ని లోకేష్ ప్రస్తావించారు. అక్టోబరు 2న హార్టికల్చర్ మిషన్ ప్రారంభించనున్నట్టు వెల్లడించారు. అంటే ఏపీ అభివృద్ధి అంటే కేవలం టెక్నాలజీ కంపెనీలు రావడం మాత్రమే కాదు. పొలంలో ఉత్పాదకత పెరగాలి. పంటకు విలువ పెరగాలి. ప్రాసెసింగ్ యూనిట్లు రావాలి. రైతుకు మార్కెట్ విస్తరించాలి. అదే సమయంలో కొత్త తరం పరిశ్రమలు కూడా రావాలి. ఈ రెండు దిశలను కలిపే ప్రయత్నమే దీర్ఘకాలిక అభివృద్ధికి కీలకం.

## అహ్మదాబాద్‌లో తయారీ, ఎనర్జీ, లాజిస్టిక్స్‌పై ఫోకస్

ఢిల్లీలో టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్, ఫార్మా, ఫిన్‌టెక్ సంస్థలతో చర్చలు జరిగితే... అహ్మదాబాద్‌లో తయారీ, ఎనర్జీ, లాజిస్టిక్స్, డేటా సెంటర్లు, ఫార్మా, సోలార్, పైపులు, ప్యాకేజింగ్ వంటి విభిన్న రంగాలపై చర్చలు కొనసాగాయి. టోరెంట్ గ్రూప్‌తో ఫార్మా ఏపీఐలు, అధునాతన ఇంటర్మీడియేట్లు, రెన్యువబుల్ ఎనర్జీ, పంప్డ్ స్టోరేజ్, గ్రీన్ హైడ్రోజన్ వంటి అంశాలు చర్చించబడ్డాయి. వెల్స్‌పన్‌తో విశాఖలో జీసీసీ, కాకినాడలో పారిశ్రామిక పార్క్, టెక్స్‌టైల్స్, లాజిస్టిక్స్, పైపుల తయారీ, గ్రీన్ అమోనియా వంటి ప్రతిపాదనలు చర్చకు వచ్చాయి. గోకుల్ ఆగ్రోతో పామాయిల్, సోయాబీన్ ఆయిల్ రిఫైనరీ విస్తరణ గురించి చర్చ జరిగింది. చిరిపాల్ గ్రూప్‌తో విశాఖలో గ్రీన్‌ఫీల్డ్ టైర్ తయారీ యూనిట్ ప్రతిపాదన వచ్చింది. ఎస్‌టీ టెలి మీడియాతో విశాఖను డేటా సెంటర్ హబ్‌గా అభివృద్ధి చేసే అవకాశాలపై చర్చ జరగగా, ఈప్యాక్‌తో డేటా సెంటర్ల కోసం ప్రీఫ్యాబ్ నిర్మాణ కేంద్రం ప్రతిపాదన వచ్చింది. ఆస్ట్రల్ పైప్స్‌తో కాకినాడ లేదా అనకాపల్లిలో తయారీ కేంద్రం, ఎంక్యూర్‌తో నక్కపల్లి బల్క్ డ్రగ్ పార్క్‌లో బయోసిమిలర్, ఏపీఐ, ఫెర్మెంటేషన్ ఆధారిత తయారీ అవకాశాలపై చర్చలు జరిగాయి. ఇవన్నీ ఒకే విషయాన్ని చెప్తున్నాయి. ఏపీకి పెట్టుబడులు రావాలంటే ప్రతి రంగానికీ ప్రత్యేకమైన అవకాశాన్ని చూపించాలి.

## నక్కపల్లి నుంచి ఫార్మా ఎకో సిస్టమ్ వరకు

అహ్మదాబాద్‌లో జరిగిన ఫార్మా రౌండ్‌టేబుల్‌లో నక్కపల్లి బల్క్ డ్రగ్ పార్క్‌పై ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. విశాలమైన భూమి, పోర్ట్ కనెక్టివిటీ, మౌలిక సదుపాయాలు, ఫార్మా ఎకో సిస్టమ్, ప్రభుత్వ మద్దతు వంటి అంశాలను పెట్టుబడిదా రులకు వివరించారు. అనకాపల్లి, విశాఖపట్నం, శ్రీకాకుళం, నెల్లూరు, విజయనగరం ప్రాంతాల్లో ఫార్మాస్యూటికల్ క్లస్టర్ల అభివృద్ధి గురించి కూడా వివరించారు. ఇక్కడ లక్ష్యం ఒక ఫ్యాక్టరీతో ముగియకూడదు. ఫ్యాక్టరీ? సరఫరాదారులు? నైపుణ్యాలు? ఆర్అండ్‌డీ? ఎగుమతులు? ఉద్యోగాలు... ఇలా పూర్తి ఎకో సిస్టమ్ తయారైతేనే పెట్టుబడి ప్రభావం దీర్ఘకాలంగా ఉంటుంది.

## గుజరాత్‌తో "కోస్ట్ టు కోస్ట్" ఆలోచన

గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్‌తో జరిగిన సమావేశం మరో కోణాన్ని తెరిచింది. పశ్చిమ తీరంలో గుజరాత్‌కు ఉన్న అనుభవం, తూర్పు తీరంలో ఏపీకి ఉన్న భౌగోళిక ప్రాధాన్య తను కలిపి పోర్టులు, సముద్ర రవాణా, లాజిస్టిక్స్, పారిశ్రామికీకరణ రంగాల్లో సహకారం పెంచే అంశాలపై చర్చ జరిగింది. రామాయపట్నం, మచిలీపట్నం, మూలపేట వంటి పోర్టులు... విశాఖ, అమరావతిలో బిజినెస్ డిస్ట్రిక్ట్స్... సెమీ కండక్టర్లు, గ్రీన్ ఎనర్జీ, ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీల వంటి అంశాలను కూడా ప్రస్తావించారు. అంటే పెట్టుబడుల కోసం కేవలం కంపెనీల తలుపు తట్టడం మాత్రమే కాదు. ఇతర రాష్ట్రాల్లో పనిచేసిన మోడళ్లను అర్థం చేసుకుని, వాటి నుంచి నేర్చుకుని, ఏపీకి అనుకూలంగా మార్చే ప్రయత్నం కూడా ఇందులో భాగంగా ఉంది.



## 2047 లక్ష్యం... ఈరోజు పనితోనే మొదలు

స్వర్ణాంధ్ర@2047లో భాగంగా 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యాన్ని లోకేష్ ప్రస్తావించారు. సంఖ్య పెద్దదే. కానీ పెద్ద లక్ష్యాలను సాధించేది పెద్ద ప్రకటనలు కాదు.

ఈరోజు తీసుకునే నిర్ణయాలు.
ఈరోజు వచ్చే పెట్టుబడులు.
ఈరోజు ప్రారంభమయ్యే ప్రాజెక్టులు.
ఈరోజు నేర్చుకునే నైపుణ్యాలు.
ఈరోజు సృష్టించే ఉద్యోగాలు.
ఇవే రేపటి ఆర్థిక వ్యవస్థకు పునాది.
యువత కోణంలో చూస్తే...
జెన్‌జెడ్‌కు అభివృద్ధి అంటే చాలా సింపుల్.
నాకు చదువు పూర్తయ్యాక మంచి అవకాశం ఎక్కడ దొరుకుతుంది? నా స్కిల్స్‌కు సరిపోయే ఉద్యోగం నా రాష్ట్రంలోనే వస్తుందా? కొత్త టెక్నాలజీ నేర్చుకునే అవకాశం ఉంటుందా? నా స్టార్టప్‌కు సరైన ఎకో సిస్టమ్ ఉంటుందా? ప్రపంచ స్థాయి కంపెనీల్లో పనిచేసే అవకాశం ఏపీలోనే దొరుకుతుందా?
ఈ ప్రశ్నలకు సమాధానం ఇవ్వాలంటే ప్రభుత్వాలు పెట్టుబడులు, పరిశ్రమలు, నైపుణ్యాలు, మౌలిక సదుపాయాలపై ఒకేసారి పనిచేయాలి.

ఈ రెండు రోజుల పర్యటనలో జరిగిన చర్చలను ఆ కోణంలో చూస్తే, యువత భవిష్యత్తుతో నేరుగా కనెక్ట్ అయ్యే అనేక అంశాలు ఇందులో కనిపిస్తాయి. రెండు రోజుల్లో 21 కార్యక్రమాలు పూర్తి చేయడం ఒక విషయం. కానీ అసలు పరీక్ష మాత్రం ముందుంది. ఎన్ని ప్రతిపాదనలు పెట్టుబడులుగా మారతాయి? ఎన్ని పెట్టుబడులు ప్రాజెక్టులుగా గ్రౌండ్ అవుతాయి? ఎన్ని ప్రాజెక్టులు ఉద్యోగాలను సృష్టిస్తాయి? ఎంతమంది యువతకు కొత్త అవకాశాలు అందుతాయి? ఆ ఫలితాలే ఈ ప్రయత్నాల అసలు కొలమానం.

ఈ పర్యటనలో ఒక విషయం మాత్రం స్పష్టంగా కనిపించింది-ఏపీ కోసం అవకాశాలు ఎక్కడ ఉన్నాయో వెతుక్కుంటూ వెళ్లే పని విధానం. ఢిల్లీలో అయినా... అహ్మదాబాద్‌లో అయినా... కంపెనీ ఏదైనా... రంగం ఏదైనా... చర్చ మాత్రం ఒకే దిశలో సాగింది:
పెట్టుబడి రావాలి.
పరిశ్రమ రావాలి.
ఉద్యోగం రావాలి.
నైపుణ్యం పెరగాలి.
యువతకు అవకాశాలు పెరగాలి.
ఒక యువకుడికి తన రాష్ట్రంలోనే తన కెరీర్‌ను నిర్మించుకునే అవకాశం వస్తే... అదే అభివృద్ధికి అసలైన అర్థం.
మాటల నుంచి పెట్టుబడులకు...
పెట్టుబడుల నుంచి పరిశ్రమలకు...
పరిశ్రమల నుంచి ఉద్యోగాలకు...
ఉద్యోగాల నుంచి యువత భవిష్యత్తుకు -
ఈ ప్రయాణం ఎంత దూరం వెళ్తుందో రాబోయే సంవత్సరాలే నిర్ణయిస్తాయి. అందుకే ఈ రెండు రోజుల పర్యటనను కేవలం ఒక బిజీ షెడ్యూల్‌గా కాకుండా, ఏపీ భవిష్యత్తు కోసం అవకాశాలను వెతుకుతూ సాగిన ఒక నిరంతర ప్రయత్నంగా చూడొచ్చు.

**శశికుమార్**
తెలుగుదేశం సైనికుడు



చైతన్యరథం

# మచిలీపట్నంలో మెరుగైన మౌలిక సదుపాయాలు

- అభివృద్ధిపైనే కూటమి ప్రభుత్వం దృష్టి
- కృష్ణాను మోడల్ జిల్లాగా మార్చేందుకు చర్యలు
- మంత్రి కొల్లు రవీంద్ర ఉద్ఘాటన
- డ్రైనేజీ నిర్మాణ పనుల్ని అధికారులతో కలిసి పరిశీలించిన మంత్రి



మచిలీపట్నం (చైతన్యరథం): మచిలీపట్నం మున్సిపాలిటీ పరిధిలో డ్రైనేజీ పనులకు అధిక ప్రాధాన్యమిస్తున్నామని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మచిలీపట్నంలోని జిల్లా పరిషత్ సెంటర్ వద్ద జరుగుతున్న డ్రైనేజీ పనుల్ని అధికారులతో కలిసి శుక్రవారం మంత్రి పరిశీలించారు. పనుల్ని వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. మచిలీపట్నం మున్సిపాలిటీలో అభివృద్ధి పనుల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.15 కోట్లు కేటాయించిందన్నారు. గతంలో నిలిచిపోయిన పనులన్నింటినీ పూర్తి చేస్తున్నాం. రోడ్ల నిర్మాణాలను కూడా వేగంగా పూర్తి చేయనున్నాం. భవిష్యత్తులోనూ ఇబ్బందులు లేకుండా అమృత్ పథకంతో పూర్తి చేస్తాం. ఎస్టీపీలను కూడా త్వరితగతిన పూర్తి చేస్తున్నాం. మెడికల్ కాలేజీకి వెళ్లే పైపులైన్ల పనులు రైల్వే శాఖ అనుమతుల జాప్యంతో ఆగాయి. వాటిని పూర్తి చేసేలా రైల్వే అధికారులతో మాట్లాడుతున్నాం.

ఇటీవలే హామ్ పథకం ద్వారా కూడా అభివృద్ధి పనులు ప్రారంభించాం. పనులన్నీ పూర్తయితే ఎంత వర్షం వచ్చినా.. నీరు నిలిచే అవకాశమే ఉండదు. ప్రభుత్వం చేస్తున్న కృషికి ప్రజలు కూడా సహకరించాలని విన్నవించారు. రోడ్ల పక్కన, ఫుట్‌పాత్‌ల వద్ద ఆక్రమణల కారణంగా అభివృద్ధి పనుల్లో జాప్యం జరుగుతోంది.డ్రైనేజీల్లో మురుగు తీసే అవకాశం లేకుండా పోతోంది. అందుకే నీరు రోడ్లపైకి చేరుతోంది. ఐదు సంవత్సరాల వైసీపీ పాలనలో మురుగు కాలువల్లో సిల్టు కూడా తొలగించకపోవడంతోనే ఇప్పుడు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇప్పటికే డంపింగ్ యార్డును పూర్తిగా తొలగించాం. కొత్తగా కృష్ణా యూనివర్శిటీ వద్ద కొత్త యార్డు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి రవీంద్ర తెలిపారు.

### ఊహలకు అందని స్థాయిలో అభివృద్ధి

నియోజకవర్గాన్ని అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నాం. కనెక్టివిటీ డ్రైయిన్లు అన్నీ పూర్తి చేస్తే మురుగు సమస్య అనేదే ఉండదు. కోనేరు సెంటర్ వద్ద ఉన్న ఇబ్బందులన్నీ పూర్తి చేస్తాం. కోనేరు సెంటర్ వద్ద నీరు నిలిచే అవకాశం లేకుండా చర్యలు తీసుకోవడంతో పాటుగా.. ఐకానిక్ నిర్మాణంగా కోనేరు సెంటర్ ను మార్చబోతున్నాం. ధర్మాల చెరువు వద్ద కూడా అభివృద్ధి పనులు చేపట్టాం. బందరు పోర్టు పరిశీలన సమయంలో గిలకలదిండి నుండి బందరు కాలువను కలపడం ద్వారా, అక్కడి నుండి అమరావతి వరకు వాటర్ వేస్ నిర్మాణం చేయొచ్చని ముఖ్యమంత్రికి ప్రతిపాదించాం. ఈ జలరవాణా మార్గం అందుబాటులోకి వస్తే రవాణా అత్యంత సులభతరం అవుతుంది. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును వీలైనంత త్వరగా పూర్తి చేసేందుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోంది. ఇప్పటికే గోవా షిప్ యార్డు సంస్థ వచ్చింది. మరో రూ.1500 కోట్లతో రిఫైనరీ కూడా బందరుకు రాబోతోంది. కోస్టల్ హైవేకు సంబంధించిన ప్రతిపాదనలు కూడా ముఖ్యమంత్రికి అందించాం. కృష్ణా జిల్లా మొత్తాన్ని మోడల్ జిల్లాగా మార్చి చూపించేలా కృషి చేస్తున్నాం. ఈ ప్రాజెక్టులన్నీ పూర్తయితే బందరు అభివృద్ధి ఊహలకు అందని స్థాయిలో ఉంటుందని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

# అభివృద్ధి పనుల్లో జాప్యానికి తావులేదు

- నిరంతర పర్యవేక్షణతోనే సకాలంలో పూర్తి
- అధికారులతో మంత్రి నిమ్మల రామానాయుడు
- పాలకొల్లులో కోట్ల రూపాయల పనుల పురోగతిపై మంత్రి సమీక్ష



పాలకొల్లు (చైతన్యరథం): అభివృద్ధి పనుల్లో జాప్యానికి తావు లేకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశించారు. పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు పట్టణంలో కోట్లాది రూపాయల వ్యయంతో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతిపై రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ నిమ్మల రామానాయుడు సమగ్ర సమీక్ష నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయ సమావేశ హాలులో శుక్రవారం జరిగిన సమావేశంలో వివిధ శాఖల అధికారులు, అమలు సంస్థల (ఏజెన్సీలు) ప్రతినిధులతో శాఖల వారీగా జరుగుతున్న పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు.

పట్టణంలోని రహదారులు, డ్రైయిన్లు, పార్కులు, తాగునీటి సదుపాయాలు, గృహ నిర్మాణాలు, మౌలిక వసతుల అభివృద్ధి పనులపై అధికారుల నుంచి వివరాలు సేకరించారు. ఇప్పటికే మంజూరైన నిధులతో చేపట్టిన ప్రతి పనిని నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. పనుల అమలులో ఎక్కడా జాప్యం జరగకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు.

ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం భారీ మొత్తంలో నిధులను సమకూరుస్తోందని, ఆ నిధులు సద్వినియోగం కావాలంటే పనులు సకాలంలో పూర్తికావడం అత్యంత ముఖ్యమని మంత్రి పేర్కొన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ప్రతి పనిలో ప్రమాణాలను కచ్చితంగా పాటిస్తూ వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు.

పాలకొల్లు నియోజకవర్గాన్ని అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలబెట్టాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని మంత్రి చెప్పారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వం నుండి కష్టపడి తీసుకొస్తున్న ప్రతి రూపాయి ప్రజలకు ఉపయోగపడేలా అధికార యంత్రాంగం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.

సమావేశంలో మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్, మున్సిపల్ డీఈ రాజ్ కుమార్, వివిధ శాఖల అధికారులు, మున్సిపల్ ప్రతినిధులు, కాంట్రాక్టు సంస్థల ప్రతినిధులు, కూటమి నాయకులు పెచ్చెట్టి బాబు, గండేటి వెంకటేశ్వరరావు, రియా, ధనాని సూర్యప్రకాష్, జక్కంపూడి కుమార్, కొల్లి కొండ ప్రసాద్, బిట్ట లక్ష్మీనారాయణ, విన్నకోట గోపి, ముప్పిరి సత్యనారాయణ, మండేల రాంప్రసాద్, కొల్లు పవన్, తదితరులు పాల్గొన్నారు.

# త్వరితగతిన పంట నష్టం అంచనా

- అధికారులకు మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశం
- ముంపు ప్రాంతాల్లో మంత్రి పరిశీలన

శ్రీకాకుళం (చైతన్యరథం): శ్రీకాకుళం జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాల్లో మంత్రి అచ్చెన్నాయుడు శుక్రవారం పర్యటించారు. సంతబొమ్మాళి మండలంలోని వడ్డివాడ, అంట్లవరం, వడ్డితాండ్రలోని ముంపు ప్రాంతాలను మంత్రి పరిశీలించారు. ముంపునకు గురైన పంట పొలాలను స్వయంగా పరిశీలించి రైతులతో నేరుగా మాట్లాడి పంట నష్టంపై వివరాలు తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో పంట నష్టాన్ని త్వరితగతిన పక్కాగా అంచనా వేయాలని అధికారులను ఆదేశించారు. గొదలాం, కొల్లిపాడు, లక్కివలస, మరువాడ, మేఘ వరంలోనూ ముంపు ప్రాంతాలను మంత్రి పరిశీలించారు. నష్ట నివారణ చర్యలపై అధికారులకు తగు ఆదేశాలను మంత్రి అచ్చెన్నాయుడు జారీ చేశారు.





# హై కోర్టు తీర్పు రాగానే మున్సిపల్ ఎన్నికలు

**- మంత్రి నారాయణ స్పష్టీకరణ**

వెంకటగిరి (చైతన్యరథం): రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ స్పష్టత ఇచ్చారు.

ప్రస్తుతం ఈ విషయం హైకోర్టులో ఉందని, కోర్టు అనుమతి వచ్చిన వెంటనే మున్సిపల్ ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. శుక్రవారం తిరుపతి జిల్లా వెంకటగిరి పర్యటనలో ఉన్న మంత్రి నారాయణ మున్సిపల్ ఎన్నికలపై మీడియా అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. ఎన్నికలకు సంబంధించి ప్రస్తుతం హైకోర్టులో పలు అంశాలపై విచారణ జరుగుతోందని తెలిపారు. కొన్నింటిపై తీర్పు రిజర్వ్ చేసి ఉందని, మరికొన్ని అంశాలపై వాదనలు జరుగుతున్నాయని తెలిపారు. కోర్టు నుంచి క్లియరెన్స్ వచ్చిన వెంటనే మున్సిపల్ ఎన్నికలు జరుగుతాయని స్పష్టం చేశారు.

చైతన్యరథం

# రైతుకు ధర భరోసా.. వినియోగదారుడికి ఊరట

- రైతుబజార్లలో కిలో సన్నబియ్యం రూ.50.. ఉల్లిపాయలు రూ.35
- ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా కిలో చక్కీ గోధుమపిండి రూ.27కు సరఫరా
- 8.81 లక్షల హెక్టార్లలో ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రణాళిక
- కొనుగోలు కార్యక్రమాలకు రూ.2,216.48 కోట్ల ఆర్థిక మద్దతు అవసరమని అంచనా
- ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనలతో సమగ్ర కార్యాచరణ
- మంత్రుల బృందం సమావేశంలో నిర్ణయం
- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వెల్లడి



అమరావతి (చైతన్యరథం): రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించడం, వినియోగదారులకు నిత్యావసర వస్తువులను సరసమైన ధరలకు అందించడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. రైతుబజార్లు, ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా నిత్యావసర సరుకులను అందిస్తూ ప్రజలపై ధరల భారం తగ్గిస్తున్నామన్నారు. మరోవైపు మార్కెట్ అవసరాలకు అనుగుణంగా పంటల సాగును ప్రోత్సహించి, రైతులకు కొనుగోలు భరోసా కల్పించేలా సమగ్ర ప్రణాళిక రూపొందించినట్లు వెల్లడించారు. రాష్ట్రంలో ధరల పర్యవేక్షణ, నిత్యావసరాల ధరల స్థిరీకరణ, వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర, రబీ పంటల ప్రణాళికపై శుక్రవారం మంత్రుల బృందం సమావేశమై చర్చలు జరిపింది. వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సమావేశంలో పాల్గొన్నారు. చర్చించిన అంశాలు, రూపొందించిన ప్రతిపాదనలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లినట్లు అచ్చెన్నాయుడు తెలిపారు. ఆయన ఆదేశాలు, సూచనల మేరకు రైతులు, వినియోగదారుల ప్రయోజనాలను పరిరక్షించేలా కార్యాచరణ చేపట్టామన్నారు.

## రైతుబజార్లలో ప్రత్యేక కౌంటర్లు

వినియోగదారులకు నాణ్యమైన సరుకులను అందించేందుకు రైతుబజార్లలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ల ద్వారా కేఎన్ఎం, బీపీటీ వంటి సూపర్ ఫైన్ రకం బియ్యాన్ని కిలో రూ.50కు విక్రయిస్తున్నట్లు మంత్రి వివరించారు. రాష్ట్రంలోని అన్ని రైతుబజార్ల ద్వారా ఉల్లిపాయలను కిలో రూ.35కు అందిస్తున్నామన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా నాణ్యమైన పామాయిల్, కందిపప్పును సబ్సిడీ ధరలకు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. చక్కీ గోధుమపిండిని కూడా కిలో రూ.27కు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. పాలు, బియ్యం, చికెన్, వంటనూనెలు, కందిపప్పు, మినుములు, వేరుశనగ, ఉల్లిపాయలు, గుడ్లు, టమాటా, అరటి, తదితర 14 ప్రధాన వస్తువుల ధరలను నిరంతరం పర్యవేక్షించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. రాష్ట్ర వినియోగదారుల ధరల సూచీ (సీపీఐ)లో ఆహార వస్తువులకు కేటాయించిన మొత్తం వెయిటేజీలో వీటి వాటా 57.37 శాతంగా ఉందన్నారు. అందువల్ల ఆయా వస్తువుల ఉత్పత్తి, సరఫరా, నిల్వలు, మార్కెట్ ధరలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.

## సమతుల్య పంటల ప్రణాళిక

రాష్ట్ర వినియోగ అవసరాలు, పంటల ఉత్పత్తి, రైతులకు లభించే ధరలు, వాతావరణ అనుకూలత, మార్కెట్ పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని జిల్లావారీగా సమతుల్య పంటల ప్రణాళిక రూపొందించామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 8.81 లక్షల హెక్టార్లలో ప్రత్యామ్నాయ పంటల సాగుకు కార్యాచరణ సిద్ధం చేసినట్లు వివరించారు. ఈ ప్రణాళికలో భాగంగా వరి సాగు నుంచి 3 లక్షల హెక్టార్లు, ఖరీఫ్‌లో సాగు కాని 4 లక్షల హెక్టార్లు, మిరప సాగు తగ్గిన 1.50 లక్షల హెక్టార్లను ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లించనున్నట్లు తెలిపారు. శనగలు 1.88 లక్షల హెక్టార్లు, మొక్కజొన్న 1.51 లక్షల హెక్టార్లు, మినుములు 1.27 లక్షల హెక్టార్లలో సాగు చేయాలని లక్ష్యంగా నిర్ణయించినట్లు మంత్రి పేర్కొన్నారు. పొద్దుతిరుగుడు 72 వేల హెక్టార్లు, పెసలు 68 వేలు, వేరుశనగ 62 వేలు, రబీ జొన్న 60 వేలు, కంది 46 వేలు, ఉల్లిపాయలు-బిందుసేద్యంతో కూరగాయలు 44 వేలు, రాగులు-కొర్రలు-ఇతర చిరుధాన్యాలు 38 వేలు, పచ్చిరొట్ట పంటలు 25 వేల హెక్టార్లలో సాగు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. ప్రకాశం జిల్లాలో అత్యధికంగా 1.08 లక్షల హెక్టార్లు, వైఎస్సార్ కడప, పల్నాడు జిల్లాల్లో చెరో 82 వేల హెక్టార్లు, నెల్లూరు జిల్లాలో 78 వేల హెక్టార్లలో ఎంపిక చేసిన పంటలను సాగు చేయాలని నిర్ణయించినట్లు వివరించారు.

## రైతులకు భరోసాగా కొనుగోళ్లు

ముఖ్యమంత్రి సూచనల మేరకు ముందస్తుగా నమోదు చేసుకున్న రైతుల నుంచి 100 శాతం రాగులు, కందులు, మినుముల దిగుబడులను కనీస మద్దతు ధరకు కొనుగోలు చేయాలని నిర్ణయించినట్లు అచ్చెన్నాయుడు వెల్లడించారు. పచ్చిరొట్ట పంటల విత్తనాలను సైతం పూర్తిస్థాయిలో తిరిగి కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. పెసలు, శనగలు, వేరుశనగ, పొద్దుతిరుగుడు ఉత్పత్తిలో 30 శాతం వరకు కనీస మద్దతు ధరకు కొనుగోలు చేసేందుకు చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. మొక్కజొన్నకు అవసరమైన కొనుగోలు మద్దతు కల్పించనున్నట్లు మంత్రి తెలిపారు. మొక్కజొన్న ధరలు గుడ్లు, చికెన్, పాల ధరలపై ప్రభావం చూపుతున్నందున మార్కెట్‌లో తగిన జోక్యం చేసుకోవాలని నిర్ణయించామన్నారు. జొన్నలు, రాగులను ప్రజా పంపిణీ వ్యవస్థలో చేర్చి, కనీస మద్దతు ధరకు కొనుగోలు చేసే అంశంపై కేంద్ర ప్రభుత్వ సహకారం కోరనున్నట్లు వివరించారు. కందుల సాగు కాలం ముగిసిన నేపథ్యంలో ధరల స్థిరీకరణ నిధి బఫర్ నిల్వల నుంచి రాష్ట్రానికి లక్ష మెట్రిక్ టన్నుల కందులను కేటాయించాలని కేంద్రాన్ని కోరాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఉల్లిపాయలకు కనీస మద్దతు ధర లేనందున రాష్ట్ర ధరల స్థిరీకరణ నిధి ద్వారా కొనుగోలు చేసి, అదే సమయంలో మార్కెట్‌లో విక్రయించే విధానాన్ని అమలు చేయనున్నట్లు తెలిపారు. సాంప్రదాయేతర ప్రాంతాల్లోనూ ఉల్లిపాయల సాగును విస్తరించి, రాష్ట్ర వినియోగ అవసరాలకు సరిపడా ఉత్పత్తిని సాధించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. తద్వారా మహారాష్ట్ర నుంచి సరఫరాపై ఆధారపడటాన్ని దశలవారీగా తగ్గించాలన్నది ప్రభుత్వ లక్ష్యమన్నారు. అంతర్జాతీయ మార్కెట్ పరిస్థితులతో వంటనూనెల ధరలు పెరుగుతున్న నేపథ్యంలో పొద్దుతిరుగుడు, వేరుశనగ సాగు విస్తీర్ణాన్ని పెంచాలని నిర్ణయించినట్లు వివరించారు.

## మద్దతు ధరలకు రూ.2,216.48 కోట్ల వ్యయం

రైతులకు ధరల మద్దతు కల్పించే కొనుగోలు కార్యక్రమాలకు మొత్తం రూ.2,216.48 కోట్ల ఆర్థిక మద్దతు అవసరమవుతుందని అంచనా వేసినట్లు అచ్చెన్నాయుడు తెలిపారు. ఇందులో వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలుకు రూ.1,979 కోట్ల ప్రభుత్వ హామీ, కొనుగోలు కార్యకలాపాల నిర్వహణకు రూ.237.48 కోట్ల వ్యయం ఉన్నట్లు వివరించారు. విత్తనాల సరఫరా కోసం ఆంధ్రప్రదేశ్ విత్తనాభివృద్ధి సంస్థకు పెండింగ్‌లో ఉన్న రూ.184 కోట్లతోపాటు అదనంగా ఆమోదించిన రూ.94 కోట్లు కలిపి మొత్తం రూ.278 కోట్లు విడుదల చేయాలని నిర్ణయించినట్లు మంత్రి వెల్లడించారు. పంటలను కాపాడేందుకు అవసరమైన రక్షక తడులు అందించడానికి రూ.190 కోట్ల బడ్జెట్‌ను ప్రతిపాదించినట్లు తెలిపారు. కార్యాచరణ అమలుకు అవసరమైన నిధులను విడుదల చేయడంతోపాటు వ్యవసాయ, మార్కెటింగ్, పౌరసరఫరాలు, ఆర్థిక శాఖలు సమన్వయంతో పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించినట్లు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

# యూనిఫాం గౌరవాన్ని, బాధ్యతను పెంచుతుంది

- పోలీసు విధుల్లో నిజాయితీ, క్రమశిక్షణ, సేవాభావం కీలకం
- శిక్షణ పూర్తిచేసుకున్న 231 మంది కానిస్టేబుళ్లకు మంత్రి నారాయణ అభినందనలు
- వెంకటగిరిలో పాసింగ్ అవుట్ పెరేడ్‌లో పాల్గొన్న మంత్రి




వెంకటగిరి (చైతన్యరథం): పోలీసు యూనిఫాం కేవలం ఉద్యోగానికి గుర్తింపు కాదని,అది ప్రజల నమ్మకానికి, ప్రభుత్వ బాధ్యతకు, క్రమశిక్షణకు, సేవా భావానికి ప్రతీక అని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖా మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ అన్నారు. తిరుపతి జిల్లా వెంకటగిరిలోని 9వ బెటాలియన్‌లో శుక్రవారం నిర్వహించిన 2026 బ్యాచ్ ఎస్‌సీటీపీసీ (స్టైపెండరీ క్యాడెట్ ట్రైనీ పోలీస్ కానిస్టేబుల్)పాసింగ్ అవుట్ పెరేడ్‌లో మంత్రి నారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన 231 మంది ఎస్‌సీటీపీసీలను అభినందించారు. మంత్రి నారాయణకు ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, 9వ బెటాలియన్ కమాండెంట్ రామచంద్రమూర్తి ఘన స్వాగతం పలికారు. పరేడ్‌ను తిలకించిన మంత్రి.. శిక్షణలో ప్రతిభ కనబరిచిన సిబ్బందిని అభినందించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 9వ బెటాలియన్ నిర్వహించిన ఎస్‌సీటీపీసీల పాసింగ్ అవుట్ పెరేడ్‌లో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. పోలీసు శాఖలో సేవలు ప్రారంభించేందుకు సిద్ధమైన ఎస్‌సీటీపీసీలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ రోజు వారి జీవితంలో ఎంతో ముఖ్యమైన రోజని పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్ స్పెషల్ పోలీస్‌కు రాష్ట్ర పోలీసువ్యవస్థలో ప్రత్యేకమైన స్థానం ఉందని మంత్రి తెలిపారు. శిక్షణలో ప్రావీణ్యం పొంది, ప్రజాసేవ పట్ల బాధ్యతతో కూడిన పోలీసు సిబ్బందిగా వారు విధుల్లోకి అడుగుపెడుతున్నారని అన్నారు.

ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజలకు సేవ చేయడమే ప్రధాన కర్తవ్యంగా భావించాలని సూచించారు. పోలీసు విధుల్లో కొన్ని సందర్భాలు అత్యంత క్లిష్టంగా ఉంటాయని, అలాంటి సమయాల్లో ధైర్యం, సంయమనం, సమయస్ఫూర్తితో వ్యవహరించాలని అన్నారు. విధి నిర్వహణలో ఉన్నప్పుడు వ్యక్తిగత ప్రవర్తన కూడా పోలీసుశాఖ ప్రతిష్ఠతో ముడిపడి ఉంటుందని పేర్కొన్నారు. నిజాయితీ, నిబద్ధత, సమయపాలన, క్రమశిక్షణతో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. చట్టాన్ని గౌరవిస్తూ, ఉన్నతాధికారుల ఆదేశాలను పాటిస్తూ, సహచరులతో సమన్వయంతో విధులు నిర్వహించాలని అన్నారు. విధి నిర్వహణలో ఎదురయ్యే ప్రతి అనుభవం మరింత సమర్థవంతమైన పోలీసు సిబ్బందిగా తీర్చిదిద్దుతుందని చెప్పారు.

## తల్లిదండ్రుల త్యాగాన్ని మరువొద్దు

ఈ స్థాయికి చేరుకోవడంలో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యుల ప్రోత్సాహం, త్యాగం ఎంతో ఉందని మంత్రి నారాయణ అన్నారు. ఈ రోజు ధరించిన యూనిఫాం వెనుక కుటుంబ సభ్యులఆశలు, కష్టాలు, ప్రార్థనలు ఉన్నాయని గుర్తుంచుకోవాలని సూచించారు. తమ ప్రతి విజయాన్ని కుటుంబ సభ్యులతో పంచుకోవాలని, వారికి గౌరవం ఇవ్వాలని కొత్తగా విధుల్లోకి అడుగుపెడుతున్న పోలీసు సిబ్బందికి సూచించారు.

## సేవా జీవితానికి ఐదు సూత్రాలు

పోలీసు సిబ్బంది తమ సేవా జీవితంలో ఎప్పటికీ గుర్తుంచుకోవాల్సిన ఐదు ముఖ్యమైన విషయాలను మంత్రి నారాయణ సూచించారు. క్రమశిక్షణను ఎప్పుడూ వదులుకోవద్దు. ఎవరూ చూడని సమయంలో కూడా నిజాయితీగా ఉండాలి.కష్టమైన పరిస్థితుల్లోనూ ధైర్యంగా నిలబడాలి. ప్రజల బాధను అర్థం చేసుకుని మానవతా దృక్పథంతో స్పందించాలి. సహచరులతో కలిసి సమష్టిగా పనిచేయాలి. ఈ ఐదు విలువలను జీవితంలో పాటిస్తే ప్రజలకు మరింతమెరుగైన సేవలు అందించగలరని మంత్రి నారాయణ ఆకాంక్షించారు.

# శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులే కీలకం

- కష్టమొచ్చినా, భయం కలిగినా పోలీసుల కోసం చూస్తాం
- ఖాకీ డ్రెస్ ది సేవతో కూడిన ఉద్యోగం
- ఆధునిక పరిజ్ఞానంతో కూడిన శిక్షణతో నేరాలకు అడ్డుకట్ట
- ఏటా పోలీసు ఉద్యోగాల భర్తీ
- పోలీసుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వ ప్రాధాన్యం
- రాష్ట్ర బీసీసంక్షేమ శాఖ మంత్రి సవిత
- అనంతపురంలోని 14వ బెటాలియన్ లో ఘనంగా పాసింగ్ అవుట్ పెరేడ్



బుక్కరాయసముద్రం/అనంతపురం (చైతన్యరథం): శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర కీలకమని, వారి సేవలు సమాజానికి ఆదర్శమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత తెలిపారు. పోలీసుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. జాబ్ క్యాలెండర్‌తో ప్రతి ఏటా పోలీసు ఉద్యోగాలు భర్తీ చేస్తామని వెల్లడించారు. శుక్రవారం అనంతపురం జిల్లా బుక్కరాయసముద్రం మండలం, జంతులూరు లోని 14వ బెటాలియన్‌లో ఏపీఎస్పీ ఎస్‌సీటీపీసీ 2025-26 బ్యాచ్‌కు చెంది శిక్షణ పూర్తి చేసుకున్న 187 మంది కానిస్టేబుళ్ల పాసింగ్ అవుట్ పెరేడ్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మంత్రి సవిత మాట్లాడుతూ పోలీసు ఉద్యోగం బాధ్యాయుతమైనదన్నారు. పగలు-రాత్రి, ఎండ-వాన తేడా లేకుండా విధులు నిర్వర్తించడం పోలీసుల నిత్యజీవితంలో భాగమన్నారు.

సమాజంలో శాంతిభద్రతలను కాపాడుతూ, ప్రజల రక్షణకు రేయింబవళ్లు కృషి చేస్తుంటారన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్‌ను సమర్థవంతంగా అమలు చేస్తూ పోలీస్ స్టేషన్లకు వచ్చే ప్రజల సమస్యలను ఓర్పుతో విని, వారి సమస్యలు పరిష్కరించేందుకు అనుసరిస్తున్న విధానం అభినందనీయమన్నారు. ఏ సమాజమైతే ప్రశాంతంగా నిద్రపోతుందో అక్కడ పోలీస్ వ్యవస్థ బలంగా ఉన్నట్లు అర్థమన్నారు. కష్టం వచ్చినా, భయం వచ్చినా, పండగలు వచ్చినా ప్రజలు పోలీసుల కోసం చూస్తారన్నారు. పక్కన పోలీసు ఉంటే ప్రశాం తంగా గుండెల మీద చెయ్యి వేసుకుని కాలం గడుపు తామన్నారు. ఇది పోలీసులపై ప్రజలకు ఉన్న నమ్మక మన్నారు. ఖాకీ డ్రెస్ ఉద్యోగం బాధ్యాయుతమైనదని, ఏ ఉద్యోగానికైనా ఒక టైమ్ ఉంటుందని, పోలీసులు మాత్రం ఎప్పుడూ 24 గంటలు ఉద్యోగంలోనే ఉంటారని మంత్రి సవిత కొనియాడారు.

## ఏటా పోలీసు ఉద్యోగాల భర్తీ

ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని, ఆ క్యాలెండర్ లో భాగంగా పోలీసు ఉద్యోగాలు భర్తీ చేస్తామని మంత్రి సవిత తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 6,100 పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు. త్వరలో 2,050 ఎస్ఐ, కానిస్టేబుల్ పోస్టులు భర్తీ చేయనున్నామన్నారు. తమది ప్రభుత్వం ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాన్ని ప్రోత్సహిస్తోందని మంత్రిసవిత తెలిపారు.

## పోలీసుల సంక్షేమానికి పెద్దపీట

పోలీసుల సంక్షేమానికి, భద్రతకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి సవిత తెలిపారు. 2026-27 బడ్జెట్లో రూ.9,165 కోట్ల నిధులను కేటాయించామన్నారు. కానిస్టేబుల్ నుంచి డీజీపీ స్థాయి అధికారి వరకు రూ.20 లక్షల నుంచి రూ.45 లక్షల వరకు బీమా కవరేజ్ ఇస్తున్నామన్నారు. పోలీసులకు టీఏ, డీఏ మెడికల్ రీయంబర్స్‌మెంట్  బకాయిలు చెల్లిస్తున్నామన్నారు. ఈ నెలలోనే రెండు డీఏ లు కూడా చెల్లించామని తెలిపారు. గతంలో శిక్షణా సమయంలో ట్రైనీ కానిస్టేబుళ్లకు రూ.4,500 ఇచ్చేవారని, కూటమి ప్రభుత్వం రాగానే స్టైఫండ్ ను ఏకంగా రూ.12 వేలకు పెంచామని మంత్రి సవిత తెలిపారు.

## స్మార్ట్ పోలీసులుగా ఎదగండి...

పోలీసు సేవ అనేది అధికారాన్ని ప్రదర్శించే వేదిక కాదని, అది బాధ్యతను నిర్వర్తించే అవకాశమని మంత్రి సవిత తెలిపారు. ప్రతి పౌరుడూ కష్టకాలంలో ఆశ్రయించే సంస్థ పోలీసు శాఖ అని, కొత్తగా విధుల్లోకి చేరుతున్నవారిలో మానవత్వం, నిష్పాక్షికత, నిర్ణయాలలో న్యాయం ప్రతిబింబించాలన్నారు. నేటి ప్రపంచం వేగంగా మారుతోందని,  సాధారణ నేరాలతో పాటు సైబర్ నేరాలు, ఆర్థిక మోసాలు, డిజిటల్ నేరాలు పెరుగుతున్నాయని అన్నారు. ఈ సవాళ్లను ఎదుర్కొనేందుకు ఇచ్చిన ఆధునిక శిక్షణను సద్వినియోగంచేసుకుని, స్మార్ట్ పోలీసులుగా ఎదగాలని మంత్రి సవిత ఆకాంక్షించారు.  పోలీసు విధుల్లోకి చేరుతున్న కానిస్టేబుళ్లకు, వారి తల్లిదండ్రులకు మంత్రి సవిత అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు శ్రావణి, ఇతర పోలీసు అధికారులు, శిక్షణ పొందని కానిస్టేబుళ్లు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పొగాకు రైతులకు కేంద్రం శుభవార్త

- అదనపు, అనధికారిక ఎఫ్‌సీవీ పొగాకు విక్రయాలకు గ్రీన్ సిగ్నల్
- ప్రతి బ్యారన్‌కు రూ.50 వేలు వడ్డీ లేని రుణం
- ఫలించిన సీఎం చంద్రబాబు కృషి
- కేంద్ర నిర్ణయంపై మంత్రి అచ్చెన్నాయుడు హర్షం



అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ పొగాకు రైతులకు కేంద్రం శుభవార్త చెప్పింది. ఎఫ్‌సీవీ పొగాకు రైతులకు ప్రతి బ్యారన్‌కుకు రూ.50వేలు వడ్డీ లేని రుణం ఇవ్వాలని కేంద్రం నిర్ణయించింది. అదే సమయంలో ఎఫ్‌సీవీ పొగాకు రైతులకు భారీ వెసులుబాటు కల్పించింది. అదనపు, అనధికారిక ఎఫ్‌సీవీ పొగాకు విక్రయాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అధీకృత వేలం కేంద్రాల్లోనే పొగాకును విక్రయించేందుకు అనుమతి ఇచ్చింది. ఈ విషయంలో కొంత కాలంగా సీఎం చంద్రబాబు చేస్తున్న ప్రయత్నాలు ఫలించి, ఈ మేరకు కేంద్ర వాణిజ్యశాఖ ఈ మేరకు కీలక గెజిట్ నోటిఫికేషన్లు జారీ చేసింది. పొగాకు బోర్డు చట్టంలోని నిబంధనలను సడలించింది. బోర్డులో నమోదు చేసుకుని రైతుల అనధికారిక పొగాకు విక్రయాలకు కూడా అవకాశం ఇచ్చింది. వ్యాపారులు, డీలర్లు సేవా రుసుములు చెల్లించి పొగాకు కొనుగోలు చేసేందుకు అధికారాలు ఇచ్చింది. పొగాకు రైతుల సమస్య పరిష్కరించాలని కేంద్రానికి సీఎం చంద్రబాబు పలుమార్లు విజ్ఞప్తి చేసిన విషయం తెలిసిందే. రెండు నెలలుగా జరిగిన చర్చల అనంతరం కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది.

ప్రకృతి వైపరీత్యాలు, ఆర్థిక ఇబ్బందుల నుంచి పొగాకు రైతులను ఆదుకునేందుకు బ్యారన్‌కు రూ.50 వేల వడ్డీలేని రుణం ఇవ్వనున్నట్లు కేంద్రం వివరించింది. కేంద్రం తీసుకున్న తాజా నిర్ణయంతో ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల భారం నుంచి ఉపశమనం కలుగుతుందని పొగాకు రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఎఫ్‌సీవీ పొగాకు రైతులు పంట సాగు, క్యూరింగ్ ప్రక్రియ, బ్యారన్ నిర్వహణకు పెద్ద మొత్తంలో పెట్టుబడి పెట్టాల్సి ఉంటుంది. వాతావరణ పరిస్థితులు అనుకూలించకపోతే పంట నష్టం తీవ్రంగా ఉంటుంది. దీంతో రైతులపై అప్పుల భారం పెరుగుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో వడ్డీ లేని రుణం అందుబాటులోకి వస్తే రైతులకు తక్షణ నగదు అవసరాలు తీర్చుకునే అవకాశం లభిస్తుందని కేంద్రం భావించింది. ప్రైవేట్ వడ్డీ వ్యాపారులపై ఆధారపడాల్సిన అవసరం కూడా తగ్గుతుందని ఆలోచించింది. అదీకాక ఈ ఏడాది జులైలో  కేంద్ర వాణిజ్య శాఖ ఉన్నతాధికారుల బృందం ఆంధ్రప్రదేశ్‌లోపర్యటించింది. ఈ సందర్భంగా రాష్ట్రంలోని ఎఫ్‌సీవీ పొగాకు మార్కెట్ పరిస్థితిని ఈ బృందం సమీక్షించింది. అదే సమయంలో పొగాకు రైతులకు అండగా నిలవాలని సీఎం చంద్రబాబు గట్టిగా కోరారు. ఈ నేపథ్యంలో ఏపీలోని పొగాకు రైతుల కోసం కేంద్రం ఈ నిర్ణయం తీసుకుందని తెలుస్తోంది.



## మంత్రి అచ్చెన్న హర్షం

ఎఫ్‌సీవీ పొగాకు విక్రయాలకు కేంద్రం అనుమతివ్వడాన్ని రాష్ట్ర వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్వాగతించారు. కేంద్ర నిర్ణయంతో రైతులకు భారీ ఉపశమనం కలుగుతుందన్నారు. ఈ నిర్ణయం ద్వారా పండించిన పొగాకును విక్రయించడంలో రైతుకు వెసులుబాటు కల్పించడం చాలా సంతోషంగా ఉందన్నారు. దానితోపాటు అధీకృత వేలం కేంద్రాల్లో నమోదు కాని రైతులకు సైతం పొగాకు విక్రయించే అవకాశం కల్పించడం హర్షణీయమని మంత్రి పేర్కొన్నారు. ఈ మేరకు పొగాకు రైతులకు మేలు చేసే నిర్ణయం తీసుకున్న కేంద్ర ప్రభుత్వానికి, కేంద్ర వాణిజ్య శాఖామంత్రికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రైతుల ప్రయోజనాలకు అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు కూడా ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు ధన్యవాదాలు తెలిపారు. పొగాకు రైతుల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం పాటుపడుతోందని, వారికి అన్నీ రకాలుగా సహకరిస్తామని మంత్రి అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు.

# ఏఐ టెక్నాలజీతో ఏపీ టూరిజంలో కొత్త శకం

- ఏపీటీఏ ఆధ్వర్యంలో 27న రాజమండ్రిలో ప్రపంచ పర్యాటక దినోత్సవ రాష్ట్ర స్థాయి వేడుకలు
- ఇందులో భాగంగా పర్యాటక రంగ నిపుణులు, కంటెంట్ క్రియేటర్ల సమ్మేళనం
- అదే రోజున అన్ని జిల్లాల్లోనూ వేడుకల నిర్వహణ
- రాష్ట్రంలోని 130కి పైగా ప్రాంతాల్లో ఏఐ-ఎనేబుల్డ్ 'నివు' క్యూఆర్ కోడ్స్ ఆవిష్కరణ
- 130 భాషల్లో మాట్లాడే ఏఐ డిజిటల్ గైడ్ 'నివు'తో రాష్ట్ర పర్యాటకంలో నయా ట్రెండ్
- మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి

రాజమహేంద్రవరం (చైతన్యరథం): ఏఐ టెక్నాలజీతో ఏపీ టూరిజంలో సరికొత్త శకానికి నాంది పలుకుతున్నామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. ఈ నెల 27న రాజమహేంద్రవరంలోని మంజీరా కన్వెన్షన్ హాల్ వేదికగా "డిజిటల్ అజెండా, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టూ రీడిజైన్ టూరిజం" గ్లోబల్ థీమ్ ఆధారంగా ఆంధ్రప్రదేశ్ పర్యాటక ప్రాధికార సంస్థ(ఏపీటీఏ) ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నామని మంత్రి దుర్గేష్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాజమహేంద్రవరంలో జరిగే రాష్ట్ర స్థాయి వేడుకలకు పర్యాటక రంగానికి చెందిన ప్రముఖులు, టూర్ ఆపరేటర్లు, ఆతిథ్య రంగ ప్రతినిధులు, కంటెంట్ క్రియేటర్లు, టెక్నాలజీ ఇన్నోవేటర్లు హాజరుకానున్నారని తెలిపారు. పర్యాటక ప్రచారం, స్టేక్‌హోల్డర్ భాగస్వామ్యం, సాంస్కృతిక,కమ్యూనిటీ ఆధారిత కార్యక్రమాలతో ఈ వేడుకలు అంగరంగ వైభవంగా జరుపనున్నామని పేర్కొన్నారు.

ఇందులో భాగంగా మంత్రి దుర్గేష్ అధ్యక్షతన అందరి భాగస్వామ్యంతో పర్యాటక రంగంలో నూతన ఆలోచనలను అమలు చేసేందుకు చర్యలు తీసుకోనున్నారు. ఆచరణాత్మక ఆలోచనలను సేకరించడం, ఆంధ్రప్రదేశ్ పర్యాటక వృద్ధి ప్రయాణంలో స్టేక్‌హోల్డర్ల భాగస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు పర్యాటక ప్రచారం, పర్యాటక గమ్యస్థానాల మార్కెటింగ్, కంటెంట్ క్రియేషన్, డిజిటల్, ఏఐ ఆధారిత పర్యాటక పరిష్కారాలపై, ఇండస్ట్రీ కొలాబరేషన్‌పై పలు కన్సల్టేటివ్ వర్క్‌షాప్‌లను ఈ వేదికపై నిర్వహించనున్నామని ఆయన తెలిపారు.

సోషల్ మీడియా ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక క్రియేటర్, ఇన్‌ఫ్లుయెన్సర్ ఔట్రీచ్ కార్యక్రమాలను చేపట్టనున్నామని వెల్లడించారు. గోదావరి ప్రాంతంలో క్యూరేటెడ్ ఫెమిలియరైజేషన్ ట్రిప్స్ కోసం సెప్టెంబర్ 26న విశాఖపట్నం నుండి హాప్-ఆన్ హాప్-ఆఫ్ డబుల్ డెక్కర్ బస్సులను రాజమండ్రికి తీసుకురానున్నట్లు పేర్కొన్నారు. తద్వారా గోదావరి పరివాహక ప్రాంతంలోని విభిన్న పర్యాటక విశేషాలను అనుభవించి డాక్యుమెంట్ చేసి సోషల్ మీడియా వేదికగా ఏపీ పర్యాటక ప్రాంతాల గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పేందుకు కంటెంట్ క్రియేటర్లకు, ఫోటోగ్రాఫర్లకు, స్టోరీ టెల్లర్లు, ఇన్‌ఫ్లుయెన్సర్లకు అద్భుతమైన అవకాశమని మంత్రి దుర్గేష్ తెలిపారు.

గోదావరి పుష్కరాలు 2027కి సన్నాహకంగా ది గోదావరి కాల్స్ అనే ఫ్లాగ్‌షిప్ పర్యాటక ప్రచార కార్యక్రమానికి ఈ వేడుకల్లో ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు. గోదావరి




ప్రాంత సాంస్కృతిక, ఆధ్యాత్మిక, ప్రకృతి సౌందర్యాన్ని ఈ వేదిక ద్వారా ప్రపంచానికి పరిచయం చేసేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. ఈ రాష్ట్ర స్థాయి వేడుకల్లో భాగంగా రాష్ట్ర కళా వైభవాన్ని చాటేలా సాంస్కృతిక ప్రదర్శనలు, ఆంధ్రప్రదేశ్ టూరిజం అవార్డ్స్ 2026 ప్రదానోత్సవం జరగనున్నాయని, అలాగే పర్యాటక అనుభవాలను మెరుగుపరచడానికి కీలకమైన కొత్త ప్రాజెక్టులను ప్రారంభించనున్నామన్నారు. ఇదే క్రమంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు తమ పరిధిలోని పర్యాటక ఆకర్షణలు, సాంస్కృతిక వారసత్వం,ప్రత్యేక అనుభవాలను హైలైట్ చేస్తూ ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలను నిర్వహించాలని సూచించామన్నారు. ఈ కార్యక్రమాల ద్వారా రాష్ట్రంలో పర్యాటక రంగం మరింతగా వృద్ధి చెందుతుందని ఆశిస్తున్నట్లు మంత్రి దుర్గేష్ వెల్లడించారు.

ఏఐ-ఎనేబుల్డ్ టూరిజంలో అగ్రగామిగా తన స్థానాన్ని మరింత బలోపేతం చేసుకుంటూ ఎక్స్‌ప్లర్ సంస్థతో ఇప్పటికే భాగస్వామ్యం కుదుర్చుకున్న ఏపీ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 130కి పైగా పర్యాటక ప్రాంతాలలో 'నివు' ఏఐ-ఎనేబుల్డ్ క్యూఆర్ కోడ్‌లను ప్రవేశపెడుతోందన్నారు. కేవలం ఒక స్కాన్ ద్వారా పర్యాటకులు 130కి పైగా భాషల్లో మాట్లాడగల ఇంటెలిజెంట్ డిజిటల్ గైడ్‌తో నేరుగా సంభాషించవచ్చని వివరించారు. తద్వారా పర్యాటకులకు పర్యాటక ప్రాంతాల సమాచారం మరింత సులభంగా, ఆకట్టుకునేలా అందుబాటులోకి వస్తుందని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో వేడుకల్లో భాగంగా ఏఐ సాంకేతికతతో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టనున్నామన్నారు.

వేడుకల్లో భాగంగా సెప్టెంబర్ 27న మధ్యాహ్నం 1 గంటకు ఆంధ్రా అరిటాకు భోజనం అతిథులకు రుచి చూపించనున్నారు. అనంతరం 3 గంటలకు ఏపీ టూరిజం క్రియేటర్ ల్యాబ్, వర్క్ షాప్‌లు నిర్వహిస్తారు. సాయంత్రం 5.30 గంటలకు అతిథులకు స్వాగతం, అనంతరం 6 గంటలకు పలు సాంస్కృతిక ప్రదర్శనలు,6.30 గంటలకు ది గోదావరి కాల్స్ కార్యక్రమం, అనంతరం టూరిజం విజన్, క్రియేటర్ దృక్పథాలు, గోదావరి అనుభవాలు తెలుపనున్నారు.. 7 గంటల నుండి ముఖ్య అతిథి, ఇతర అతిథుల ప్రసంగాలు ఉంటాయి. 8 గంటలకు టూరిజం అవార్డ్స్ ప్రదానం తో పాటు పుస్తక ఆవిష్కరణ ఉంటుంది. రాత్రి 9 గంలకు లైవ్ మ్యూజికల్ ప్రోగ్రాం తదితర కార్యక్రమాలు ఉంటాయని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. ఇప్పటికే అతిథులకు ఆహ్వానం పంపించామన్నారు.

ప్రపంచ పర్యాటక దినోత్సవం-2026 వేడుకల ద్వారా, రాష్ట్రంలోని విభిన్న పర్యాటక సంపదను ఘనంగా చాటిచెప్పనున్నారు. అలాగే పర్యాటక రంగంలో కొత్త సాంకేతికతలను తీసుకువస్తూ, భారతదేశంలోనే నంబర్‌వన్ పర్యాటక రాష్ట్రంగా తన స్థానాన్ని మరింత పదిలం చేసుకోనుందని భావిస్తున్నారు.

## మంగళగిరిలో నకిలీ మద్యం అంటూ తప్పుడు ప్రచారం

- ఖండించిన ఎక్సైజ్ శాఖ
- తప్పుడు పద్ధతిలో స్కాన్ చేయటం వల్లే ఎర్రర్ వచ్చిందని వివరణ
- సిసా మూతపై ఉన్న వెరిఫికేషన్ క్యూఆర్ కోడ్‌నే స్కాన్ చేయాలని స్పష్టీకరణ

అమరావతి (చైతన్యరథం): మంగళగిరిలోని లిక్కర్ మార్ట్‌లో విక్రయించిన బ్లెండర్స్ ప్రైడ్ మద్యం బాటిల్ నకిలీదంటూ సోషల్ మీడియాలో వస్తున్న వార్తలను ఏపీ ఎక్సైజ్ శాఖ ఖండించింది. వైరల్ అవుతున్న వీడియోలో మద్యం బాటిల్‌ను తప్పుడు పద్ధతిలో స్కాన్ చేయడం వల్లే ఎర్రర్ వచ్చిందని వెల్లడించింది.

యాప్ ఇన్‌స్టాల్ చేసుకునే క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి, బాటిల్ నకిలీదంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారంటూ ఎక్సైజ్ అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మద్యం బాటిల్ ప్రామాణికతను తెలుసుకోవాలంటే బాటిల్ మూతపై ఉండే 'వెరిఫికేషన్ క్యూఆర్ కోడ్'ను మాత్రమే స్కాన్ చేయాలని సూచించారు.

వైరల్‌గా మారిన వీడియోలో బాటిల్ ప్రామాణికతను నిర్ధారించే క్యూఆర్ కోడ్‌ను కాకుండా, ఇప్పటికే మొబైల్‌లో ఇన్‌స్టాల్ చేసుకున్న AP Excise Suraksha యాప్‌కు సంబంధించిన ఇన్‌స్టాలేషన్ క్యూఆర్ కోడ్‌ను మరోసారి స్కాన్ చేయడంతో ఎర్రర్ వచ్చినట్లు అధికారులు తెలిపారు.

AP Excise Suraksha యాప్ ద్వారా మద్యం సీసా మూతపై ఉండే లేబుల్‌పై ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తేనే అసలు వివరాలు బయటకు వస్తాయని ఎక్సైజ్ శాఖ అధికారులు స్పష్టీకరించారు. సరైన ప్రక్రియ పాటించకుండా క్యూఆర్ కోడ్ నాట్ ఫౌండ్ అని రాగానే నకిలీ మద్యం అనడం నిరాధారమన్నారు. సోషల్ మీడియాలో వస్తున్న ఇటువంటి వదంతులు నమ్మి ప్రజలు అపోహలకు గురికావద్దని ఎక్సైజ్ శాఖ అధికారులు విజ్ఞప్తి చేశారు.

## పిల్లల ఆరోగ్యంపై ఫోకస్.. నులిపురుగులకు చెక్

- నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థుల ఆరోగ్యంపైనా ప్రత్యేక దృష్టి
- 1-19 ఏళ్ల వారికి ఉచితంగా ఆల్బెండజోల్ 400 మి.గ్రా మాత్రలు
- సాలూరులో జాతీయ డీ-వార్మింగ్ కార్యక్రమంలో మంత్రి సంధ్యారాణి



సాలూరు (చైతన్యరథం): విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతోపాటు వారి ఆరోగ్య పరిరక్షణకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమశాఖల మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. మన్యం జిల్లా సాలూరు పట్టణంలోని వేదసమాజం జిల్లా పరిషత్ సాంస్కృతోన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన జాతీయ డీ-వార్మింగ్ కార్యక్రమంలో మంత్రి పాల్గొని విద్యార్థులకు నులిపురుగుల నివారణపై అవగాహన కల్పించారు. నులిపురుగుల వల్ల పిల్లల్లో రక్తహీనత, బలహీనత, ఆకలి తగ్గడం, కడుపునొప్పి వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉందని మంత్రి తెలిపారు. పిల్లలు తినే ఆహారంలోని పోషకాలను నులి పురుగులు వినియోగించుకోవడం వల్ల శారీరక ఎదుగుదలపై ప్రభావం పడటంతోపాటు చదువుపై శ్రద్ధ తగ్గే అవకాశం ఉంటుందని వివరించారు. అందువల్ల ప్రభుత్వం నిర్వహిస్తున్న డీ-వార్మింగ్ కార్యక్రమాన్ని తల్లిదండ్రులు, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

### 1 నుంచి 19 ఏళ్ల వారికి ఉచిత మాత్రలు

అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలల్లో 1నుంచి 19సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లలు, విద్యార్థులకు ఆల్బెండజోల్ 400 మి.గ్రా మాత్రలను ఉచితంగా అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఆరోగ్య సిబ్బంది సూచనల మేరకు మాత్రలను తీసుకుని నులిపురుగుల నివారణలో భాగస్వాములు కావాలని కోరారు.డీ-వార్మింగ్ అంటే పేగుల్లో ఉండే నులి పురుగులను మందుల ద్వారా నివారించే ప్రక్రియ అని విద్యార్థులకు మంత్రి వివరించారు. చిన్న వయసులోనే ఆరోగ్యంపై అవగాహన పెంచుకోవడం ద్వారా అనేక అనారోగ్య సమస్యలను నివారించవచ్చన్నారు.

### పరిశుభ్రతే ఆరోగ్యానికి తొలి మెట్టు

నులిపురుగుల నివారణతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలని సంధ్యారాణి సూచించారు. బయటకు వెళ్లేటప్పుడు కాళ్లకు చెప్పులు ధరించడం, గోర్లు క్రమం తప్పకుండా కత్తిరించుకోవడం, ఆహారం తీసుకునే ముందు చేతులను శుభ్రంగా కడుక్కోవడం వంటి అలవాట్లను చిన్నప్పటి నుంచే పాటించాలని తెలిపారు. చదువుతో పాటు ఆరోగ్యం కూడా ముఖ్యం. ఆరోగ్యంగా ఉన్నప్పుడే పిల్లలుచదువులో రాణించి భవిష్యత్తులో మంచి స్థాయికి ఎదగగలరు. అందుకే విద్యార్థుల ఆరోగ్యం, విద్య రెండింటిపైనా ప్రభుత్వం దృష్టి సారిస్తోందని మంత్రి సంధ్యారాణి పేర్కొన్నారు.

# పంట నష్టాలపై తక్షణ సర్వే

- దెబ్బతిన్న రోడ్లకు అత్యవసర మరమ్మతులు
- నీరు నిలిచిన పొలాల్లో పంటల రక్షణకు చర్యలు
- వర్షపు నీటిని సంరక్షించి.. సాగు, తాగునీటి అవసరాలకు వినియోగించాలి
- ఉన్నతాధికారులు, మూడు జిల్లాల కలెక్టర్లతో సమీక్షలో మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

అమరావతి (చైతన్యరథం): తీవ్ర వాయుగుండం ప్రభావంతో రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలు, ఈదురు గాలుల వల్ల జరిగిన పంట నష్టాన్ని తక్షణమే అంచనా వేయాలని అధికారులను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశించారు. దెబ్బతిన్న రహదారులు, ఇతర మౌలిక సదుపాయాల నష్ట వివరాలను సేకరించి, అత్యవసర పునరుద్ధరణ పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని సూచించారు. ప్రభావిత ప్రాంతాల్లో రైతులకు, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత శాఖలు, జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. భారీ వర్షాల ప్రభావం, తక్షణం చేపట్టాల్సిన చర్యలపై వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్, వ్యవసాయ శాఖ కమిషనర్ ఢిల్లీరావు, ఉద్యాన శాఖ కమిషనర్ శ్రీనివాసులు, పశుసంవర్ధక శాఖ డైరెక్టర్, మత్స్యశాఖ కమిషనర్, తదితర ఉన్నతాధికారులతో మంత్రి ప్రత్యేక టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. అలాగే పార్వతీపురం మన్యం, డా. బీఆర్ అంబేద్కర్ కోనసీమ, శ్రీకాకుళం జిల్లాల కలెక్టర్లతో టెలికాన్ఫరెన్స్‌లో ఆయా ప్రాంతాల్లో పరిస్థితులను సమీక్షించి, సహాయక చర్యలు, మౌలిక సదుపాయాల పునరుద్ధరణపై దిశానిర్దేశం చేశారు.

**త్వరితగతిన నష్టాల అంచనా**

వ్యవసాయ, ఉద్యాన పంటలకు జరిగిన నష్టంపై క్షేత్రస్థాయిలో వెంటనే సర్వే చేపట్టి, నష్ట వివరాల నమోదు (ఎన్యూమరేషన్) ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. పొలాల్లో నీరు నిలిచిన ప్రాంతాలను సంబంధిత అధికారులు సందర్శించి, పంటల పరిస్థితిని పరిశీలించాలన్నారు. నిల్వ నీటిని తొలగించడం, అధిక తేమ వల్ల మరింత నష్టం వాటిల్లకుండా నివారించడం వంటి అంశాలపై రైతులకు అవసరమైన సాంకేతిక సలహాలు అందించాలని సూచించారు. పంటల రక్షణకు అనుసరించాల్సిన పద్ధతులపై క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. వర్షాలు, గాలులకు దెబ్బతిన్న రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాల వివరాలను వెంటనే నమోదు చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. ప్రజల రాకపోకలకు ఆటంకం కలిగించే ముఖ్యమైన రహదారులను గుర్తించి, అత్యవసర మరమ్మతులకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ప్రభావిత ప్రాంతాల్లో పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, అవసరమైన సహాయక, పునరుద్ధరణ చర్యలను వేగవంతం చేయాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో, ప్రస్తుతం కురుస్తున్న వర్షాల ద్వారా లభిస్తున్న నీటిని సాధ్యమైనంత మేర సంరక్షించుకోవాలని మంత్రి సూచించారు. చెరువులు, జలాశయాలు, ఇతర నీటి వనరుల్లో నీటిని నిల్వ చేసి, భవిష్యత్తు సాగు, తాగునీటి అవసరాలకు సమర్థంగా వినియోగించుకునేలా పక్కా ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్లను ఆదేశించారు. పంటలకు హాని కలిగించే నిల్వ నీటిని తొలగిస్తూనే, అనువైన ప్రాంతాల్లో వర్షపు నీటి సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. నీటిని పొదుపుగా వినియోగించుకునే పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. వ్యవసాయ, ఉద్యాన, పశు సంవర్ధక, మత్స్య శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి, వర్ష ప్రభావిత ప్రాంతాల్లో అవసరమైన చర్యలను ఆలస్యం లేకుండా చేపట్టాలని అచ్చెన్నాయుడు ఆదేశించారు. రైతులకు క్షేత్రస్థాయిలో మార్గదర్శనం అందించడం, ప్రజలకు అవసరమైన సహాయం చేరవేయడం, దెబ్బతిన్న సదుపాయాలను పునరుద్ధరించడం వంటి పనులకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు.



## మౌలిక సదుపాయాల కల్పనకు

# కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత

- మంత్రి వాసంశెట్టి సుభాష్ స్పష్టీకరణ
- రామచంద్రపురంలో అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపనలు



రామచంద్రపురం (చైతన్యరథం): మౌలిక సదుపాయాల కల్పనకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. డా.బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం మున్సిపాలిటీ పరిధిలోని 3వ, 4వ వార్డుల్లో రూ.13.25 లక్షల అభివృద్ధి పనులకు శుక్రవారం మంత్రి సుభాష్ శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. పట్టణాల్లో డ్రైనేజీ, రహదారులు, తాగునీరు వంటి ప్రాథమిక అవసరాల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని, ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రతి వార్డులో పనులు చేపడుతున్నామని తెలిపారు. రామచంద్రపురం పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.

**మంత్రి శంకుస్థాపన చేసిన పనుల వివరాలు**

శంకుస్థాపన చేసిన ఈ పనులు పూర్తయిన అనంతరం వర్షపు నీటి పారుదల సమస్యలు తగ్గడంతో పాటు స్థానిక ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య వాతావరణం అందుబాటులోకి వస్తుందని మంత్రి సుభాష్ పేర్కొన్నారు. ప్రజల సూచనలను పరిగణనలోకి తీసుకుంటూ మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని ఈ సందర్భంగా మంత్రి సుభాష్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, మున్సిపల్ కమిషనర్ కె.వి.ఆర్.ఆర్. రాజు, డి. శ్రీకాంత్, పట్టణ టీడీపీ అధ్యక్షుడు ఉండవల్లి శివ, మున్సిపల్ ఏఈ ప్రభాకర్, కూటమి పార్టీ నాయకులు కట్టా నాగేశ్వరరావు, అల్లం శ్రీనివాస్, అంకం శ్రీనివాస్, కంచుమర్తి బాబురావు, కొండ్రెడ్డి శ్రీనివాస్, పదం మూర్తి, బళ్ళ శివ, మనోజ్, వాసంశెట్టి చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# కష్టకాలంలో రైతుకు అండగా ఉంటాం

- మంత్రి కందుల దుర్గేష్ భరోసా
- నిడదవోలు నియోజకవర్గంలో విస్తృత పర్యటన
- గ్రామాల్లో నీటమునిగిన పంట పొలాల పరిశీలన
- ప్రతి రైతుకూ న్యాయం జరిగేలా చూస్తామన్న మంత్రి

నిడదవోలు (చైతన్యరథం): కష్టకాలంలో రైతులకు అండగా నిలిచి ప్రభుత్వం ఆదుకుంటుందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కందుల దుర్గేష్ భరోసా ఇచ్చారు. భారీ వర్షాల ధాటికి తూర్పు గోదావరి జిల్లా నిడదవోలు నియోజకవర్గంలో దెబ్బతిన్న పంటపొలాలను శుక్రవారం మంత్రి దుర్గేష్ స్వయంగా పరిశీలించారు. నియోజకవర్గం నిడదవోలు రూరల్ మండల పరిధిలోని తీరుగూడెం, ఆంజనేయపురం, కంసాలిపాలెం, రావిమెట్ల, శంకరాపురం, తిమ్మరాజుపాలెం, తదితర గ్రామాల్లో పర్యటించి ముంపునకు గురైన సుమారు 370 హెక్టార్లు (926 ఎకరాలు) పంట పొలాలను పరిశీలించారు. ఈ క్లిష్ట సమయంలో రైతులకు ధైర్యం కల్పించేందుకు నేరుగా పొలాల్లోకి, రైతుల వద్దకే వెళ్లిన మంత్రి దుర్గేష్.. వారి సమస్యలను సానుభూతితో ఆలకించారు. ఏయే ప్రాంతాల్లో ఎంత మేర పంట నష్టం వాటిల్లిందనే వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదాతలు ఎవరూ దిగులు చెందవద్దు.. ప్రభుత్వం ఎప్పుడూ మీకు అండగా ఉంటుందని తెలిపారు. గత ఏడాది ఇదే ప్రాంతంలో ముంపు సమస్య తలెత్తినప్పుడు కూటమి ప్రభుత్వం తక్షణమే స్పందించి పరిహారం అందించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. రైతు బాగుంటేనే దేశం బాగుంటుందనే నినాదంతో ప్రభుత్వం ముందుకెళ్తోందని స్పష్టం చేశారు.

**పారదర్శకంగా నష్టం అంచనా**

పర్యటనలో భాగంగా కంసాలిపాలెం-మాధవరం వద్ద ఆగి ఎర్రకాలువ ఉధృతిని పరిశీలించారు. పంట నష్టం అంచనా నివేదికలను ప్రభుత్వానికి పంపేటప్పుడు అత్యంత పారదర్శకంగా వ్యవహరించాలని, ముంపునకు గురైన ప్రతి ఒక్క రైతుకూ న్యాయం జరిగేలా నష్టపరిహారాన్ని అందజేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఎర్రకాలువ కారణంగా తరచూ ముంపునకు గురవుతున్న సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు కూటమి ప్రభుత్వం ఇప్పటికే సన్నాహాలు ప్రారంభించిందని మంత్రి దుర్గేష్ తెలిపారు. ప్రతి కేబినెట్ సమావేశంలోనూ ఈ అంశాన్ని ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ, శాశ్వత నివారణ చర్యలపై ముమ్మరంగా కృషి చేస్తున్నామని వెల్లడించారు.

అధికారులు అందించిన వివరాల ప్రకారం.. తిమ్మరాజుపాలెంలో 20 హెక్టార్లు, కోరుమామిడిలో 34, కంసాలి పాలెంలో 100, రావిమెట్లలో 76, సింగవరంలో 36, తాళ్లపాలెంలో 32, నిడదవోలులో 72 హెక్టార్లు చొప్పున మొత్తం 370 హెక్టార్లలో సుమారు 530 మంది రైతులు నష్టపోయినట్లు అధికారులు మంత్రి దుర్గేష్‌కి వివరించారు. భారీ వర్షాలు పడుతున్నందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి దుర్గేష్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా రోడ్లపై పేరుకుపోయిన చెత్తను తొలగించి వాహనదారుల ప్రయాణానికి మార్గం సుగమం చేశారు.



# అవినీతి ఆరోపణలపై జగన్ మౌనం వీడాలి

- రాజకీయాల్లో నైతికత, జవాబుదారీతనం అవసరం
- ఆ రెండూ లేని నాయకుడే జగన్మోహన్ రెడ్డి
- ఐదేళ్ల పాలనలో అన్ని వ్యవస్థల్లోనూ కొండంత అవినీతి, వేలకోట్ల రూపాయల దోపిడీ
- లిక్కర్ స్కాంలో అప్రూవర్‌గా మారిన ఏపీబీసీఎల్ మాజీ ఓఎస్డీ సత్యప్రసాద్ ఆరోపణపై జగన్ మౌనం దేనికి సంకేతం
- మెగా డీఎస్సీపై ఆరోపణలు వస్తే మంత్రి లోకేష్ ఆధారాలతో సహా లెక్క తేల్చారు
- మరి గ్రూప్-1 స్కామ్‌పై జగన్ ఎందుకు సమాధానం చెప్పడు
- రాజకీయ మనుగడ కోసం 'ఇండియా' కూటమి పంచన చేరేందుకు జగన్ తాపత్రయం
- ఎమ్మెల్సీ వర్ల రామయ్య ధ్వజం

అమరావతి (చైతన్యరథం):రాజకీయాల్లో ఎవరికైనా నైతిక జవాబుదారీతనం అత్యంత ముఖ్యమని ఎమ్మెల్సీ వర్ల రామయ్య అన్నారు.ప్రజాస్వామ్యంలోఅధికారంలో ఉన్నప్పుడు మాత్రమేకాదు.. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ప్రతి రాజకీయ నాయకుడిపైనా ఉంటుందని పేర్కొన్నారు. 2019 నుంచి 2024వరకు ఐదేళ్లపాటు ముఖ్యమంత్రిగా పరిపాలించిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో రాష్ట్రంలో ప్రతి శాఖలోనూ అవినీతి తిమింగలాలు వ్యవస్థలను విధ్వంసంచేసి సాగించిన దోపిడీవివరాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. ఇన్ని అక్రమాలు, ఇంత దారుణమైన దోపిడీ బయటపడుతుంటే మాజీ ముఖ్యమంత్రిగా మాట్లాడాల్సిన బాధ్యతజగన్‌కు లేదా? ఎందుకు నోరుమెదపడం లేదు? ఈమౌనమేలా జగన్ మోహన్‌రెడ్డి? గత ప్రభుత్వ పాలనకు సంబంధించిన అంశాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్న సమయంలో ప్రజలకు వివరణ ఇవ్వాల్సిన బాధ్యత మాజీ ముఖ్యమంత్రిగా జగన్‌పై ఉందన్నారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో వర్ల రామయ్య మాట్లాడుతూ.. నీ హయాంలో జరిగిన దోపిడీ కుంభకోణాలు రాష్ట్రంపై ఇంతటిస్థాయిలో అవినీతి మరకలు అంటిస్తుంటే, ప్రతి వేలూ నీవైపే చూపిస్తుంటే ఎందుకు మాట్లాడవని జగన్‌ను నిలదీశారు. అడిగి అడిగి అలసిపోతారులే, కాలం గడిచేకొద్దీ అంతా మర్చిపోతారులే అనుకోవడం నీ వ్యూహమా.. ఈ దాగుడుమూతల ఎత్తుగడ ఎల్లకాలం సాగదు.. ప్రజలకు లెక్క చెప్పాల్సిన బాధ్యత నీకుంది.. నోరు విప్పి నిజాలు బయటపెట్టాలి.. ఆఅవినీతితో నీకు సంబంధం లేదని చెప్పు.. లేదా నేనే అవినీతి చేశాను అని నిజాన్ని ఒప్పుకో. అంతేకానీ, ఏమీ తెలియనట్లు నంగనాచిలా కూర్చుంటే ప్రజలేమీ నిజాలు గ్రహించలేని అమాయకులు కారని వర్ల రామయ్య అన్నారు.

## తాడేపల్లి ప్యాలెస్ కేంద్రంగానే రూ.3,500 కోట్ల మద్యం దోపిడీ

నిన్న కాక మొన్న రూ.3,500 కోట్ల మద్యం కుంభకోణం బయటపడింది. రాష్ట్ర ప్రజల రక్తాన్ని పిండి చేసిన ఈభారీ దోపిడీకి మూలవిరాట్ సాక్షాత్తూ జగన్ మోహన్‌రెడ్డే.ఇందులో సింహభాగం ముడుపులు నేరుగా తాడేపల్లి ప్యాలెస్‌కే చేరాయి. దీనిపై సమాధానం చెప్పకుండా పిల్లిలా కళ్లు మూసుకునిపాలు తాగుతానంటే కుదరదని వర్ల రామయ్య ధ్వజమెత్తారు. ఎవరో రోడ్డున పోయే వ్యక్తి జగన్‌పై ఆరోపణలు చేయలేదు. గతంలో ఏపీ బెవరేజెస్ కార్పొరేషన్ (ఏపీబీసీఎల్) ఓఎస్డీగా దొడ్డా వెంకట సత్యప్రసాద్‌ను స్వయంగా నోట్ రాసి నియమించిందే జగన్ మోహన్‌రెడ్డి. ఇవాళ అదే సత్యప్రసాద్ మేజిస్ట్రేట్ కోర్టు ముందుకు వెళ్లి వాంగ్మూలం ఇచ్చాడు. జగన్‌మోహన్‌రెడ్డి చేసిన మహా అవినీతికి ఎందుకు సహకరించానా అని కుమిలిపోతూ తీవ్ర మానసిక క్షోభ అనుభవిస్తున్నాను, తనను అప్రూవర్‌గా తీసుకోవాలని వేడుకున్నాడు. మద్యం సిండికేట్ ఏర్పాటు, పాలసీ మార్పులు, కుంభకోణానికి సంబంధించిన మాస్టర్ ప్లాన్ మొత్తం నాడు ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయమైన తాడేపల్లి ప్యాలెస్‌లోనే జరిగిందని నాటి ఓఎస్డీ స్పష్టంగా వెల్లడించాడు. నీడలా పనిచేసిన అధికారి కోర్టు ముందే అసలు నిజాలు బయటపెడుతుంటే, ఇంకా ఎందుకు మౌనంగా దాక్కుంటున్నావు? తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడిగా, పొలిట్ బ్యూరో సభ్యుడిగా, ఒక ఎమ్మెల్సీగా, ప్రజా పక్షాన నేను నిలదీస్తున్నాను జగన్ మోహన్ రెడ్డీ, ఇప్పటికైనా మౌనం వీడండి. ప్రజల ముందు నిజాలు కక్కండని వర్ల రామయ్య డిమాండ్ చేశారు.

## అవినీతి యూనివర్సిటీ వైఎస్ జగన్ పాలన

జగన్ మోహన్ రెడ్డి హయాంలో మద్యం వ్యాపారంలో వ్యవస్థలను ఎలా ఉద్దేశపూర్వకంగా నాశనం చేశారో తెలిస్తే ఎవరైనా నివ్వెరపోతారని వర్ల రామయ్య మండిపడ్డారు. అంతకుముందు పారదర్శకంగా ఉన్న 'ఆటోమేటెడ్ ఆర్డర్స్ ఫర్ సప్లై' విధానాన్ని ముడుపుల కోసమే రద్దు చేశారు. ఆన్‌లైన్‌లో ఎవరు ముందు అప్లై చేస్తే వారికి ఆర్డర్ వచ్చే పద్ధతిని చెరిపేసి, మాన్యువల్ ఆర్డరింగ్ సిస్టమ్‌ను అమల్లోకి తెచ్చారు. ముందు దరఖాస్తు చేసుకున్న నిజాయతీపరుడికి తొమ్మిదో నెంబర్ ఇచ్చి, వెనక వచ్చిన తమ బినామీకి ఒకటో నెంబర్ కేటాయించేలా మాన్యువల్ దందా నడిపించారు. ఇంత బాహాటంగా పారదర్శక విధానాన్ని ఎందుకు రద్దు చేశారో రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పే ధైర్యం ఉందా? ప్రభుత్వ ఆధీనంలో ఎంతో పకడ్బందీగా పనిచేస్తున్న సీటీఎల్ సాఫ్ట్‌వేర్‌ను ఎందుకు తొలగించారో సమాధానం చెప్పాలి. రాష్ట్రంలోని మద్యం డిపోల నియంత్రణను ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో పెట్టేందుకే ప్రభుత్వ సాఫ్ట్‌వేర్‌ను తప్పించి, 'వశిష్ట' అనే ప్రైవేట్ సాఫ్ట్‌వేర్‌ను తెరపైకి తెచ్చి డేటాను హైజాక్ చేశారు. దీనిపై జగన్ మోహన్ రెడ్డి నోరు విప్పి ఎందుకు మాట్లాడరు? అవినీతి ఎలా చేయాలి, వ్యవస్థలను ఎలా కొల్లగొట్టాలి అనడానికి జగన్ ఐదేళ్ల పాలన ఒక పెద్ద యూనివర్సిటీ. ప్రజలు మెచ్చిన నాణ్యమైన పాత బ్రాండ్లను ఉద్దేశపూర్వకంగా మార్కెట్ నుంచి తప్పించారు. కమీషన్లు ఇచ్చిన తమ అనుకూల డిస్టిలరీలకు చెందిన నాసిరకం బ్రాండ్లను మాత్రమే ప్రమోట్ చేశారు. డిస్టిలరీలను బెదిరించి ఏకంగా 20 శాతం కమీషన్లు వసూలు చేసింది జగన్ బృందం. జగన్ పాలనలో జరిగిన అత్యంత ఘోరమైన పాపం కల్తీ మద్యం విక్రయాలు. ఆ ఐదేళ్లలో మార్కెట్లో అమ్మిన ప్రతి నాలుగు మద్యం బాటిళ్లలో ఒకటి కల్తీదే! నలుగురు మద్యం తాగితే ఒకరు బలయ్యేలా విషాన్ని ప్రజలకు విక్రయించారు. ఈ కల్తీ మద్యం తాగి సుమారు 30 వేల మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. దీనికి నాటి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి బాధ్యుడు కాదా? "నేను నాణ్యమైన సరుకే ఇచ్చాను" అని గుండెలపై చేయి వేసుకుని చెప్పగలరా? ఇవన్నీ రాజకీయ ఆరోపణలు కావు. స్వయంగా జగన్ నోట్ రాసి నియమించుకున్న నాటి ఏపీ బెవరేజెస్ కార్పొరేషన్ ఓఎస్డీ సత్యప్రసాద్ న్యాయస్థానం ముందు అప్రూవర్‌గా ఇచ్చిన వాంగ్మూలం ఇది. రూ.3,200 కోట్ల నుంచి రూ.3,500 కోట్ల ముడుపులు చేతులు మారాయని, ఇందులో సింహభాగం నేరుగా జగన్ మోహన్ రెడ్డికే చేరిందని, ఈ యావత్ కుంభకోణానికి అంతిమ లబ్ధిదారు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మాత్రమేనని ఓఎస్డీ కన్నీటితో సాక్ష్యమిచ్చాడు. ఇంత దారుణమైన ఆధారాలు బయటపడ్డాక కూడా ఏమీ తెలియనట్లు నంగనాచిలా మౌనంగా కూర్చుంటారా? ఏది అడిగినా పిల్లిలా దాక్కునే ఈ నైజం ఎల్లకాలం చెల్లదు. ఇప్పటికైనా జగన్ మౌనం వీడి ప్రజల ముందుకు వచ్చి చేసిన పాపాలను ఒప్పుకోవాలని వర్ల అన్నారు.

## మెగా డీఎస్సీపై లోకేష్ మొత్తం విడమర్చారు.. గ్రూప్-1 స్కామ్‌పై నోరు విప్పని జగన్

మెగా డీఎస్సీ విషయంలో జగన్ నిరాధార ఆరోపణలు చేశారు. అయితే మంత్రి లోకేష్ ప్రెస్‌మీట్ పెట్టి ప్రతి అంశానికి పాయింట్ బై పాయింట్ లెక్కలతో సహా సూటిగా సమాధానం చెప్పారు. ఇంకా అనుమానాలు ఉంటే రా, మా అధికారులు కూర్చుని నీ సందేహాలు నివృత్తి చేస్తారని సవాల్ కూడా విసిరారు. మరి జగన్ పాలనలో జరిగిన ఏపీపీఎస్సీ గ్రూప్-1 కుంభకోణంపై ఎందుకు మాట్లాడటం లేదు? ఉద్యోగాల పేరిట అభ్యర్థుల నుంచి కోట్లకు కోట్లు వసూలు చేశారన్నది పచ్చి



నిజం. హాయిలాండ్‌లో కూర్చుని అర్హత లేని డ్రైవర్లతో ఏపీపీఎస్సీ పరీక్ష పత్రాలు దిద్దించిన ఘనత జగన్ ప్రభుత్వానిది కాదా? జగన్ మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో ఏపీపీఎస్సీలో జరిగిన దారుణాలు అన్నీ ఇన్నీ కావు. గౌతమ్ సవాంగ్, పీఎస్ఆర్ ఆంజనేయులు వ్యవస్థను పూర్తిగా భ్రష్టుపట్టించారని వర్ల రామయ్య విమర్శించారు. రాత్రింబవళ్లు కష్టపడి చదువుకున్న నిరుద్యోగులు నేటికీ వీధుల్లోనే మిగిలిపోగా, జగన్ ముఠాకు కోట్లకు కోట్లు ముడుపులు సమర్పించుకున్న వారికే ఉద్యోగాలు దక్కాయి. ఈ అక్రమ నియామకాలపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు చరిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. దొడ్డిదారిన ఉద్యోగాలు సంపాదించిన వారిని కీలక బాధ్యతల (మెయిన్ స్ట్రీమ్) నుంచి తప్పించి, నాన్-ఫోకల్ పోస్టులకు పరిమితం చేయాలని ఆదేశించింది. ఇవాళ అధికారులుగా కాకుండా వారిని గుమస్తాల పనులకు కూర్చోబెట్టి జీతాలు ఇస్తున్నారంటే ఇంతకంటే సిగ్గుచేటు మరొకటి ఉంటుందా? ఇంత జరిగినా నాటి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నోరు మెదపకపోవడం దేనికి సంకేతం? వ్యవస్థలను సర్వనాశనం చేసి, ఇప్పుడు సమాధానం చెప్పకుండా పిల్లిలా మౌనంగా దాక్కుంటావా? పవిత్రమైన తిరుమల లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వాడిన పాపంపై నాటి ముఖ్యమంత్రిగా జగన్ నోరు మెదపలేదు. ఇక సొంత బాబాయ్ వివేకానంద రెడ్డిని అత్యంత కిరాతకంగా గొడ్డలితో నరికి చంపేందుకు రూ.40 కోట్ల సుపారీ ఇచ్చింది ఎవరు? ఆ సుపారీ వెనుక ఉన్నది ఎవరు? గుండెలపై చేయి వేసుకుని ఆ ఒక్క నిజమైనా ప్రజలకు చెప్పే దమ్ముందా? చెన్నైలో జగన్ కజిన్ బ్రదర్ అనిల్ రెడ్డి తలుపును ఈడీ అధికారులు ఎందుకు కొడుతున్నారు? దీనికి సమాధానం చెప్పే ధైర్యం జగన్‌కు ఉందా? జగన్ వ్యక్తిగత సహాయకుడు (పీఏ) నాగేశ్వర్ రెడ్డి (కేఎన్ఆర్).. నెలకు రూ.25 వేల నుంచి రూ.30 వేల జీతం తీసుకునే ఒక సాధారణ ఉద్యోగి భార్య బ్యాంక్ అకౌంట్లో ఏకంగా రూ.19.85 కోట్లు ఎలా వచ్చి పడ్డాయి? ఆమె పేరు మీద 47 ఎకరాల భూములు ఎలా కొనుగోలు చేశారు? జగన్ మోహన్ రెడ్డీ.. ఒక పీఏ అంత డబ్బు సంపాదించగలడా? ఆ బినామీ అకౌంట్లలో దాచిన అవినీతి నల్లధనం నీది కాదా? బాస్‌గా సమాధానం చెప్పాల్సిన బాధ్యత నీపై లేదా? రూ.3,500 కోట్ల మద్యం కుంభకోణానికి సంబంధించి తెరవెనుక అసలు లబ్ధిదారు, సూత్రధారి జగన్ మోహన్ రెడ్డే అయితే, తెరముందుండి నడిపించింది జగన్ నియమించిన ఐటీ అడ్వైజర్ రాజ్ కసిరెడ్డి. కసిరెడ్డి ఏమైనా ఐటీ నిపుణుడా? అక్రమ దందా చేయడంలో, దోపిడీ మార్గాలు వెతకడంలో మాత్రమే అతను నిపుణుడు. ఎంపీ మిథున్ రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిలకు ఈ దోపిడీలో ఎంత వాటా అందింది? వారికి వందల కోట్ల రూపాయలు ఎక్కడి నుంచి వచ్చాయి? ఇవన్నీ జగన్‌కు తెలియకుండానే జరిగాయా? సీఎంవోలో అంతా తానై నడిపించిన నాటి సీఎం ఓఎస్డీ కృష్ణమోహన్ రెడ్డి, ముఖ్యకార్యదర్శి ధనుంజయ్ రెడ్డిల అండతో వ్యవస్థలను అడ్డం పెట్టుకుని వేల కోట్లు కొల్లగొట్టారు. ఒక ఐఏఎస్ అధికారి వ్యవస్థను దోపిడీ కోసం వాడుకోవడం సిగ్గుచేటు. ఇవాళ తప్పు బయటపడగానే ఆ ఓఎస్డీకి మతిస్థిమితం లేదని మాట్లాడటం సిగ్గుమాలిన చర్య. అతన్ని నియమించింది జగన్ కాదా? రాష్ట్రంలో జరిగిన ప్రతి అవినీతి, దోపిడీ పాపం వ్యవస్థల గోడలు బద్దలు కొట్టుకుని నేరుగా తాడేపల్లి ప్యాలెస్ వైపే, జగన్ వైపే వేలెత్తి చూపుతున్నాయి. జగన్ మోహన్‌రెడ్డీ..ఇంకా ప్రజలను మభ్యపెట్టాలని చూడొద్దు. అవినీతి రహితుడిలా నటించడం ఆపి, మౌనం వీడి ప్రజల ముందుకు వచ్చి నీ అక్రమాలపై సమాధానం చెప్పాల్సిందేనని వర్ల రామయ్య డిమాండ్ చేశారు.

## 'ఇండియా' కూటమి పంచన చేరేందుకు తాపత్రయం

అవినీతి ఆరోపణలు వచ్చిన ప్రతిసారీ మౌనమే వ్యూహమన్నట్లు వ్యవహరించడం జగన్‌కు అలవాటుగా మారింది. గతంలో తండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అధికారాన్ని అడ్డం పెట్టుకుని ఏకంగా రూ.43,000 కోట్ల ప్రజాధనాన్ని లూటీ చేశారని దేశంలోనే అత్యున్నత దర్యాప్తు సంస్థ సీబీఐ 12చార్జ్‌షీట్లు దాఖలు చేసింది. అప్పుడూ మౌనమే.. ఇప్పుడూ మౌనమే! మద్యం, ఇసుక, మైనింగ్.. ఇలా ఏ రంగం చూసినా వేల కోట్ల దోపిడీకి జగనే మూలవిరాట్. ప్రజలు ఇప్పటికైనా నిలదీసి జగన్ నోరు విప్పేలా చేయాలి. కూటమి ప్రభుత్వం పారదర్శకంగా చేపడుతున్న మెగా డీఎస్సీలో ఎలాంటి లోపాలు లేవని తెలిసినా కేవలం రాజకీయ రచ్చ కోసమే జగన్ అసత్యాలు ప్రచారం చేస్తున్నారు. ఢిల్లీ వెళ్లినప్పుడేమో ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షాతో సంబంధాలు ఉన్నాయంటూ ప్రచారం చేసుకుని, రాష్ట్రానికి రాగానే మీసాలు తిప్పుతూ నటన మొదలుపెడతారు. కానీ ఇప్పుడు జగన్ తన అసలు రంగు బయటపెట్టారు. చంద్రబాబు నేతృత్వంలోని ఎన్డీయే కూటమిపై దుష్ప్రచారం చేస్తూ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే నేతృత్వంలోని 'ఇండియా' కూటమి పంచన చేరేందుకు పాకులాడుతున్నారు. ముఖ్యమంత్రిగా ఉన్న ఐదేళ్ల కాలంలో కమ్యూనిస్టులను కనీసం కన్నెత్తి చూడని జగన్.. అధికారం కోల్పోయిన ఈ రెండున్నరేళ్లలో ఏనాడూ పట్టించుకోని వ్యక్తి.. ఇప్పుడు హఠాత్తుగా కమ్యూనిస్టు నేతలను పిలిపించుకుని మాట్లాడటం దేనికి సంకేతం? 'ఇండియా'కూటమిలో ఉన్న పార్టీలను ప్రసన్నం చేసుకుని, ఆ కూటమిలో చేరేందుకే ఈ నాటకాలు. ఎన్డీయే కూటమిపై ఎంత దుమ్మైనా పోసేందుకు, రాహుల్ గాంధీతో భుజాలు రాసుకుని తిరిగేందుకు జగన్ సిద్ధపడుతున్నారు. రాజకీయంగా ఎలాంటి స్థిరత్వం, సిద్ధాంతాలు లేని ఒక చపలచిత్తుడు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి.ఇప్పటికైనా ఈ రాజకీయ వేషాలు మానుకుని,ఐదేళ్లపాలనలో సాగించిన అవినీతి దందాలపై ప్రజలకు సమాధానం చెప్పాలని వర్ల అన్నారు.

## జగన్ మౌనం చేసిన పాపాలకు పూర్ణాంగీకారం

జగన్ మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో సాగించిన అరాచకాలు, రాజ్యాంగ వ్యవస్థల ధ్వంసం, వేల కోట్ల ప్రజాధనం దోపిడీల గుట్టు నేడు ఒక్కొక్కటిగా బయటకు వస్తోంది. ఆయన చుట్టూ ఉండి దందాలు నడిపించిన కీలక సూత్రధారులు, పాత్రధారులు ఒక్కొక్కరుగా చట్టం ముందు దోషులుగా నిలబడి కటకటాల పాలవుతున్నారు. ఇంత జరుగుతున్నా నాటి ముఖ్యమంత్రిగా ఉన్న జగన్ ఎందుకు నోరుమెదపడం లేదని రాష్ట్ర ప్రజలంతా నిలదీస్తున్నారు. సాధారణంగా మౌనాన్ని అర్ధాంగీకారం అంటారు. కానీ జగన్‌మోహన్‌రెడ్డి పాటిస్తున్న మౌనం.. చేసిన తప్పులకు, సాగించిన అవినీతికి అది 'పూర్ణాంగీకారం'. సమాధానం చెప్పే ధైర్యం లేక, నిజాలు మాట్లాడే గొంతుక లేకనే జగన్ ముఖం చాటేస్తున్నారు. గతంలో నమోదైన 12 సీబీఐ చార్జ్‌షీట్లలో న్యాయవిచారణ వేగవంతమైతే జగన్ మోహన్‌రెడ్డి బయట ప్రపంచంలో తిరిగే అవకాశమే లేదు. ఆయన వెళ్లేది చంచల్‌గూడ జైలా, రాజమండ్రి సెంట్రల్ జైలా లేక ఢిల్లీ తీహార్ జైలా అన్నది పక్కన పెడితే.. ఆయన జైలుకు వెళ్లడం మాత్రం నూటికి నూరు శాతం ఖాయం. కేసుల విచారణనుంచి తప్పించుకోవడానికి, జైలుకు వెళ్లకుండా బయట ఉండటం కోసమే జగన్ ఇప్పుడు కొత్త రూపం ఎత్తుతున్నారు. నిన్నటిదాకా ఢిల్లీ పెద్దల చుట్టూతిరిగిన వ్యక్తి, ఇప్పుడు హఠాత్తుగా రాహుల్ గాంధీ నేతృత్వంలోని 'ఇండియా' కూటమిలోకి అడుగుపెట్టేందుకు కాళ్లబేరానికి వెళుతున్నారు. ఏ మొహం పెట్టుకుని రాహుల్ గాంధీ టీమ్‌తో నడుస్తానని చెబుతున్నారు? ఎలాంటి రాజకీయ సిద్ధాంతాలు లేకుండా, కేవలం తనపై ఉన్న నేరాల నుంచి తప్పించుకోవడానికే జగన్ ఈ రాజకీయ వేషాలు వేస్తున్నారు. ఎన్ని వేషాలు మార్చినా ప్రజలు నమ్మే పరిస్థితి లేదు.. ఇప్పటికైనా జగన్ మోహన్‌రెడ్డి తన మౌనాన్నివీడి ప్రజలకు జవాబు చెప్పాల్సిందేనని వర్ల రామయ్య స్పష్టం చేశారు.

## టీచర్లకు అండగా కూటమి ప్రభుత్వం..

# రౌడీ షీటర్లకు అండగా జగన్

- పారదర్శక డీఎస్సీపై వైసీపీ కుట్రపూరిత దుష్ప్రచారం
- స్పోర్ట్స్ కోటా నియామకాలపై నిరాధార ఆరోపణలు
- ఎంపికైన 372 క్రీడాకారుల్లో 252 మంది క్రీడా సర్టిఫికెట్లు వైఎస్సార్, జగన్ హయాంలో ఇచ్చినవే
- వారి హయాంలోనే ఫేక్ సర్టిఫికెట్లు ఇచ్చారని ఒప్పుకుంటున్నారా?
- వైసీపీ పాలనలో గ్రూప్-1 అక్రమాలను తేల్చిన సిట్ రిపోర్ట్
- దానిపై జగన్ ఎందుకు నోరు మెదపడం లేదు?
- వివేకా హత్య కేసులో రూ.40 కోట్ల సుపారీ నల్లధనంపై ఈడీ విచారణ జగన్ ఇంటి తలుపు తడుతుందనే వణుకు మొదలైంది
- అందుకే ప్రజల దృష్టి మళ్లించేందుకు డీఎస్సీపై కృత్రిమ వివాదాలు
- టీడీపీ అధికార ప్రతినిధి అప్పసాని రాజేష్ మండిపాటు

అమరావతి (చైతన్యరథం): కొంత కాలంగా వైఎస్సార్సీపీ నాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ఆ పార్టీ నాయకులు, వారి సొంత మీడియా, సోషల్ మీడియా విభాగం ఉద్దేశపూర్వకంగా తప్పుడు ప్రచారాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నాయని టీడీపీ అధికార ప్రతినిధి అప్పసాని రాజేష్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. దాదాపు ఏడాది క్రితం ఎంతో పారదర్శకంగా, నిక్కచ్చిగా పూర్తయిన మెగా డీఎస్సీ నియామక ప్రక్రియపై పదే పదే లేనిపోని వివాదాలు సృష్టిస్తూ రచ్చ చేస్తున్నారని తప్పుబట్టారు. ప్రభుత్వపరంగా సంబంధిత ఉన్నతాధికారులు ముందుకువచ్చి, వైసీపీ ముఠా లేవనెత్తిన ప్రతి సందేహానికి ఆధారాలతో సహా వివరణ ఇచ్చినప్పటికీ ఆ పార్టీ తీరు మారలేదు. ఇంకా ఈ విషయాన్ని కావాలనే వివాదాస్పదం చేస్తూ రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని విమర్శించారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నాలుగైదు రోజుల క్రితం విజయవాడ శాప్ కార్యాలయం వద్ద చోటుచేసుకున్న ఘటనలు రాష్ట్ర ప్రజలందరినీ నివ్వెరపరిచాయన్నారు. వైఎస్సార్సీపీ కార్యకర్తల ముసుగులో రాష్ట్రవ్యాప్తంగా రౌడీషీటర్లు, సంఘ విద్రోహ శక్తులను రప్పించి, స్పోర్ట్స్ కోటా ద్వారా అర్హత సాధించి ఉద్యోగాలు పొందిన ఉపాధ్యాయులపై భౌతిక దాడులకు పాల్పడ్డారు. సెప్టెంబర్ 5న రాష్ట్రవ్యాప్తంగా సమాజం మొత్తం ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుని గురువులను సత్కరించుకుంటే, అదే సెప్టెంబర్ నెలలో జగన్మోహన్ రెడ్డి రౌడీ మూకలు ఉపాధ్యాయులను బూతులు తిడుతూ, భౌతిక దాడులు చేస్తూ, వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ప్రవర్తించాయి. భావితరాలను తీర్చిదిద్దే గురువుల పట్ల ఇంతటి వికృత ధోరణి ప్రదర్శించడం వైఎస్సార్సీపీ అరాచక పాలన మనస్తత్వానికి నిదర్శనమని రాజేష్ విమర్శించారు.

### గ్రూప్-1 కుంభకోణంపై ఎందుకు నోరు మెదపరు?

పారదర్శకంగా జరిగిన డీఎస్సీ ప్రక్రియపై రాద్ధాంతం చేస్తున్న జగన్ అండ్ కో... గత ప్రభుత్వ హయాంలో జరిగిన ఏపీపీఎస్సీ గ్రూప్-1 నియామకాల అక్రమాలపై ఎందుకు నోరు మెదపడం లేదు? ఆ నియామకాల్లో జరిగిన అవకతవకలపై హైకోర్టు ఆదేశాల మేరకు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) విచారణ జరిపి నివేదిక సమర్పించింది. ఆ నివేదిక ఆధారంగా, అలా నియామకాలు పొందిన 165 మంది గ్రూప్-1 అధికారులను అప్రధాన్య పోస్టుల్లో (నాన్-ఫోకల్ పోస్టులు) ఉంచాలని హైకోర్టే స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. తమ కెరీర్‌లోనే తీవ్రమైన ఎదురుదెబ్బ తగిలి వారు దాదాపు డిమోషన్ స్థాయికి చేరినా... దీనిపై జగన్మోహన్ రెడ్డి గానీ, నాడు చక్రం తిప్పిన మంత్రులు గానీ, వారి తొత్తు మీడియా గానీ కనీసం ఒక్క మాటనైనా మాట్లాడారా? వివరణ ఇచ్చే ధైర్యం ఉందా? నిజంగా నిరుద్యోగుల పట్ల చిత్తశుద్ధి ఉంటే, తమ హయాంలో జరిగిన ఈ ఘోర గ్రూప్-1 కుంభకోణంపై జగన్ సమాధానం చెప్పాలి. కానీ అక్కడ జరిగిన వాస్తవాలు మాట్లాడకుండా, ఇప్పుడు నిష్పక్షపాతంగా, న్యాయబద్ధంగా క్రీడా కోటాలో ఉద్యోగాలు సాధించుకున్న టీచర్లను రోడ్లమీద వేధించడం, దాడులు చేయడం తీవ్రంగా ఖండించదగిన విషయం. ఇలాంటి దిగజారుడు రాజకీయాలను, రౌడీయిజాన్ని కూటమి ప్రభుత్వం ఉపేక్షించబోదు. ప్రజలు కూడా వైఎస్సార్సీపీ చేస్తున్న ఈ అసత్య ప్రచారాలను, డ్రామాలను గమనిస్తున్నారు. వారికి తగిన సమయంలో బుద్ధి చెప్పడం ఖాయమని రాజేష్ స్పష్టం చేశారు.

### అవి జగన్ హయాంలో ఇచ్చిన స్పోర్ట్స్ సర్టిఫికెట్లే

డీఎస్సీ స్పోర్ట్స్ కోటా నియామకాలపై పచ్చి అబద్ధాలతో రచ్చ చేస్తున్న జగన్మోహన్ రెడ్డి అండ్ కో అసలు వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలి. ఈ నియామకాల్లోని గణాంకాలు పరిశీలిస్తే వైఎస్సార్సీపీ ద్వంద్వ నీతి, కపట నాటకం స్పష్టంగా బయటపడుతున్నాయని రాజేష్ ధ్వజమెత్తారు. స్పోర్ట్స్ కోటా కింద మొత్తం 372 మంది క్రీడాకారులు ఉపాధ్యాయులుగా ఎంపికైతే, అందులో ఏకంగా 252 మందికి గతంలో డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో గానీ, లేదా వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో గానీ క్రీడా ప్రావీణ్య ధ్రువీకరణ పత్రాలు జారీ అయ్యాయి. ఇప్పుడు ఆ సర్టిఫికెట్ల ఆధారంగా మెరిట్ ప్రకారం ఉద్యోగాలు పొందిన గురువులను అవమానిస్తున్న జగన్మోహన్ రెడ్డి... తమ తండ్రి హయాంలో, తన పాలనలో ఇచ్చిన ఆ సర్టిఫికెట్లన్నీ నకిలీవని బహిరంగంగా ప్రకటించే ధైర్యం ఉందా? అర్హత సాధించిన క్రీడాకారుల గౌరవాన్ని నడిరోడ్డుపై దిగజారుస్తున్నందుకు ముందుగా జగన్ ప్రజలకు, నిరుద్యోగులకు సమాధానం చెప్పాలి. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో ఆర్కే రోజా క్రీడా శాఖ మంత్రిగా, బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి శాప్ చైర్మన్‌గా ఉన్నప్పుడు సాఫ్ట్‌బాల్ క్రీడలో జాతీయ స్థాయికి ఎంపికయ్యారని 25 మంది క్రీడాకారులకు ఒక్కొక్కరికి మూడు లక్షల రూపాయల చొప్పున ప్రభుత్వ ప్రోత్సాహకాలు అందజేశారు. నాడు వైఎస్సార్సీపీ ప్రభుత్వమే సత్కరించి నగదు ప్రోత్సాహకాలు ఇచ్చిన ఆ 25 మందిలో 15 మంది నేడు ప్రతిభ ఆధారంగా ఉపాధ్యాయ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. మీ ప్రభుత్వమే గుర్తించి నజరానాలు ఇచ్చిన క్రీడాకారులు ఉద్యోగాలు సాధిస్తే... ఇప్పుడు వారిని ఫేక్ అంటారా? ఇంతకంటే దిగజారుడుతనం, సిగ్గుమాలిన రాజకీయం మరొకటి ఉంటుందా? సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషించే, రేపటి పౌరులను తీర్చిదిద్దే గురువులపై భౌతిక దాడులు చేయించడం, రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్యలు సృష్టించే స్థాయికి జగన్ ఎందుకు తెగబడుతున్నారో ప్రజలందరికీ అర్థమవుతోంది. జగన్‌ను చుట్టుముడుతున్న పాత కేసుల విచారణల భయం, ఎన్నికల ఓటమితో పార్టీలో ముంచుకొస్తున్న అంతర్గత సంక్షోభం, వీటన్నిటి నుంచి దృష్టి మళ్లించడంతో పాటు కూటమి ప్రభుత్వ హయాంలో రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడులను అడ్డుకుని, ఆంధ్రప్రదేశ్ బ్రాండింగ్‌ను ఎలాగైనా దెబ్బతీయాలనే దుష్ట పన్నాగంతోనే జగన్ ఈ వికృత క్రీడకు తెరలేపారు. తన స్వార్థ రాజకీయాల కోసం ఉపాధ్యాయుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తూ, రౌడీ మూకలతో దాడులు చేయిస్తున్న జగన్మోహన్ రెడ్డి వైఖరిని రాష్ట్ర ప్రజలు తీవ్రంగా అసహ్యించుకుంటున్నారు. వైఎస్సార్సీపీ



చేస్తున్న ఈ నీచ రాజకీయాలను కూటమి ప్రభుత్వం చూస్తూ ఊరుకోదు.. చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటుందని రాజేష్ చెప్పారు.

### ప్రజల దృష్టి మళ్లించేందుకే..

ఎంతో పారదర్శకంగా పూర్తయిన మెగా డీఎస్సీ నియామక ప్రక్రియపై జగన్మోహన్ రెడ్డి ఉద్దేశపూర్వకంగా విషం చిమ్ముతున్నారు. తన చుట్టూ బిగుస్తున్న నేర విచారణలు, వేల కోట్ల అవినీతి కుంభకోణాలు, పార్టీలో ముంచుకొస్తున్న రాజకీయ సంక్షోభం నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే జగన్ అండ్ కో ఈ కృత్రిమ ఉద్యమాలను సృష్టిస్తూ రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్యలను ప్రేరేపిస్తున్నారని రాజేష్ మండిపడ్డారు. 2019 మార్చి 15న జగన్ సొంత చిన్నాన్న వైఎస్ వివేకానంద రెడ్డి హత్యకు గురైతే, ఆనాడు సాక్షి పత్రికలో గుండెపోటు కథనాలు రాయిస్తూ కేసును ఎలా తారుమారు చేయాలని చూశారో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు. అధికారంలోకి వచ్చిన తర్వాత దర్యాప్తును నీరుగార్చే ప్రయత్నం చేయడంతో, సాక్షాత్తు వివేకా కుమార్తె డాక్టర్ సునీత హైకోర్టు, సుప్రీంకోర్టులను ఆశ్రయించి సీబీఐ విచారణ తెచ్చుకోవాల్సి వచ్చింది. ఆ విచారణను కూడా అడ్డుకోవాలని చూడటంతో కేసు ఇతర రాష్ట్రానికి బదిలీ అయింది. విచారణ నీ వరకు, నీ భార్య వరకు వస్తుందనే భయంతోనే అడ్డుకుంటున్నావా.. అని డాక్టర్ సునీత స్వయంగా జగన్‌ను నిలదీశారు. వివేకాను హత్య చేసేందుకు రూ. 40 కోట్ల సుపారీ ఆఫర్ చేశారని, అందులో రూ. 1 కోటి అడ్వాన్స్ ఇవ్వగా రూ. 72 లక్షలను సీబీఐ రికవరీ చేసిందని నిందితుడు దస్తగిరి ఇచ్చిన 164 సీఆర్పీసీ వాంగ్మూలంలో స్పష్టంగా పేర్కొన్నారు. ఇంతటి భారీ నల్లధనం ప్రమేయం ఉన్న వ్యవహారంలో ఇప్పుడు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ రంగంలోకి దిగింది. రూ. 40 కోట్ల సుపారీ ఇచ్చే స్తోమత ఎవరిది? అంత డబ్బు వెచ్చించి హత్య చేయించాల్సిన అవసరం ఎవరికి ఉంది..అనే మూలాలను తేల్చేందుకు దస్తగిరి, సునీల్ యాదవ్, ఉమా శంకర్, గంగిరెడ్డిలను ఈడీ విచారిస్తోంది. ఈ విచారణ రేపో మాపో తన ఇంటి తలుపు తడుతుందనే అభద్రతాభావం, తీవ్రమైన భయంతోనే ఈడీ అంశంపై చర్చ జరగకుండా జగన్ డీఎస్సీ వివాదాన్ని రాజేస్తున్నారు. వైఎస్సార్సీపీ హయాంలో జరిగిన వేలాది కోట్ల లిక్కర్ కుంభకోణంపై సిట్ విచారణ ముమ్మరంగా సాగుతోంది. ఈ కేసులో నిందితుడిగా ఉన్న నాటి ఓఎస్డీ సత్యప్రసాద్ ఇటీవల హైకోర్టులో అప్రూవర్‌గా మారుతానని అంగీకరిస్తూ ఇచ్చిన వాంగ్మూలం సంచలనం సృష్టించింది. లిక్కర్ దోపిడీలో ఏకంగా రూ. 3,200కోట్లు నేరుగా జగన్మోహన్ రెడ్డికే చేరాయని సత్యప్రసాద్ వెల్లడించారు. ఐదేళ్లపాటు ముఖ్యమంత్రిగా ఉంటూ దోపిడీ లిక్కర్ పాలసీని నడిపించిన అసలు సూత్రధారి ఎవరో ఈ వాంగ్మూలంతో తేలిపోయింది. దీనికి సమాధానం చెప్పే నైతికత లేకే పక్కదారి పట్టించే ఎత్తుగడలు వేస్తున్నారు. మరోవైపు వైఎస్సార్సీపీ నుంచి సీనియర్ నాయకులు, కీలక నేతలంతా వరుసగా నిష్క్రమిస్తుండటంతో క్యాడర్ కుదేలవుతోంది. తాము ఇంకా బలంగా ఉన్నామని భ్రమ కల్పించేందుకు, పార్టీ శ్రేణుల్లో నైతిక స్థైర్యం నింపేందుకే ఇలాంటి డ్రామాలకు తెరలేపారు. వ్యక్తిగతంగా కేసులు ముంచుకొచ్చినా, పార్టీ సంక్షోభంలో పడినా... వెంటనే ప్రజల దృష్టి మళ్లించడానికి రాష్ట్రాన్ని బలిపీఠం ఎక్కించడం, శాంతిభద్రతలకు విఘాతం కలిగించడం జగన్మోహన్ రెడ్డికి అలవాటుగా మారింది. అందులో భాగంగానే రౌడీషీటర్లను వెంటేసుకుని ఉపాధ్యాయులపైకి ఉసిగొల్పుతున్నారు. ఇలాంటి కుటిల రాజకీయాలను, అసత్య ప్రచారాలను ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. త్వరలోనే తప్పుడు ప్రచారాలకు, అరాచకాలకు చట్టపరంగా పూర్తి ముగింపు లభిస్తుందని రాజేష్ విశ్వాసం వ్యక్తం చేశారు.

### ప్యాలెస్‌లలో జగన్ సేదతీరుతూ.. పేదల బిడ్డలను జైళ్లపాలు చేస్తారా?

రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పడిన నెల రోజులకే ఢిల్లీ వెళ్లి, నేషనల్ మీడియా ముందు అసత్య ప్రచారాలు చేస్తూ ప్రజా తీర్పుతో ఎన్నికైన ప్రభుత్వాన్ని రద్దు చేసి రాష్ట్రపతి పాలన పెట్టాలి అని డిమాండ్ చేసిన వికృత మనస్తత్వం జగన్మోహన్ రెడ్డిది. అలాంటి వ్యక్తి నేడు రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లలో పరుగులు తీస్తుంటే చూసి ఓర్వలేకపోతున్నారు. లక్షల కోట్ల పారిశ్రామిక పెట్టుబడులను ఆకర్షిస్తూ, యువతకు భారీగా ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న కూటమి ప్రభుత్వ బ్రాండింగ్‌ను ఎలాగైనా దెబ్బతీయాలనే దురుద్దేశంతో జగన్ తీవ్ర నేరపూరిత కుట్రలకు పాల్పడుతున్నారు. రాష్ట్ర పారిశ్రామిక పురోగతికి ఊతమిచ్చేలా రాబోయే నవంబర్ 12, 13 తేదీల్లో విశాఖపట్నంలో ప్రతిష్ఠాత్మక సీఐఐ సదస్సు జరగబోతోంది. ఈ సదస్సు నిర్వహణకు ముందే రాష్ట్రంలో ఏదో ఒక రూపంలో శాంతిభద్రతల సమస్యలు సృష్టించి, పెట్టుబడిదారుల్లో భయాందోళనలు నింపాలన్నదే జగన్మోహన్ రెడ్డి నేరపూరిత అజెండా. అందులో భాగంగానే లేని సమస్యలను ఉన్నట్టుగా చిత్రీకరిస్తూ కృత్రిమ వివాదాలను రాజేస్తున్నారు. వైఎస్సార్సీపీని అభిమానించే యువతకు, ఆ పార్టీ శ్రేణులకు సూటిగా కొన్ని వాస్తవాలు చెప్పదలుచుకున్నా. జగన్మోహన్ రెడ్డి 37 అడుగుల ఐరన్ ఫెన్సింగ్ ఉన్న ప్యాలెస్‌లో భద్రంగా సేదతీరుతున్నారు. జెడ్ ప్లస్ కేటగిరీ రక్షణ వలయంలో తిరుగుతూ, ఊరికొక ప్యాలెస్‌లో అత్యంత విలాసవంతమైన జీవితాన్ని గడుపుతున్నారు. తన సొంత కుమార్తెలను విదేశాల్లోని ప్రతిష్ఠాత్మక యూనివర్సిటీల్లో చదివించుకుని, వారి భవిష్యత్తును, కెరీర్‌ను అద్భుతంగా తీర్చిదిద్దుకుంటున్నారు. కానీ రాష్ట్రంలోని అమాయక పేద యువతను, కార్యకర్తల బిడ్డలను మాత్రం రోడ్లమీదకు రప్పించి, దాడులు చేయించి, కేసులు, జైళ్లపాలు చేస్తూ వారి ఉజ్వల భవిష్యత్తును బలిపీఠం ఎక్కిస్తున్నారు. యువత ఇంకా జగన్ కుట్రలను గుర్తించకుండా మోసపోతారా? గత రెండు సంవత్సరాల కాలంలో కూటమి ప్రభుత్వం యువత ఉపాధి కోసం చేపట్టిన విప్లవాత్మక చర్యలు కళ్లముందే కనిపిస్తున్నాయి. అత్యంత పారదర్శకంగా 16వేలకు పైగా ఉపాధ్యాయ (డీఎస్సీ) నియామక ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసింది. 5,947 పోలీస్ కానిస్టేబుల్ నియామకాలను కొలిక్కి తెచ్చింది. మరో 10 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాల నియామక ప్రక్రియలను వేగవంతం చేసింది. ప్రైవేట్ రంగంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా సుమారు రూ. 23 లక్షల కోట్ల పారిశ్రామిక పెట్టుబడుల ఒప్పందాలను ఖరారు చేసింది. స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు (ఎస్ఐపీబీ), కేబినెట్ సమావేశాల ద్వారా వేగంగా అనుమతులు మంజూరు చేస్తూ స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ఆంధ్రప్రదేశ్ దేశానికే రోల్ మోడల్‌గా నిలిచింది. ఒకవైపు రాష్ట్ర భవిష్యత్తు కోసం ప్రభుత్వం ఇంత నిబద్ధతతో పనిచేస్తుంటే, మరోవైపు జగన్మోహన్ రెడ్డి లాంటి స్వార్థపరులు తమ రాజకీయ మనుగడ కోసం సమాజంలో విషం చిమ్ముతున్నారు. యువత ఇప్పటికైనా కళ్లు తెరిచి జగన్ ఉన్మాద రాజకీయాలకు పావులుగా మారవద్దని, మీ భవిష్యత్తును రోడ్లపాలు చేసుకోవద్దని రాజేష్ విజ్ఞప్తి చేశారు.

# పేదలకు తోడుగా చంద్రన్న


## - వరుసగా రెండో ఏడాదీ ట్రూడౌన్ అమలు -

కరెంట్ అనాలిసిస్

ఎన్.నీలంనాయుడు అనలిస్ట్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్

- **రెండేళ్లలో రూ.1,570 కోట్ల ట్రూడౌన్ ఛార్జీలు భరించిన ప్రభుత్వం**
- **ఎల్ నినో ప్రభావంలోనూ నిరాటంకంగా విద్యుత్**
- **రాష్ట్రానికి వరంగా మారిన గ్రీన్ ఎనర్జీ పెట్టుబడులు**

విద్యుత్ రంగంలో సమగ్ర సంస్కరణలకు శ్రీకారం చుట్టి నాణ్యమైన విద్యుత్ సరఫరా, ఆర్థిక సుస్థిరత, గ్రీన్ ఎనర్జీ విస్తరణ అనే మూడు ప్రధాన లక్ష్యాల సాధనగా చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పని చేస్తోంది. జగన్ రెడ్డి పాలనలో విధ్వంసమైన విద్యుత్ ఉత్పత్తి, విద్యుత్ సరఫరా, విద్యుత్ పంపిణీ వ్యవస్థలను గాడిలో పెడుతూ సామాన్యులకు 24 గంటలూ నిరాటంకంగా విద్యుత్ అందించి సామాన్యుల పక్షాన నిలుస్తోంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం విద్యుత్ ఛార్జీలను ఒక్క రూపాయి కూడా పెంచకుండా రెండో ఏడాది కూడా ట్రూడౌన్‌ను విజయవంతంగా అమలు చేస్తూ 1.30 కోట్ల కుటుంబాలకు ఆసరాగా నిలుస్తోంది. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత 2024-25లో రూ.924 కోట్లు ట్రూడౌన్ చేసింది. ఈ మొత్తాన్ని 2025 నవంబరు నుంచి ఈ ఏడాది అక్టోబరు వరకు ప్రతినెలా బిల్లులో సర్దుబాటు చేస్తోంది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ.940.07 కోట్లు ట్రూడౌన్ చేసేలా డిస్కంలు ఏపీఈఆర్‌సీకి పిటిషన్‌లు దాఖలు చేశాయి.




వాటిని పరిశీలించి అనుమతించిన ఖర్చులు పోను రూ.629.35 కోట్లు ట్రూడౌన్ కింద వినియోగదారులకు సర్దుబాటు చేసేందుకు కమిషన్ అనుమతించింది. ఈ రెండేళ్లలో సుమారు రూ.1,570 కోట్లు వరకు ట్రూడౌన్ ఛార్జీలను ప్రభుత్వమే భరించడం పేదల సంక్షేమం పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం.

### చరిత్రలో తొలిసారిగా ట్రూడౌన్ అమలు

రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులున్నా ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం కరెంట్ ఛార్జీలు పెంచకుండా ప్రభుత్వం ముందుకెళ్తోంది. దేశ చరిత్రలో తొలిసారిగా ట్రూడౌన్ చేపట్టింది. Fuel and Power Purchase Cost Adjustment (FPPCA) ప్రక్రియ ద్వారా యూనిట్‌పై 13 పైసలు మేరకు ప్రభుత్వం తగ్గించింది. ఈ రెండేళ్లలో రూ.20,288 కోట్ల విద్యుత్ బిల్లులతో పాటు రూ.32వేల కోట్ల విద్యుత్ సబ్సిడీలను ప్రభుత్వమే భరించింది. ఆక్వా రైతులకు యూనిట్ విద్యుత్ రూ.1.50కే ఇచ్చి ఏడాదికి రూ.1,150 కోట్లు అదనపు భారాన్ని ప్రభుత్వమే భరిస్తోంది. వాణిజ్య కేటగిరీ వినియోగదారులకు యూనిట్ ధరను రూ.12.25 నుంచి రూ.9.95కు తగ్గించి వ్యాపారస్తులకు అండగా నిలుస్తోంది. కుటీర పరిశ్రమలకు లోడ్ పరిమితిని 10 హెచ్‌పీ నుంచి 20 హెచ్‌పీకి పెంచి పరిశ్రమలను ప్రోత్సహిస్తోంది. చేనేత కార్మికులకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించి వెనుకబడిన చేనేత రంగానికి ఊతం అందిస్తోంది. ఎస్సీ, ఎస్టీ కుటుంబాలు, సెలూన్ షాపులకు ఉచిత విద్యుత్ అందించి పేదలపక్షాన నిలుస్తోంది. 22 లక్షల మంది రైతులకు పగటిపూట 9 గంటల ఉచిత విద్యుత్‌ను నిరాటంకంగా అందించి సాగులో వారికి తోడుగా నిలుస్తున్నారు.

### విద్యుత్ కొనుగోలు తగ్గింపు:

జగన్మోహన్ రెడ్డి అధికారంలో రూ.5.42 ఉన్న యూనిట్ విద్యుత్ ధర.. నేడు రూ.4.90 వరకు తగ్గింది. అంటే యూనిట్‌కు 52 పైసలు తగ్గించింది. 2029 నాటికి యూనిట్‌ని రూ.1.19 తగ్గించే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తోంది. 44,576 సర్క్యూట్ కిలోమీటర్ల మేర Transmission, Distribution నెట్‌వర్క్ విస్తరణ చేపట్టి విద్యుత్ రంగాన్ని బలోపేతం చేసింది. అలాగే రూ.6వేల కోట్లతో 200 సబ్ స్టేషన్లు నిర్మించింది.

### ఎల్ నినోలోనూ ముందుచూపు

సూపర్ ఎల్ నినో ప్రభావంతో రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ భారీగా పెరిగింది. గత ఏడాదితో పోల్చితే 25శాతం వరకు విద్యుత్ డిమాండ్ పెరిగింది. ప్రతిఏటా ఈ నెలలో సుమారు 210 మిలియన్ యూనిట్లు విద్యుత్ వాడకం ఉంటే.. ఈ ఏడాది మాత్రం సుమారు 296 మిలియన్ యూనిట్ల వరకు చేరుకుం టుంది. ఇంతటి క్లిష్ట పరిస్థితుల్లో కూడా సామాన్య ప్రజలకు కూటమి ప్రభుత్వం నాణ్యమైన విద్యుత్ అందిస్తోందంటే కారణం చంద్రబాబు ముందుచూపే. ఒకవైపు పరిశ్రమల అవసరాలను తీరుస్తూనే... మరోవైపు సామాన్య ప్రజలకు నిరాటంకంగా విద్యుత్ అందిస్తోంది. విద్యుత్ డిమాండ్ మేరకు రోజుకు 10 మిలియన్ యూనిట్ల వరకు విద్యుత్ కొనుగోలు చేసి నెలకు రూ.240 కోట్లు వరకు అదనంగా ప్రభుత్వం భరిస్తోంది. థర్మల్ విద్యుత్ తయారీకి కావాల్సిన బొగ్గు నిల్వలను పెంచుతూ విద్యుత్ ఉత్పత్తి పెంచుకుంది. ఇదే సమయంలో సోలార్, విండ్, గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా, పంప్డ్ స్టోరేజ్ వంటి పునరుత్పాదక రంగాలపై దృష్టిపెడుతూ ఈ రంగంలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు, 6.5 లక్షల ఉద్యోగాలే లక్ష్య సాధనగా ప్రభుత్వం పనిచేస్తోంది. ఈ రెండేళ్లలో 4.46 గిగావాట్ల పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంతో పాటు రూ.6లక్షల కోట్లు పెట్టుబడులు సాధించడంలో చంద్రబాబునాయుడు విజన్, లోకేష్ కృషి ఎంతో ఉంది.

### జగన్ రెడ్డి విధ్వంసంతో విద్యుత్ నష్టాలు

జగన్ రెడ్డి ఆర్థిక విధ్వంసంతో 2019-24 మధ్య అనేక రంగాలతో పాటు విద్యుత్ రంగం తీవ్రంగా నష్టపోయింది. విద్యుత్ సంస్థల అప్పులు, టారిఫ్ భారంతో సుమారు రూ. 1,29,503 కోట్ల నష్టం జరిగింది. విద్యుత్ సంస్థలపై రూ. 49,596 కోట్ల అప్పులు తెచ్చారు. పాలనాపరమైన కారణాలతో రూ. 47,741 కోట్లు నష్టం చేకూరింది. జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో విద్యుత్ రంగంలో అప్పులు 79శాతం పెరిగాయి. జగన్ ప్రభుత్వం ఐదేళ్ల పరిపాలన కాలంలో 9సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి వినియోగదారులపై రూ.32,166 కోట్లు భారం వేసింది. టారిఫ్ ద్వారా రూ.16,699 కోట్లు, ట్రూఅప్ ద్వారా రూ.5,886 కోట్లు, ఇంధన చార్జీలుగా రూ.3,977 కోట్లు, ఎలక్ట్రిసిటీ డ్యూటీ పేరిట రూ.5,607 కోట్ల మేర గత ప్రభుత్వం వసూలు చేసింది. మైలవరం సోలార్ ప్లాంట్‌ను ధ్వంసం చేసి చట్టవిరుద్ధంగా పీపీఏలను రద్దు చేయడంతో 7వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కోల్పోయాము. రివర్స్ టెండరింగ్ పేరుతో పోలవరం జల విద్యుత్ కేంద్రం పూర్తి చేయకపోవడంతో నిర్లక్ష్యం వహించడంతో రూ.4,737 కోట్లు నష్టం జరిగింది.

# ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి మహోత్సవాలు

## ఆర్జిత సేవా టికెట్లు విడుదల

విజయవాడ (చైతన్యరథం): ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి మహోత్సవాలకు సంబంధించి ప్రత్యక్ష, పరోక్ష ఆర్జిత సేవల టికెట్లను శుక్రవారం లాంఛనంగా విడుదల చేశారు. అక్టోబరు 11 నుంచి 20 వరకు జరగనున్న ఈ ఉత్సవాల టికెట్లను దేవస్థానం చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఈవో వీకే శీనా నాయక్, స్థానాచార్యులతో కలిసి ఆవిష్కరించారు. దేవస్థానం నూతన పూజా మంటపంలో శాస్త్రోక్తంగా నిర్వహించనున్న ప్రత్యేక ఖడ్గమాలార్చన, ప్రత్యేక కుంకుమార్చన, చండీయాగం, శ్రీచక్రనవావరణార్చన సేవలను భక్తులు ఇంటి వద్ద నుంచే పరోక్షంగా వీక్షించవచ్చు. పూజా సమయంలో భక్తుల పేర్లు, గోత్రాలను అమ్మవారి సన్నిధిలో అర్చకులు చదువుతారు. భక్తులు లైవ్ లింక్ ద్వారా ఈ పూజలను తిలకించవచ్చు. సేవా టికెట్లను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ దేవాదాయ శాఖ అధికారిక పోర్టల్ https://tms.ap.gov.in ద్వారా లేదా ప్రభుత్వ 'మనమిత్ర' అధికారిక వాట్సాప్ గవర్నెన్స్ నంబర్ 9552300009 ద్వారా ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవచ్చని ఈవో శీనా నాయక్ తెలిపారు.

ఒక రోజు పూజా టికెట్ రుసుము రూ.1,500 కాగా పది రోజుల ప్యాకేజీ రుసుము రూ.11,116గా నిర్ణయించారు. ఉత్సవాలు ముగిసిన తర్వాత భక్తుల చిరునామాకు తపాలా ద్వారా అమ్మవారి శేష వస్త్రం, రవిక ముక్క, శ్రీచక్ర పీఠం, ల్యామినేషన్ ఫొటో, కుంకుమ భరిణ, రక్షా



కంకణాలను పంపిస్తారు. పరోక్ష సేవా టికెట్లు కొనుగోలు చేసిన భక్తులకు నేరుగా దేవస్థానంలో పూజల్లో పాల్గొనేందుకు గానీ, అమ్మవారి దర్శనానికి గానీ ఎలాంటి అనుమతి ఉండదని, దూర ప్రాంతాల నుంచి రాలేని భక్తులు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని దేవస్థానం చైర్మన్, ఈవో కోరారు.

# ప్రకృతి సవాళ్లకు ముందే సన్నద్ధం

## చంద్రబాబు నాయకత్వంలో ఎల్ నినోకు చెక్



కరెంట్ అనాలిసిస్
తెలుసుకుందాం | విశ్లేషిద్దాం | సిద్ధమవుదాం
బి.నిర్మలాజ్యోతి, అనలిస్ట్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్

ప్రకృతి ఎప్పుడు ఎలా స్పందిస్తుందో ముందుగా చెప్పలేం. కానీ ప్రకృతి సవాళ్లు ఎదురయ్యే అవకాశం ఉందని ముందే అంచనా వేసి వాటి ప్రభావాన్ని తగ్గించేందుకు సిద్ధపడటం సమర్థవంతమైన పాలనకు నిదర్శనం. ఇదే ముందుచూపును చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఆచరణలో చూపించింది. ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్న సమయంలోనే నీటి వనరులు, సాగునీటి కాలువలు, చెరువులు, పంటల బీమా, విత్తనాలు, ప్రత్యామ్నాయ సాగు వంటి అంశాలపై ప్రభుత్వం ముందుగానే దృష్టిపెట్టింది. సమస్య వచ్చిన తర్వాత స్పందించడం కాకుండా.. సమస్య రాక ముందే సిద్ధపడటమే కూటమి ప్రభుత్వ విధానం.

**ఎల్‌నినో ప్రభావానికి ముందే అప్రమత్తం..**

సముద్రంలోకి వృథాగా వెళ్లే ప్రతి వర్షపు నీటి బొట్టునూ ఒడిసిపట్టి జలాశయాలు, చెరువులు, కుంటలకు మళ్లించడం, భూగర్భ జలాలను రీచార్జ్ చేయడం చంద్రబాబు దూరదృష్టికి నిదర్శనం. వర్షాలు తక్కువగా ఉండే పరిస్థితిని ముందే అంచనా వేసి కాలువల పూడికతీత, షట్టర్ల మరమ్మతులు, గుర్రపుడెక్క తొలగింపు వంటి పనులను ఖరీఫ్‌కు ముందే చేపట్టేందుకు రూ. 344 కోట్లు కేటాయించడం కూడా ఇదే ముందుచూపులో భాగం. అంటే వర్షం కోసం ఎదురుచూసి తర్వాత చర్యలు తీసుకోవడం కాదు.. వర్షం వచ్చినా, రాకపోయినా రైతుకు నీటి వనరులు అందుబాటులో ఉండేలా ముందస్తు ఏర్పాట్లు చేయడం.

ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఎదురైనా రైతులు నష్టపోకుండా కూటమి ప్రభుత్వం పలు ముందస్తు చర్యలు చేపట్టింది. నీటి లభ్యత, పంటల పరిస్థితిని అంచనా వేసి వ్యవసాయరంగాన్ని అప్రమత్తం చేసింది. తక్కువ వర్షాలు ఉన్న సమయంలో సాగునీటి వనరులను అందుబాటులో ఉంచేందుకు కాలువలు, చెరువుల నిర్వహణకు ప్రాధాన్యత ఇచ్చింది. అవసరమైనచోట ప్రత్యామ్నాయ పంటలు, తక్కువ నీటితో సాగు చేసే డ్రిప్, స్ప్రింక్లర్ వంటి సూక్ష్మ సాగునీటి పద్ధతులను ప్రోత్సహించింది. ఎల్‌నినో వంటి ప్రకృతి విపత్తుల సమయంలో 'రైతన్నా మీకోసం' కార్యక్రమాలతో రైతులకు అవగాహన చేపట్టింది. రైతుకు నీరు, విత్తనం, బీమా అనే మూడు రకాల భద్రత కల్పించేలా ప్రభుత్వం ప్రణాళిక రూపొందించింది. తత్ఫలితంగా తీవ్ర వర్షాభావ పరిస్థితుల్లో కూడా రాష్ట్రం పరిస్థితిని సమర్థంగా ఎదుర్కొంది. వర్షపాతం లోటు ఒక దశలో 55 శాతంగా ఉన్నప్పటికీ అనంతరం కురిసిన విస్తారమైన వర్షాలతో లోటు 34 శాతానికి తగ్గింది. అధికారిక వర్షపాతం గణాంకాల్లో కూడా సెప్టెంబరు 24 నాటికి రాష్ట్రవ్యాప్తంగా లోటు సుమారు 34.8 శాతంగా నమోదైంది. గత రెండు రోజుల వర్షాలతో చెరువులు, కుంటలు, జలాశయాల్లోకి నీరు చేరడం రైతులకు ఊరట కలిగించింది. ప్రకృతి సవాళ్లను ముందే అంచనా వేసి ప్రభుత్వం చేసిన ఏర్పాట్లకు వర్షాలు కూడా అనుకూలంగా మారిన పరిస్థితి ఇది.

**ఎల్‌నినోను ఎదుర్కోవడంలో రైతుకు బీమా రక్షణ**

ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు తగ్గి పంటలకు నష్టం జరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో కూటమి ప్రభుత్వం పంటల బీమాపై ప్రత్యేక దృష్టి పెట్టింది. గతంలో 19.50 లక్షలుగా ఉన్న బీమా దరఖాస్తులు 46లక్షలకు పెరిగి 80శాతం వృద్ధి సాధించగా, రుణేతర రైతుల దరఖాస్తులు 2లక్షల నుంచి 20.35 లక్షలకు పెరిగాయి. వైసీపీ ప్రభుత్వం 'ఉచిత బీమా' అని ప్రచార ఆర్భాటం చేస్తూ, కేంద్ర ప్రభుత్వ PMFBY పథకం నుంచి వైదొలిగింది. దీనివల్ల కేంద్రం అందించే వేల కోట్ల రూపాయల సాయాన్ని ఏపీ రైతులు కోల్పోయారు. పార్లమెంటరీ కమిటీ సైతం జగన్ సర్కార్ వైఫల్యాన్ని ఎత్తిచూపింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ బకాయిలను పరిష్కరించే బాధ్యత తీసుకుని PMFBY ని పునరుద్ధరించడమే కాకుండా... జగన్ ప్రభుత్వం వదిలిన రూ. 2వేల కోట్లకు పైగా బీమా ప్రీమియం భారాన్ని కూడా భరిస్తోంది. ఈ బకాయిల చెల్లింపునకు కేంద్రంతో సంప్రదింపులు జరిపి 2026-27లో రూ. 500 కోట్లు, 2027-28లో రూ. 1,000 కోట్లు, 2028-29లో రూ. 1,500 కోట్లు చెల్లించేలా ప్రణాళిక రూపొందించింది. 2026-27 బడ్జెట్‌లో ఇప్పటికే రూ. 250 కోట్లు కేటాయించి, ఖరీఫ్-2026 బీమా నమోదు సజావుగా జరిగేందుకు అవసరమైన ప్రీమియం మొత్తాన్ని ఎస్క్రో ఖాతాలో విడుదల చేసింది. వరి పంటకు ఎకరాకు గరిష్ఠంగా రూ. 40వేల వరకు పరిహారం వచ్చేలా రూ. 13,983 కోట్ల బీమా రక్షణ కల్పించింది. పంటల బీమా విస్తీర్ణంలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే 5వ స్థానంలో నిలిచింది.

కూటమి ప్రభుత్వ ముందస్తు చర్యలకు ఫలితంగా ఖరీఫ్-2026లో పంటల బీమా నమోదులో భారీ పెరుగుదల నమోదైంది. అంటే ఒక్క ఏడాదిలోనే నమోదులో దాదాపు రెండింతలకు పైగా రైతులు బీమా పరిధిలోకి వచ్చారు. ఎల్‌నినో వంటి ప్రకృతి సవాళ్లను కేవలం పరిహారంతో ఎదుర్కోవడం కాకుండా రైతులకు ముందుగానే బీమా రక్షణ కల్పించి, పంట నష్టపోయినా రైతు కుటుంబంపై ఆర్థిక భారం పడకుండా చూడటమే కూటమి ప్రభుత్వ ముందుచూపు. జగన్ హయాంలో మిగిలిన బకాయిలను పరిష్కరిస్తూనే బీమా పరిధిని భారీగా విస్తరించడం ద్వారా రైతుకు భరోసా కల్పించే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోంది.

**సాగునీటి ప్రాజెక్టుల్లో 'అపర భగీరథుడి' ముందస్తు ప్రణాళికలు**

నీటి విషయంలో చంద్రబాబు విధానం ఎప్పుడూ ముందస్తు ప్రణాళికపైనే ఉంటుంది. ఏలేరు రిజర్వాయర్‌ను 24 టీఎంసీల నీటితో నింపడం, పోలవరం ఎడమ ప్రధాన కాలువ ద్వారా ఉత్తరాంధ్ర వరకు నీటిని అందించేలా అధికారులను సమాయత్తం చేయడం వంటి చర్యలు ఇందుకు ఉదాహరణలు. పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాకు నీటి భద్రత కల్పించడం, హంద్రీనీవా ద్వారా రాయలసీమకు నీటిని తరలించడం, వెలిగొండను పూర్తిచేసి ప్రకాశం ప్రాంతానికి నీటిని అందించడం వంటి చర్యలు చేపట్టింది. అంతేకాకుండా ప్రకృతి ప్రతికూల పరిస్థితుల్లోనూ నీటి లభ్యతను పెంచే దీర్ఘకాలిక చర్యలు చేపట్టింది.

కూటమి ప్రభుత్వం రెండేళ్లలోనే సాగునీటి ప్రాజెక్టులకు రూ. 25,500 కోట్లు ఖర్చు చేసి, రాబోయే మూడేళ్లలో 36 ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు రూ. 35,513 కోట్లతో ప్రణాళికలు రూపొందించింది. హంద్రీనీవాకు రూ. 3,870 కోట్లు ఖర్చు చేసి 52 టీఎంసీల నీటిని రాయలసీమకు తరలించే చర్యలు చేపట్టింది. పట్టిసీమ ద్వారా 13.8లక్షల ఎకరాల కృష్ణా డెల్టాకు భద్రత కల్పించడంతో పాటు, పోలవరం ఎడమ కాలువ ద్వారా ఉత్తరాంధ్రకు 30 టీఎంసీల నీటిని తరలించే లక్ష్యంతో ముందుకు సాగుతోంది.

ఇక జల సంరక్షణలో కూడా ముందస్తు చర్యలకు ప్రాధాన్యత ఇచ్చింది. 'జలధార' ద్వారా రూ. 3,312 కోట్లతో 77,474 పనులు చేపట్టి 20.43 టీఎంసీల నీరు భూగర్భంలోకి చేరేలా చర్యలు తీసుకున్నట్లు ప్రభుత్వం చెప్తోంది. వర్షం వచ్చినప్పుడు నీరు సముద్రంలోకి వెళ్లిపోకుండా భూమిలోకి ఇంకేలా చేయడం, చెరువులు, కుంటలను బలోపేతం చేయడం, భూగర్భ జలాలను పెంచడం.. ఇవన్నీ ఎల్‌నినో వంటి వర్షాభావ పరిస్థితులకు ముందస్తు రక్షణ చర్యలే.

**జగన్ హయాంలో నిర్లక్ష్యం.. కూటమి హయాంలో ముందస్తు చర్యలు**

గత ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనలో సాగునీటి రంగం నిర్లక్ష్యానికి గురైంది. కాలువల పూడికతీత, ప్రాజెక్టుల నిర్వహణ, గేట్ల మరమ్మతుల వంటి ప్రాథమిక పనులకే ప్రాధాన్యత ఇవ్వలేదు. ఐదేళ్లలో సాగునీటి ప్రాజెక్టుల కోసం కేటాయించిన భారీ బడ్జెట్‌లో కేవలం రూ. 32వేల కోట్ల మేర ఖర్చు చేసి, సుమారు రూ. 18 వేల కోట్ల బకాయిలు పెట్టారు. రాయలసీమకు కూడా తగిన ప్రాధాన్యత ఇవ్వలేదు. జీవో నెం. 365 ద్వారా రాష్ట్రంలోని 198 సాగునీటి ప్రాజెక్టుల పనులను జగన్ రెడ్డి ప్రభుత్వం రద్దు చేసిందని కూటమి ప్రభుత్వం ఆరోపిస్తోంది. ప్రాజెక్టులను ముందుకు తీసుకెళ్లకుండా వదిలేయడం, వర్షం వచ్చినప్పుడు నీటిని నిల్వ చేసుకునే సామర్థ్యాన్ని పెంచకపోవడం వల్ల ప్రకృతి వైపరీత్యాల సమయంలో రైతులపై భారం పెరిగిందని విమర్శిస్తోంది. కూటమి ప్రభుత్వం మాత్రం ప్రాజెక్టుల నిర్వహణ, కొత్త పనులు, నీటి నిల్వ, భూగర్భ జలాల పెంపు, సూక్ష్మ సాగునీటి విధానాలు, పంట బీమాను ఒకే సమగ్ర ప్రణాళికగా అమలు చేస్తోంది.

# కృష్ణమ్మకు జలకళ

- **ప్రకాశం బ్యారేజీకి భారీగా వరద**
- **ఈ సీజన్‌లో తొలిసారిగా పోటెత్తుతున్న ఇన్‌ఫ్లో**
- **47వేల క్యూసెక్కులు సముద్రంలోకి విడుదల**



విజయవాడ (చైతన్యరథం): కృష్ణా నదికి జలకళ వచ్చింది. ఈ సీజన్‌లో తొలిసారిగా ప్రకాశం బ్యారేజీకి భారీగా వరద ప్రవాహం చేరుతోంది. వాయుగుండం ప్రభావంతో రెండు రోజులుగా కురిసిన వర్షాల కారణంగా ఎగువున ఉన్న వాగులు, వంకలు పొంగి పొర్లుతుండటంతో ప్రకాశం బ్యారేజీ రిజర్వాయర్‌కు భారీగా నీరు వచ్చి చేరుతోంది. శుక్రవారం బ్యారేజీకి 55వేల క్యూసెక్కుల ఇన్ ఫ్లో వస్తుండగా... దిగువున సముద్రంలోకి 47వేల క్యూసెక్కులు, పశ్చిమ డెల్టాకు 2,500 క్యూసెక్కులు, తూర్పు డెల్టాకు 5వేల క్యూసెక్కులు, గుంటూరు ఛానెల్‌కు 250 క్యూసెక్కుల వరద నీటిని విడుదల చేస్తున్నట్టు నీటిపారుదల శాఖ అధికారులు తెలిపారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు లేక ఆందోళన చెందుతున్న రైతులకు వాయుగుండం వల్ల కురిసిన ఈ వర్షాలు ఎంతో ఊరటనిచ్చాయి. ముఖ్యంగా బుడమేరు, కట్టలేరు, మున్నేరు, పాములేరు వాగులు పొంగి ప్రవహిస్తుండటంతో... ఈ నాలుగు వాగుల నుంచే ప్రకాశం బ్యారేజీకి అత్యధికంగా వరద నీరు వచ్చి చేరుతోందని అధికారులు పేర్కొన్నారు.

# ధ్రువపత్రాల తనిఖీలకు 'ఏపీ డిజివెరిఫై' వేదిక

**ఇకపై మాన్యువల్ పరిశీలనకు చెక్ - ఉత్తర్వులు జారీ చేసిన సీఎస్ సాయిప్రసాద్**



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో వివిధ అవసరాల కోసం ధ్రువపత్రాల తనిఖీలకు ఇకపై 'ఏపీ డిజివెరిఫై' ప్లాట్‌ఫామ్‌ను వినియోగించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశించింది. విద్యా సంస్థల ప్రవేశాల నుంచి రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ ఫలాలు పొందే వరకు ఉపయోగించే సర్టిఫికెట్లను మాన్యువల్ పద్ధతిలో కాకుండా ఈ ప్లాట్‌ఫామ్ ద్వారానే తనిఖీ చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం సర్టిఫికెట్లు డిజిటల్ రూపంలోనే జారీ అవుతున్న నేపథ్యంలో ఫిజికల్ కాపీల అవసరం లేకుండా ఈ వేదిక ద్వారానే ధ్రువీకరణ ప్రక్రియ పూర్తి చేయాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. దీనివల్ల నకిలీ సర్టిఫికెట్లకు ఆస్కారం ఉండదని, ప్రభుత్వ వెబ్‌సైట్‌లో నేరుగా సమాచారాన్ని చూసి తక్షణమే నిర్ధారించుకునేందుకు వీలవుతుందని తెలిపింది. ప్రభుత్వం జారీ చేసే అన్ని రకాల ధ్రువపత్రాల తనిఖీకి ఈ వేదికనే వాడాలని పేర్కొంది. అయితే 'ఏపీ డిజివెరిఫై' ప్లాట్‌ఫామ్‌లో అందుబాటులో లేని ధ్రువపత్రాలకు మాత్రమే మాన్యువల్ పరిశీలనకు అనుమతిస్తామని ఉత్తర్వుల్లో వెల్లడించారు.

# ముంపు పంటలను కాపాడేందుకు శాస్త్రవేత్తల సూచనలు

- **క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించి పంట నష్టాన్ని పరిశీలించిన వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**
- **ముంపు పంటలకు నష్టపరిహారం రైతులు అధైర్యపడొద్దు.. ప్రభుత్వంఅండగా ఉంటుంది**
- **ఏ ఒక్క రైతూ నష్టపోకుండా పంట నష్టాన్ని నమోదు చేయాలి**



సంతబొమ్మాళి (చైతన్యరథం): ఇటీవల తీవ్ర వాయుగుండం ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు తీర ప్రాంత గ్రామాల్లో ముంపునకు గురైన వరి పంటలకు ప్రభుత్వం నష్టపరిహారం అందించి రైతులను ఆదుకుంటుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు భరోసా ఇచ్చారు. ప్రకృతి విపత్తు కారణంగా రైతులు అధైర్యపడవద్దని, ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని స్పష్టం చేశారు. పంట నష్టాన్ని క్షేత్రస్థాయిలో సమగ్రంగా అంచనా వేసి, నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**ముంపు ప్రాంతాల్లో మంత్రి విస్తృత పర్యటన**

సంతబొమ్మాళి మండలంలోని శ్రీచక్రపురం, బోరుభద్ర, గోదలాం, కొల్లిపాడు, లక్కివలస, మరువాడ, మేఘవరం, వడ్డివాడ, కాకరపల్లి, అంట్లవరం, నగిరిపేట, సంతబొమ్మాళి, రెయ్యిపేట, వడ్డితాండ్ర, ఆకాశలక్కవరం తదితర గ్రామాల్లో ముంపునకు గురైన వరి పంట పొలాలను మంత్రి అచ్చెన్నాయుడు శుక్రవారం వివిధ శాఖ అధికారులతో క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పంట పొలాల్లోకి వెళ్లి పరిస్థితిని స్వయంగా పరిశీలించిన మంత్రి.. రైతులతో నేరుగా మాట్లాడి పంట నష్టం, నీటి ముంపు తీవ్రత, పంట ప్రస్తుత పరిస్థితి తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, ప్రతి రైతుకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

**ప్రాథమికంగా 7,850 ఎకరాల్లో వరి పంట ముంపు**

అధికారులు అందించిన ప్రాథమిక వివరాల ప్రకారం సంతబొమ్మాళి మండలంలో సుమారు 6,500 ఎకరాలు, టెక్కలి మండలంలో 1,050 ఎకరాలు, నందిగాం మండలంలో 250 ఎకరాల వరి పంట నీట మునిగినట్లు గుర్తించారు. కాగా, కోటబొమ్మాళి మండలంలో ప్రస్తుతం పంట ముంపునకు గురైనట్లు సమాచారం లేదని అధికారులు తెలిపారు.

**24 నుంచి 48 గంటల్లో నీరు దిగితే నష్టం ఉండదు**

ప్రస్తుతం వరి పంట పిలకలు పెట్టే దశలో ఉందని అధికారులు తెలిపారు. పొలాల్లో నిలిచిన నీరు 24 నుంచి 48 గంటల్లో పూర్తిగా బయటకు వెళ్లిపోతే పంటకు పెద్దగా నష్టం ఉండదని, అయితే 72 గంటలకు మించి నీరు నిలిచినట్లయితే పంట కుళ్లిపోయే అవకాశం ఉందని అధికారులు వివరించారు. నీరు పూర్తిగా బయటకు వెళ్లిన అనంతరం పంట పరిస్థితిని మరోసారి క్షేత్రస్థాయిలో పరిశీలించి, వాస్తవ నష్టాన్ని అంచనా వేయాలని మంత్రి ఆదేశించారు.

**ప్రతి రైతు పంట నష్టాన్ని నమోదు చేయాలి**

ఏ ఒక్క రైతు కూడా నష్టపోకుండా పంట నష్టం సమగ్ర ఎన్యుమరేషన్ నిర్వహించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ముంపునకు గురైన ప్రతి పొలాన్ని గుర్తించి, పంట నష్టం తీవ్రతను క్షేత్రస్థాయిలో పరిశీలించి పూర్తి వివరాలను నమోదు చేయాలని సూచించారు.వర్షాలు తగ్గుముఖం పట్టిన వెంటనే వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి పంట నష్టం అంచనాల నివేదికను సిద్ధం చేయాలని ఆదేశించారు. అర్హత కలిగిన ప్రతి రైతుకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

**దెబ్బతిన్న రహదారులకు తక్షణ మరమ్మతులు**

ముంపు కారణంగా దెబ్బతిన్న రహదారులపైనా మంత్రి ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఎం.సున్నపల్లి నుంచి పాల్‌నాయుడుపేట వరకు దెబ్బతిన్న రహదారులకు తక్షణమే మరమ్మతులు చేపట్టాలని రోడ్లు, భవనాల శాఖ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు.ప్రజల రాకపోకలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా రహదారుల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ముంపు ప్రాంతాల్లో పంట నష్టం, రహదారుల నష్టం, ఇతర ఆస్తుల నష్టానికి సంబంధించిన వివరాలను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో నమోదు చేసి, అవసరమైన సహాయక చర్యలను వేగవంతం చేయాలని ఆదేశించారు.

**రైతులకు అండగా ప్రభుత్వం**

ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. ప్రకృతి వైపరీత్యాల కారణంగా రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడి ఉంటుందని, ముంపునకు గురైన ప్రతి పంట పొలాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి వాస్తవ నష్టాన్ని గుర్తిస్తామని తెలిపారు."ఏ ఒక్క రైతు నష్టపోకుండా పంట నష్టాన్ని సమగ్రంగా అంచనా వేయాలి. పంట నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటాం. రైతులు అధైర్యపడవద్దు.. ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది" అని మంత్రి భరోసా ఇచ్చారు.

# ప్రజాదర్బార్‌తో సమస్యల సత్వర పరిష్కారం : ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి



రంపచోడవరం (చైతన్యరథం): సమస్యల పరిష్కారంలో కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తుందని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్, ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు. రాజవొమ్మంగి మండలం వట్టిగెడ్డ గ్రామంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం టీడీపీ నాయకులు గణజాల తాతారావు సౌజన్యంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దరఖాస్తుదారులు నుండి వినతులు స్వీకరించారు. మౌలిక సదుపాయాల కల్పన కోసం వచ్చిన దరఖాస్తులపై సంబంధిత అధికారులతో చరవాణిలో మాట్లాడి సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పలు సమస్యలపై ప్రాధాన్యత క్రమంలో పరిష్కార మార్గాలు చూస్తానన్నారు. ప్రతీ దరఖాస్తు ఖచ్చితంగా పరిశీలించి పరిష్కారం చేసే బాధ్యత తనదన్నారు. ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా ప్రజా దర్బార్ కార్యక్రమంలో తన దృష్టిలో పెట్టొచ్చని సూచించారు. దరఖాస్తుదారులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలు అన్ని కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో చర్యలు చేపడుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట తెదేపా నాయకులు గణజాల తాతారావు, మండల యువజన విభాగం అధ్యక్షులు బారంగి అనుదీప్, తంటికొండ పంచాయతీ తెదేపా పార్టీ అధ్యక్షుడు ఊట చిన్న బాబు, కొంగర సావిత్రి, గంగిరెడ్ల బుజ్జయ్య తదితరులు పాల్గొన్నారు.

# పేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఎంతో ఉపయోగకరం : మంత్రి అనిత

నక్కపల్లి (చైతన్యరథం): పాయకరావుపేట నియోజకవర్గం నాలుగు మండలాల పరిధిలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు హోం మంత్రి వంగలపూడి అనిత అందజేశారు. నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాలకు చెందిన 52 మంది లబ్ధిదారులకు రూ.29,17,219 విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ.. అనారోగ్యం, అత్యవసర పరిస్థితుల్లో ఉన్న పేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయోగంగా మారిందన్నారు. కూటమి ప్రభుత్వం ఎప్పుడూ ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సహాయం అందేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.



# మురికి కాలువల్లో పేరుకుపోయిన వ్యర్థాలు తొలగింపు



విజయనగరం (చైతన్యరథం): ఇటీవల కురిసిన భారీ వర్షాలు కారణంగా విజయనగరం పట్టణ పరిధిలోని 42వ డివిజన్ కాళిగట్ కోలనీ, క్రాంతి కాలనీలో నీట మునిగిన ప్రాంతాలను శు క్రవారం శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు పరిశీలించారు. స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, కాలువల్లో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించి మురుగునీరు సాఫీగా వెళ్లడానికి అవసరమైన చర్యలపై సంబంధిత అధికారులతో చర్చించి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తక్షణమే చర్యలు చేపట్టాలని సూచించారు.

# విజయనగరం ఉత్సవాలపై సమన్వయ సమావేశంలో ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు



విజయనగరం (చైతన్యరథం) శ్రీశ్రీశ్రీ పైడితల్లి అమ్మవారి సిరిమానోత్సవాలు, విజయనగరం ఉత్సవాలు-2026 నిర్వహణపై జిల్లా కలెక్టర్ ఎస్.రామ్ సుందర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమన్వయ కమిటీ సమీక్ష సమావేశంలో విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు పాల్గొన్నారు. అక్టోబర్ 25 నుంచి ప్రారంభమయ్యే ఉత్సవాలను విజయనగరం సంస్కృతి, వైభవాన్ని ప్రతిబింబించేలా ఘనంగా నిర్వహించడంతో పాటు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దర్శనం కల్పించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఎంపీ సూచించారు. భారీ రద్దీ దృష్ట్యా ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలని పోలీస్ శాఖను కోరారు. ఈ సమావేశంలో విజయనగరం ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి గజపతిరాజు, జిల్లా ఎస్పీ, జాయింట్ కలెక్టర్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# మా గ్రామాలను దల్లాపల్లి పోలింగ్ బూత్‌లో కలపొద్దు

- **గిడ్డి ఈశ్వరికి గ్రీవెన్స్‌లో ఐదు గ్రామాల ప్రజల వినతి**



పాడేరు (చైతన్యరథం): తమ గ్రామాలను దల్లాపల్లి పోలింగ్ బూత్‌లో కలపొద్దని పాడేరు మండలానికి చెందిన మాలపాడు, కిడారి గరువు, కగ్గి, ఈదులపాలెం, లోలంపాడు గ్రామాలు వారు శుక్రవారం గ్రీవెన్స్‌లో నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ గిడ్డి ఈశ్వరికి వినతి పత్రం అందజేశారు. గ్రీవెన్స్ ఐదు గ్రామాల వారు ఆశ్రయించి వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలియజేశారు. దల్లాపల్లి పోలింగ్ బూత్‌కు తమ గ్రామాలు దూరంగా ఉన్నాయని ఆ బూత్‌లో తమ పల్లెలను కలపొద్దని విన్నవించారు. పాత పోలింగ్ బూత్‌లోనే ఉంచాలని అభ్యర్థించారు. లేనిపక్షంలో తమ గ్రామాలకు దగ్గరగా ఉన్న పోలింగ్ బూత్‌లలో తమను ఉంచే ఏర్పాటు చేయాలని కోరారు. దల్లాపల్లి వెళ్లేందుకు సుమారు ఐదు కిలోమీటర్ల పైబడి తమ గ్రామాలకు దూరంగా ఉందని ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని దగ్గరగా ఉన్న పోలింగ్ బూత్ కైనా మార్చాలని కోరారు. దీంతోపాటు ఈశ్వరి క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్‌కు వర్షాల వల్ల నష్టపోయిన వారు హాజరయ్యారు. కొందరు వర్షాల వల్ల ఇల్లు దెబ్బతున్నాయని మరికొందరు రోడ్లు దెబ్బతిన్నాయని వినతులు అందజేశారు. తోకల పనుకు నుంచి భీముని గుండం గరువు వరకు సీసీ రోడ్డు నిర్మించాలని ఆ గ్రామ పెద్ద అభ్యర్థించారు. దీంతో పాటు పలు సమస్యలకు సంబంధించి వినతి పత్రాలు అందాయి.



ఎస్.కోట (చైతన్యరథం): నియోజకవర్గ పరిధిలోని ఎల్.కోట క్యాంప్ కార్యాలయంలో 'ప్రజాదర్బార్' నిర్వహించి, నియోజకవర్గ ప్రజల నుండి ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి నేరుగా వినతులు స్వీకరించారు. ఈ ప్రజాదర్బార్‌లో ప్రజల నుండి మొత్తం 35 వినతులు వచ్చాయని, అందులో పెన్షన్లకు సంబంధించి 27, రెవెన్యూ విభాగానికి సంబంధించి 6, హౌసింగ్, డీఎంహెచ్ఓ విభాగాలకు సంబంధించి ఒక్కొక్కటి చొప్పున వినతులు అందాయని అన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని, అర్హులకు సత్వరమే న్యాయం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యానికి తావులేకుండా యంత్రాంగం వేగంగా స్పందించాలని స్పష్టం చేశారు.

# గుడివాడలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

● ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



గుడివాడ (చైతన్యరథం): నియోజకవర్గ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకునే ఉద్దేశంతో జిల్లా కలెక్టర్ శుక్రవారం గుడివాడలో బస్టాండు ఎదురుగా ఉన్న ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్లో నియోజకవర్గస్థాయి ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, గుడివాడ నియోజకవర్గ శాసన సభ్యుడు వెనిగండ్ల రాముతో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వివిధ సమస్యలపై వచ్చిన అర్జీదారులతో నేరుగా మాట్లాడి, వారి సమస్యలను ఓపికగా విని వివరాలను తెలుసుకున్నారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలపై సంబంధిత అధికారులతో అక్కడికక్కడే చర్చించారు. సమస్య స్వభావాన్ని బట్టి సంబంధిత శాఖల అధికారులను పిలిపించి, అర్జీదారుల సమస్యలను వివరించి, నిబంధనల మేరకు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, అర్జీలను నిర్ణీత గడువులో పరిశీలించి పరిష్కరించాలని స్పష్టం చేశారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి అర్జీకి ప్రాధాన్యతనిస్తూ, సమస్యల పరిష్కారంలో జాప్యం లేకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. నిర్ణీత సమయానికి సమస్యలను పరిష్కరించి, అర్జీదారులకు తగిన సమాచారం అందించాలని ఆదేశించారు. నియోజకవర్గ ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందేందుకు ప్రభుత్వం అందిస్తున్న ఈ ప్రత్యేక వేదికను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. రాబోయే మూడు శుక్రవారాలు కూడా నియోజకవర్గస్థాయిలో ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక 'మీకోసం' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.

# నులి పురుగులను నులిమేద్దాం : మంత్రి గుమ్మిడి సంధ్యారాణి



సాలూరు (చైతన్యరథం): ఆరోగ్యమే మహాభాగ్యం. ముఖ్యంగా పిల్లల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్న వాటిలో నులిపురుగుల పాత్ర ఎక్కువ. దీనిని చిన్న సమస్యగా పరిగణిస్తూ తల్లిదండ్రులు ఒక్కోసారి పెద్దగా పట్టించుకోవడం లేదు. వీటి బారిన పడితే రక్తహీనతకు గురయ్యే ప్రమాదం ఉంది. దీంతో చిన్నారులు, యువత ఆరోగ్యాన్ని కాపాడటానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జిల్లా వ్యాప్తంగా జాతీయ నులిపురుగుల నిర్మూలన (మాప్ అప్ డే) కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాయి. 'నులి పురుగులను నులిమేద్దాం' అనే నినాదంతో వైద్యారోగ్యశాఖ సిబ్బంది, అంగన్వాడీలు, పాఠశాలలు, కళాశాలల్లో ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసేందుకు తగిన ఏర్పాట్లు చేశారు. అని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి వెల్లడించారు.

# యువత ఉజ్వల భవిష్యత్తుకే కూటమి ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత : ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ



బాపట్ల (చైతన్యరథం): బాపట్ల సూర్యలంక రోడ్డులోని ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ వ్యవసాయ కళాశాలలో ఏర్పాటు చేసిన "యువత భవితకు భరోసా" కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు లోక్‌సభ ప్యానెల్ స్పీకర్, బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్‌తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మరాజు మాట్లాడుతూ... నేటి యువత కేవలం డిగ్రీలతో ఆగిపోకుండా నైపుణ్యాలను పెంపొందించుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. యువత భవిష్యత్తుకు పూర్తి భరోసానిచ్చేలా కేంద్ర, రాష్ట్ర కూటమి ప్రభుత్వాలు సంయుక్తంగా అనేక ఉపాధి, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నాయని తెలిపారు. వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతికతను జోడించడం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు మరింత పెరుగుతాయని, అగ్రికల్చర్ అండ్ అలైడ్ సెక్టర్స్‌లో ఉన్న అవకాశాలను స్థానిక యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. యువత కేవలం ఉద్యోగాల వైపే కాకుండా, నైపుణ్యాభివృద్ధిని పెంపొందించుకుని భవిష్యత్తులో పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. యువత సరైన మార్గంలో నడిచి ఉత్తమ పౌరులుగా రూపుదిద్దుకునేందుకు ప్రభుత్వం తరఫున పూర్తి స్థాయి సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. బాపట్ల ప్రాంత అభివృద్ధికి, యువత సంక్షేమానికి తాము నిరంతరం శ్రమిస్తామని, విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులు, సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే భరోసా కల్పించారు.

# సమన్వయంతో స్థానిక ఎన్నికల్లో జయ ఢంకా మోగించాలి

●నూటికి నూరుశాతం విజయం మన లక్ష్యం

●స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి విజయం ప్రతి కార్యకర్త బాధ్యత

●జిల్లా సమన్వయ సమావేశంలో మంత్రులు కొలుసు, నాదెండ్ల వ్యాఖ్య



ఏలూరు (చైతన్యరథం): స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీలు సమన్వయంతో ఏలూరుజిల్లా వ్యాప్తంగా విజయ ఢంకా మోగించాలని కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలకు జిల్లా మంత్రి కొలుసు పార్థసారధి, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ సూచించారు. ఏలూరు పట్టణం, శంకరమఠం రోడ్డులోని కళ్యాణి ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం నిర్వహించిన కూటమి పార్టీల సమన్వయ సమావేశంలో ముఖ్య అతిథులుగా మంత్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ... స్థానిక సంస్థల ఎన్నికల నగారా త్వరలో మోగనుందని, దీనికోసం కూటమి పార్టీల నాయకులంతా సిద్ధంగా ఉండాలన్నారు. ఓటర్ల జాబితా పరిశీలన, నకిలీ ఓట్ల గుర్తింపు, బూత్ స్థాయి సమన్వయం విషయంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతిపక్ష హోదా కూడా లేని ప్రతిపక్ష పార్టీ కూటమి ప్రభుత్వంపై పనికట్టుకుని విషం చిమ్మే పనులను కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని తెలిపారు. సోషల్ మీడియాను ఆయుధంగా వాడుకుని వైసీపీ విషప్రచారాలను తిప్పికొట్టాలని కోరారు. అబద్ధాలతో ప్రజలను నమ్మించడమే ప్రధాన అజెండాగా వైసీపీ స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధమవుతోందని, వాటిని సమర్థవంతంగా తిప్పికొట్టడంతో మనమే ముందుండాలని సూచించారు. ఏలూరుజిల్లాలో నూటికి నూరుశాతం విజయం సాధించడమే లక్ష్యంగా ముందుకెళ్లాలని తెలిపారు. ఎన్నికల్లో ఎక్కడ ఎలాంటి అవాంతరాలకు తావులేకుండా చూడాలని, ప్రతిపక్షపార్టీ చేసే ప్రతి అరాచకాన్ని ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకెళ్లడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకోవాలని కోరారు. కూటమి పార్టీల కార్యకర్తలంతా విజయమే ప్రధాన అజెండాగా పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏలూరుజిల్లా శాసనసభ్యులు, నియోజకవర్గ ఇన్చార్జులు, ఎలక్షన్ కోఆర్డినేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# ఏపీ పొగాకు రైతులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త

అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లోని పొగాకు రైతులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఎఫ్‌సీవీ (ఫ్లూ) పొగాకు రైతులకు భారీ ఊరట కల్పించేలా కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ కీలక ఆదేశాలు జారీ చేసింది. ఎఫ్‌సీవీ పొగాకు ప్రతి బార్న్‌కు రూ.50 వేలు వడ్డీ లేని రుణం మంజూరు చేస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రకృతి వైపరీత్యాలు, ఆర్థిక ఇబ్బందుల నుంచి రైతులను ఆదుకునేందుకు ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల భారం నుంచి పొగాకు రైతులకు తక్షణ ఉపశమనం కల్పించాలని నిర్ణయించినట్లు కేంద్రం ఒక ప్రకటనలో తెలిపింది. పొగాకు రైతుల సమస్య పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు కేంద్రానికి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేసిన విషయం తెలిసిందే.

# వరద ప్రభావిత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



కిర్లంపూడి (చైతన్యరథం): కిర్లంపూడి మండలం వేలంక, వీరవరం గ్రామాలలో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పంట పొలాలు, లోతట్టు ప్రాంతాల్లోని నివాస గృహాలు నీట మునిగాయి. బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం ప్రభావంతో కురుస్తున్న ఈ వర్షాల నేపథ్యంలో జగ్గంపేట శాసనసభ్యులు, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు, టీటీడీ బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ గురువారం ఎమ్మార్వో, ఎండిఓ అధికారులతో కలిసి వేలంక, వీరవరం గ్రామాలలో జోరు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా మోకాళ్ళు లోతు వరద నీటిలోకి దిగి స్వయంగా వరద బాధితులను పరామర్శిస్తూ కురుస్తున్న భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా వరద ప్రభావిత ప్రాంతాలను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నీట మునిగిన వరి పొలాలను, వరద నీటిలో చిక్కుకున్న ఇళ్లను స్వయంగా పరిశీలించి బాధితులతో మాట్లాడారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ... వరద ప్రభావిత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తడిసిన గోడలకు, విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలని, విద్యుత్ ప్రమాదాల పట్ల జాగ్రత్త వహించాలని కోరారు. లోతట్టు ప్రాంత ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తంగా ఉందని, పంట నష్టపోయిన రైతులను, ఇళ్ల ముంపునకు గురైన బాధితులను ప్రభుత్వం తరపున ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. సహాయక చర్యలు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కిర్లంపూడి ఎంపీపీ తోట రవి, వీరవరం సొసైటీ చైర్మన్ తోట గాంధీ, తూము కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# లోతట్టు ప్రాంతాల్లో పర్యటించిన కాకినాడ ఎమ్మెల్యే కొండబాబు

● వర్షపు నీరు ఇళ్లలోకి చేరి ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితులకు పరామర్శ



కాకినాడ (చైతన్యరథం): వాయుగుండం ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాల్లోకి వర్షపు నీరు చేరడంతో కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు గురువారం ముంపుకు గురైన లోతు ప్రాంతాల్లో పర్యటించి స్థానికు ప్రజలకు ఏర్పాటు చేయవలసిన పునరావా కేంద్రాలు మరియు ఆహార ఏర్పాట్లుపై అధికారులతో మరియు ఎన్డీఏ కూటమి శ్రేణులతో పర్యవేక్షించారు. గురువారం పూలేపాకులు, పరలోవపేట, కుంభాభిషేకం రేవు, దుమ్ములపేట, అయోధ్యనగర్, కొత్త కాకినాడ, ప్రాంతాలలో పర్యటించి ముంపుకు గురైన ప్రాంతాలను మరియు ఇళ్లలోకి వర్షపు నీరు చేరిన ప్రాంతాలను పరిశీలించి, బాధిత కుటుంబాలను పరామర్శించారు. వర్షపు నీరు ఇళ్లలో నిలిచిపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న పరిస్థితిని గమనించిన ఎమ్మెల్యే వెంటనే అధికారులను అప్రమత్తం చేసి స్థానిక ప్రజలకు అందించవలసిన ఏర్పాట్లుపై పర్యవేక్షిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండబాబు మాట్లాడుతూ... వాయుగుండం ప్రభావంతో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం అన్ని ముందస్తు చర్యలు చేపడుతోందని, లోతట్టు ప్రాంతాల్లో పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరుగుతుందని, ఇళ్లలోకి నీరు చేరిన ప్రాంతాల్లో కాలువల్లో పేరుకుపోయిన చెత్తా చెదారాన్ని తొలగించి నీటి ప్రవాహానికి ఆటంకం లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రజలు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అధికార యంత్రాంగం, NDA కూటమి శ్రేణులు సమన్వయంతో క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండేలా ఆదేశించడం జరిగిందని, అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు తక్షణ సహాయం అందేలా చర్యలు తీసుకుంటున్నామని ప్రజలకు భరోసా ఇచ్చారు. వర్షాల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని, అవసరమైన వారికి పునరావాస కేంద్రాల్లో వసతి, భోజనం, తాగునీరు, వైద్య సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, స్థానిక నాయకులు తుమ్మల రమేష్, ఒమ్మి బాలాజీ, సికోటి అప్పలకొండ, తుమ్మల సునీత, ఏరిపిల్లి రాము తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా డీఆర్సీ సమావేశం

**● వినుకొండలో చేపట్టబోయే ప్రాజెక్టులపై డీఆర్సీలో సమగ్ర చర్చ... పాల్గొన్న మంత్రి గొట్టిపాటి రవికుమార్, పల్నాడు జిల్లా ప్రజాప్రతినిధులు, ఎంపీ లావు**




వినుకొండ (చైతన్యరథం): పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన జిల్లా అభివృద్ధి సమీక్షా కమిటీ సమావేశంలో ఏపీ ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో వినుకొండ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, చేపట్టబోయే వివిధ ప్రాజెక్టులపై సమగ్రంగా చర్చించారు. అలాగే ఎల్‌నినో ప్రభావం, రైతాంగ సమస్యలు, సాగునీరు, తాగునీటి సమస్యలు తదితర అంశాలపై చర్చించి, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై నిర్ణయాలు తీసుకున్నారు. జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్లా, ఎమ్మెల్యేలు కన్నా లక్ష్మీనారాయణ, ప్రత్తిపాటి పుల్లారావు, భాష్యం ప్రవీణ్, జూలకంటి బ్రహ్మారెడ్డి, డాక్టర్ అరవింద్ బాబు, ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్, జీడీసీసీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, అధికారులతో కలిసి ఆయా అంశాలపై చర్చించారు. రైతాంగానికి ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించడం, సాగు మరియు తాగునీటి అవసరాలను తీర్చడం, నియోజకవర్గంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయడం, భవిష్యత్‌లో చేపట్టాల్సిన ప్రాజెక్టులపై సమన్వయంతో ముందుకు సాగడం వంటి అంశాలపై సమావేశంలో నిర్ణయాలు తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# కూటమి అభ్యర్థుల గెలుపుకు నిరంతరం కృషి చేస్తా : కొత్త నాగేంద్రకుమార్



కైకలూరు (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ కేంద్రకార్యాలయం నందు రాష్ట్రపార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్‌ని కలిసిన కైకలూరు నియోజకవర్గ టీడీపీ కన్వీనర్ కొత్త నాగేంద్రకుమార్ తనకు నియోజకవర్గ పార్టీ అత్యున్నత భాధ్యతలు అప్పగించటానికి సహకరించిన టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్‌ని సత్కరించి, కృతజ్ఞతలు, అభినందనలు తెలియజేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ, కూటమి అభ్యర్థులు నూరు శాతం గెలుపు సాధించాలని, అందరిని కలుపుకొని వెళ్లాలని, కన్వీనర్ హోదాని పదవిలా కాక ఒకభాధ్యత పని చేయాలని దిశానిర్దేశం చేశారు. సహచర కమిటీ సభ్యులతో కలిసి సమన్వయంతో పనిచేస్తానని కొత్త నాగేంద్రకుమార్ తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం :టీడీపీ మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న



విజయవాడ (చైతన్యరథం): పశ్చిమ నియోజకవర్గం మల్లికార్జునపేటలోని పశ్చిమనియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బుద్దా వెంకన్న కార్యాలయంలో శుక్రవారం ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను బుద్దా వెంకన్న దృష్టికి తీసుకువచ్చి అర్జీలు సమర్పించారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి అర్జీని బుద్దా వెంకన్న స్వయంగా స్వీకరించి, వారి సమస్యలను సావధానంగా విన్నారు. ఇళ్ల స్థలాలు, పింఛన్లు, రేషన్ కార్డులు, తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, విద్యుత్, ప్రభుత్వ సంక్షేమ పథకాలు తదితర అంశాలకు సంబంధించిన సమస్యలను ప్రజలు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ప్రజా దర్బార్‌కు వచ్చిన ప్రతి ఒక్కరి సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, నిబంధనల మేరకు పరిష్కారం అయ్యేలా కృషి చేస్తామని బుద్దా వెంకన్న తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండటం, వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి చొరవ చూపడం తన బాధ్యతగా భావిస్తున్నానని పేర్కొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజాదర్బార్ : ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు



విజయవాడ (చైతన్యరథం): ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడమే లక్ష్యంగా నిర్వహిస్తున్న పి.జి.ఆర్.ఎస్. (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సెల్ సిస్టం) ప్రజాదర్బార్ కార్యక్రమంలో మైలవరం శాసనసభ్యులు, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వసంత వెంకట కృష్ణప్రసాదు శుక్రవారం పాల్గొన్నారు. విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు గారిని కలిసి తమ సమస్యలను వివరించారు. పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, రెవెన్యూ, ఇళ్ల స్థలాలు, సామాజిక పింఛన్లు తదితర అంశాలతో పాటు వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించిన సమస్యలపై ప్రజలు అర్జీలు సమర్పించారు. ప్రజల నుంచి అర్జీలను స్వీకరించిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు వారి సమస్యలను సావధానంగా విని, వివరాలను తెలుసుకున్నారు. సంబంధిత శాఖల అధికారుల దృష్టికి సమస్యలను తీసుకువెళ్లి, నిబంధనల మేరకు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలకు పరిష్కారం చూపించడమే ప్రజాదర్బార్ ప్రధాన ఉద్దేశమని ఎమ్మెల్యే కృష్ణప్రసాదు తెలిపారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా తన దృష్టికి తీసుకువచ్చే అవకాశం కల్పిస్తూ పి.జి.ఆర్.ఎస్. ప్రజాదర్బార్‌ను నిర్వహిస్తున్నామని చెప్పారు.

# ప్రతినిత్యం ప్రజలతోనే... ప్రజా దర్బార్‌లో అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే నసీర్



గుంటూరు (చైతన్యరథం): ప్రజలకు ఏ కష్టమొచ్చినా తాము అందుబాటులో ఉండి పరిష్కరిస్తామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. శుక్రవారం స్థానిక తూర్పు కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. ప్రజల నుంచి ఎమ్మెల్యే నసీర్ స్వయంగా అర్జీలు స్వీకరించారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఇచ్చిన ఇళ్ల పట్టాలకు సంబంధించి పొజిషన్ ఎక్కడ ఉందో ఇప్పటి వరకు చూపించలేదని అర్జీలో పేర్కొన్నారు. సొంతిల్లు లేక ఇబ్బంది పడుతున్నామని, నివాస స్థలాలు కేటాయించాలని కోరారు. రేషన్ కార్డుల్లో పేర్ల మార్పులు, చేర్పులకు అవకాశం కల్పించాలన్నారు. ప్రజల నుంచి స్వీకరించిన ప్రతీ అర్జీని స్వయంగా పరిశీలించిన ఎమ్మెల్యే నసీర్, అర్హులైన ప్రతీ ఒక్కరికీ న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. సంబంధిత ప్రభుత్వ అధికారులతో మాట్లాడి, అర్జీలపై తక్షణమే చర్యలు తీసుకుని సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. సంక్షేమ పథకాలు, మౌలిక వసతులు ప్రజలందరికీ చేరేలా నిరంతరం అందుబాటులో ఉంటామని ఆయన స్పష్టం చేశారు.

# ప్రజా సమస్యలకు పరిష్కార వేదికగా ప్రజాదర్బార్

**● వినుతులు స్వీకరించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి**



గుంటూరు (చైతన్యరథం): ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటికి సత్వర పరిష్కారం చూపించడమే ప్రజాదర్బార్ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యురాలు గళ్ళా మాధవి పేర్కొన్నారు. శుక్రవారం గుంటూరులోని తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రజల నుంచి వినతులు, అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ వ్యక్తిగత, సామాజిక సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. సాధ్యమైన అంశాలను అక్కడికక్కడే పరిష్కరించగా, మిగిలిన సమస్యలపై సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల నుంచి స్వీకరించిన ప్రతి అర్జీని బాధ్యతగా పరిశీలించి పరిష్కారం అయ్యేలా చూడాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... ప్రజల సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రజలకు అవసరమైన ప్రభుత్వ సేవలు వేగంగా, పారదర్శకంగా అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) ద్వారా ప్రజల నుంచి వచ్చే అర్జీలను నిర్దిష్ట గడువులో పరిష్కరించే విధంగా చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ప్రజల సమస్యలకు పరిష్కారం చూపించడం ప్రజాప్రతినిధుల బాధ్యత అని, ప్రజల కోసం తన కార్యాలయ తలుపులు ఎల్లప్పుడూ తెరిచే ఉంటాయని, సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.

# దసరా శరన్నవరాత్రి వేడుకలు, విజయవాడ ఉత్సవ్‌కు జైషాకు ప్రత్యేక ఆహ్వానం

**●ఐసీసీ చైర్మన్ జైషాతో మంత్రి నారా లోకేష్, ఏసీఏ అధ్యక్షుడు ఎంపీ కేశినేని చిన్ని, ఏసీఏ సెక్రటరీ ఎంపీ సాన సతీష్ బాబు భేటీ**

**●ఏపీలో క్రికెట్ విస్తరణ, క్రీడా మౌలిక వసతుల అభివృద్ధిపై కీలక చర్చ**



అహ్మదాబాద్/ విజయవాడ (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లో క్రీడా రంగానికి బలమైన పునాది వేయడం, రాష్ట్రవ్యాప్తంగా క్రికెట్‌ను విస్తరించడం లక్ష్యంగా ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) అధ్యక్షుడు, విజయవాడ పార్లమెంట్ సభ్యుడు కేశినేని శివనాథ్ కీలక భేటీ నిర్వహించారు. అహ్మదాబాద్‌లో రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, రాజ్యసభ సభ్యుడు, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ సానా సతీష్ బాబుతో కలిసి ఏసీఏ అధ్యక్షుడు కేశినేని శివనాథ్ అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) చైర్మన్ జైషాను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో క్రికెట్ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు. విశాఖపట్నంను క్రీడా కేంద్రంగా మరింత అభివృద్ధి చేయడం, రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలకు క్రికెట్‌ను విస్తరించడం, గ్రామస్థాయి నుంచే ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించడం వంటి అంశాలపై చర్చ జరిగింది. మహిళా క్రీడాకారులకు మరిన్ని అవకాశాలు కల్పించడం, మహిళా క్రికెట్‌ను మరింత బలోపేతం చేయడం, గ్రామీణ ప్రాంతాల్లో క్రికెట్‌కు అవసరమైన శిక్షణా వేదికలను ఏర్పాటు చేయడం వంటి అంశాలపై కూడా చర్చించారు. ఆంధ్రప్రదేశ్‌లోని క్రికెట్ స్టేడియంల అభివృద్ధి, మౌలిక సదుపాయాల ఆధునికరణ, క్రీడాకారులకు మెరుగైన శిక్షణా సౌకర్యాలు కల్పించడం వంటి అంశాలను ఏసీఏ అధ్యక్షుడు చిన్ని ఐసీసీ చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు.

ఈ సందర్భంగా కేశినేని శివనాథ్ మాట్లాడుతూ... క్రికెట్‌తో పాటు ఇతర క్రీడల అభివృద్ధిపై ఐసీసీ చైర్మన్ జైషా కలిగిన ముందుచూపు, దార్శనికత ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు. క్రీడా రంగంలో మౌలిక వసతుల అభివృద్ధి, ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించడం, వారికి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అవకాశాలు కల్పించడం వంటి అంశాల్లో జైషా సూచనలు ఎంతో విలువైనవని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో క్రికెట్‌ను నగరాలకే పరిమితం చేయకుండా గ్రామస్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు విస్తరించే దిశగా ఏసీఏ కృషి చేస్తుందని చిన్ని తెలిపారు. మహిళా క్రీడాకారులను ప్రోత్సహించడంతో పాటు రాష్ట్రంలో ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ప్రత్యేక కార్యక్రమాలను చేపడుతున్నామని చెప్పారు.

**దసరా వేడుకలకు జైషాకు ప్రత్యేక ఆహ్వానం**

క్రీడా అంశాలపై చర్చతో పాటు విజయవాడలో జరగనున్న దసరా శరన్నవరాత్రి వేడుకలకు ఐసీసీ చైర్మన్ జైషాను ఏసీఏ అధ్యక్షుడు కేశినేని శివనాథ్ (చిన్ని) ప్రత్యేకంగా ఆహ్వానించారు. విజయవాడలో ఘనంగా నిర్వహించనున్న శరన్నవరాత్రి ఉత్సవాలకు హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందాలని జైషాను కోరారు.

# పల్లె పండుగ 3.0కు పకడ్బందీ ఏర్పాట్లు

## క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్, ఇంటూరి నాగేశ్వరరావు, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి



వరికుంటపాడు (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లో గ్రామాల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా రూ.10 వేల కోట్ల భారీ వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతూ కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న “పల్లె పండుగ 3.0” కార్యక్రమ ఏర్పాట్లు వరికుంటపాడు మండలం, రామాపురం గ్రామంలో శరవేగంగా కొనసాగుతున్నాయి. ఈ నెల 29వ తేదీన వరికుంటపాడు మండలం, రామాపురం గ్రామంలో నిర్వహించనున్న పల్లె పండుగ--3.0 కార్యక్రమానికి సంబంధించి సభా వేదిక, పార్కింగ్, హెలిప్యాడ్ తదితర ప్రాంతాల్లో జరుగుతున్న ఏర్పాట్లను ఉదయగిరి శాసనసభ్యుడు కాకర్ల సురేష్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, మండల కూటమి ముఖ్య నాయకులతో కలిసి ఏర్పాట్ల పురోగతిని సమీక్షించారు. సభా ప్రాంగణం, పార్కింగ్, హెలిప్యాడ్, ప్రజల రాకపోకలు, భద్రతా ఏర్పాట్లు తదితర అంశాలను ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పరిశీలించారు. కార్యక్రమానికి హాజరయ్యే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా, సమన్వయంతో పూర్తి చేయాలని అధికార యంత్రాంగానికి దిశానిర్దేశం చేశారు. అలాగే కార్యక్రమ నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మౌలిక వసతుల కల్పన, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, భద్రత తదితర అంశాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి పెద్దపీట వేస్తూ, ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం చేపడుతున్న పల్లె పండుగ 3.0 కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.



# అభ్యర్థులెవరైనా గెలుపే లక్ష్యం

## కూటమి శ్రేణులకు ఎమ్మెల్యే కోటంరెడ్డి పిలుపు

నెల్లూరు రూరల్ (చైతన్యరథం): నియోజకవర్గ పరిధిలోని 32వ డివిజన్, వెంగళ రావు నగర్‌లో 4 కోట్ల రూపాయల వ్యయంతో నూతన ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్‌కు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఎన్సీసీ కాలనీ, గాంధీ నగర్, హౌసింగ్ బోర్డు కాలనీ, సంజయ్ గాంధీ నగర్, నేతాజీ నగర్, చైతన్యపురి కాలనీ, సింహపురి కాలనీలలో నాణ్యమైన కరెంటు అందించేందుకు ఈ సబ్ స్టేషన్ ఎంతో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వెల్లడించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో ప్రజలకు మౌలిక వసతుల కల్పన కోసం వందలాది కోట్ల రూపాయలతో నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. నెల్లూరు కార్పొరేషన్‌లో 72 డివిజన్లలో కూటమి అభ్యర్థులు ఘనవిజయం సాధించే విధంగా కూటమి మేయర్ అభ్యర్థి లక్ష ఓట్ల మెజారిటీతో గెలిచే విధంగా ప్రజలు తీర్పును ఇవ్వాలని ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి అభ్యర్థించారు. స్థానిక ఎన్నికల్లో కూటమి పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి, ఆ ప్రాంత అభివృద్ధికి ప్రజలందరూ మంచి ఆలోచన చేసి కూటమి అభ్యర్థులకు అండగా ఉండాలని కోరారు. పై కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పొర్లుకట్ట మీద అభివృద్ధికి బాటలు

## మంత్రి నారాయణ సుడిగాలి పర్యటన



నెల్లూరు (చైతన్యరథం): నెల్లూరు సిటీ నియోజకవర్గంలోని 48వ డివిజన్ పొర్లుకట్ట ప్రాంతంలో రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పర్యటించారు. స్థానిక ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

రూ.48 లక్షలతో సీసీ రోడ్డు, రూ.7 లక్షలతో లైటింగ్ పనులకు శంకుస్థాపన చేశారు. మహిళల విజ్ఞప్తి మేరకు 27 మరుగుదొడ్ల నిర్మాణానికి మంత్రి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. తమ సమస్యలను పరిష్కరిస్తున్న మంత్రికి మహిళలు మంగళహారతులు ఇచ్చి, పూలవర్షంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ వర్షాకాలంలో పొర్లుకట్ట ప్రాంత ప్రజలు పడుతున్న ఇబ్బందులను స్వయంగా చూశానని తెలిపారు. రోడ్డు నిర్మిస్తానని ఇచ్చిన హామీ మేరకు పనులు చేపట్టామని చెప్పారు. కనెక్టివిటీ రోడ్డు, లైటింగ్ పనులకు శంకుస్థాపన చేసినట్లు వెల్లడించారు. రోడ్డు నిర్మాణంలో ఎవరికైనా ఇబ్బంది కలిగితే న్యాయం చేస్తానని, ఇళ్లు పూర్తిగా తొలగించాల్సిన పరిస్థితి ఉంటే ప్రత్యామ్నాయంగా ఇళ్లు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. 27 మరుగుదొడ్ల నిర్మాణ పనులను రేపే ప్రారంభిస్తామని మంత్రి తెలిపారు. మరుగుదొడ్డి లేని ఇల్లు ఉండకూడదనేది ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచన అని చెప్పారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నంతకాలం నెల్లూరులో ఎవరికీ ఇబ్బంది కలగనివ్వనని, పేదల జోలికి ఎవరొచ్చినా అంగీకరించేది లేదన్నారు. ఎవరెన్ని అవరోధాలు సృష్టించినా నెల్లూరు అభివృద్ధి ఆగదని స్పష్టం చేశారు.

మున్సిపల్ ఎన్నికలు కచ్చితంగా జరుగుతాయని తెలిపారు. ఎన్నికలు జరగకపోతే 16వ ఆర్థిక సంఘం నిధులు వచ్చే అవకాశం ఉండదన్నారు. గత ప్రభుత్వ హయాంలోని నిర్ణయాల కారణంగా 23 మున్సిపాలిటీలకు 15వ ఆర్థిక సంఘం నిధులు రాలేదన్నారు. తమప్రభుత్వం అలా చేయదన్నారు.

రాజకీయాల్లోకి డబ్బు కోసం రాలేదని, ప్రజాసేవ కోసమే వచ్చానని చెప్పారు. రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ స్థానికుల రోడ్డు సమస్యను మంత్రి దృష్టికి తీసుకెళ్లిన రెండు రోజుల్లోనే శంకుస్థాపన చేయడం అభినందనీయమన్నారు. లైటింగ్ సౌకర్యంతో పాటు మరుగుదొడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేశారని తెలిపారు. నెల్లూరుపై మంత్రి నారాయణకు ఉన్న మమకారానికి ధన్యవాదాలు తెలిపారు. సొంత నిధులతోనూ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని, చెప్పిన హామీలతో పాటు చెప్పని పనులను కూడా చేసి చూపిస్తున్నారని పేర్కొన్నారు. డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలో వెయ్యి కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. పేద పిల్లల చదువులపై మంత్రి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని, రాష్ట్రంలో ఎవరూ చేయని విధంగా పేదల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని అన్నారు. నారాయణ సార్ నెల్లూరు సిటీ ఎమ్మెల్యేగా ఉండటం ప్రజల అదృష్టమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ భానుప్రతాప్, నారాయణ విద్యాసంస్థల జీఎం వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్లపాక అనూరాధ, మాజీ జెడ్పీటీసీ విజేతారెడ్డి, డివిజన్ టీడీపీ నాయకులు ఇంతియాజ్, పెంచలయ్య, జాఫర్ తదితరులు పాల్గొన్నారు.





ఒంగోలు నగరంలోని ఎమ్మెల్యే పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావేదిక కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి వచ్చిన అర్జీలను స్వీకరించిన ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు ప్రజలు వెల్లడించిన ప్రతీ సమస్యను అత్యంత ప్రాధాన్యంతో పరిశీలించి, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులతో వెంటనే చర్చించి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా సీమంతాలు

## పాల్గొన్న శంకర్ యాదవ్


తంబళ్లపల్లె (చైతన్యరథం): కురబలకోట మండలం కురబలకోట టౌన్‌లోని అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన అంగన్వాడీ ఉత్సవాలలో తంబళ్లపల్లె నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్ పాల్గొన్నారు. చిన్నారుల ఆరోగ్యం, పోషణ, ప్రాథమిక విద్యాభివృద్ధిలో అంగన్వాడీ కేంద్రాలు అందిస్తున్న సేవలను అభినందించారు. చిన్నారులతో ఆప్యాయంగా మమేకమై వారిని ఉత్సాహపరిచారు. గర్భిణులకు సీమంతం, 6నెలల చిన్నారులకి అన్నప్రాసన, శంకర్ యాదవ్ చేతుల మీదుగా జరిగింది. చిన్నారుల ఆరోగ్యకరమైన ఎదుగుదలే, సమాజ అభివృద్ధికి బలమైన పునాది అనే సందేశంతో అంగన్వాడీ సిబ్బందిని అభినందిస్తూ, చిన్నారుల సంక్షేమానికి అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, బీజేపీ కూటమి నాయకులు, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.



# స్థానిక ఎన్నికల్లో విజయమే టీడీపీ లక్ష్యం

## పాల్గొన్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు, పార్టీ పరిశీలకుడు ఏరాసు ప్రతాప్ రెడ్డి

కళ్యాణదుర్గం (చైతన్యరథం): రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కళ్యాణదుర్గం నియోజకవర్గ పరిధిలోని అన్ని స్థానాల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను గెలిపించడమే లక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో క్షేత్రస్థాయిలో పనిచేయాలని అనంతపురం జిల్లా టీడీపీ అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు పిలుపునిచ్చారు. కళ్యాణదుర్గంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే సురేంద్రబాబు, స్థానిక సంస్థల ఎన్నికల పరిశీలకుడు, మాజీ మంత్రి ఏరాసు ప్రతాప్ రెడ్డితో కలిసి పూల నాగరాజు పాల్గొని పార్టీ శ్రేణులకు ఎన్నికల సన్నద్ధతపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పూల నాగరాజు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు పార్టీకి ఎంతో కీలకమైనవని, ప్రతి గ్రామం, ప్రతి వార్డు స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసే విధంగా నాయకులు, కార్యకర్తలు ఇప్పటి నుంచే కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. గ్రామస్థాయి నుంచి పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత పటిష్టం చేయాలని, ప్రతి క్లస్టర్, యూనిట్‌లో నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయం ఉండాలని పూల నాగరాజు సూచించారు. ఎన్నికల సమయంలో మాత్రమే ప్రజల్లోకి వెళ్లకుండా నిరంతరం ప్రజలతో మమేకమై పార్టీ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి స్థానం మనకు ముఖ్యమే. పార్టీ అభ్యర్థుల విజయానికి ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త బాధ్యతగా పనిచేయాలన్నారు. సమష్టి కృషి, ఐక్యత, సమన్వయంతో కళ్యాణదుర్గం నియోజకవర్గంలో టీడీపీ బలాన్ని మరింత పెంచాలని పూల నాగరాజు అన్నారు. ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు పూర్తి స్థాయిలో సిద్ధం కావాలని, గ్రామస్థాయిలో పార్టీ కార్యక్రమాలను విస్తృతం చేయాలని సూచించారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి పార్టీకి మరింత బలమైన ప్రజా మద్దతు సాధించే దిశగా పనిచేయాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల పరిశీలకుడు, మాజీ మంత్రి ఏరాసు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సన్నద్ధతలో భాగంగా నాయకులు, కార్యకర్తలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. స్థానిక పరిస్థితులను ఎప్పటికప్పుడు అధ్యయనం చేసుకుంటూ, పార్టీ అభ్యర్థుల విజయానికి అవసరమైన కార్యాచరణను రూపొందించుకోవాలని తెలిపారు. సమావేశంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు.




# తిమ్మమ్మమర్రి వద్ద ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

## కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పిలుపు



కదిరి (చైతన్యరథం): గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో నమోదైన ప్రపంచ ప్రఖ్యాత తిమ్మమ్మ మర్రిమాను వద్ద ఆదివారం ఉదయం 9 గంటలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించనున్న ప్రపంచ పర్యాటక దినోత్సవ కార్యక్రమాన్ని కదిరి నియోజకవర్గ ప్రజలు, ప్రజాప్రతినిధులు, పర్యాటకాభిమానులు పార్టీలకు అతీతంగా పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని సత్యసాయి జిల్లా నంబులపూలకుంట మండలం తిమ్మమ్మ మర్రిమాను వద్ద ఈ కార్యక్రమాన్ని అధికారికంగా నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో నమోదైన తిమ్మమ్మ మర్రిమాను కదిరి నియోజకవర్గానికే కాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికే గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రకృతి అద్భుత విశిష్టతను దేశ, విదేశాలకు మరింతగా పరిచయం చేసేలా ప్రపంచ పర్యాటక దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.

తిమ్మమ్మ మర్రిమాను అభివృద్ధిపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి సారించారని, గతంలో ఇచ్చిన మాట మేరకు తిమ్మమ్మ మర్రిమాను వద్ద బొటానికల్ గార్డెన్ నిర్మాణానికి శంకుస్థాపన చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా తిమ్మమ్మ మర్రిమాను వద్ద పెద్దఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. పర్యాటక ప్రాధాన్యత కలిగిన ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసి, తిమ్మమ్మ మర్రిమాను ప్రత్యేకతను ప్రపంచానికి మరింతగా పరిచయం చేయడంతో పాటు కదిరి నియోజకవర్గాన్ని పర్యాటకంగా మరింత అభివృద్ధి చేసే దిశగా ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, జిల్లా ఎస్పీ సత్యకుమార్, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, ముఖ్య అతిథులు హాజరుకానున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. తిమ్మమ్మ మర్రిమాను కదిరి నియోజకవర్గ ప్రజలకు గర్వకారణమని, ప్రపంచ పర్యాటక దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని ఎమ్మెల్యే కోరారు.



# చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి : మంత్రి సవిత పిలుపు

పెనుకొండ (చైతన్యరథం): మండలంలోని రాంపురం ఎం.జె.పి. బాలికల పాఠశాలను మంత్రి సవిత సాయంత్రం తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థినుల విద్యా బోధన, వసతులు, ఇతర అంశాలను పరిశీలించిన మంత్రి, అనంతరం విద్యార్థినులు క్రీడల్లో పాల్గొంటున్న తీరును వీక్షించారు. సాయంత్రం సమయంలో విద్యార్థినులు వివిధ ఆటలు ఆడుతుండటాన్ని చూసిన మంత్రి సవిత వారితో కొద్దిసేపు ముచ్చటించారు. చదువుతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. క్రీడలు విద్యార్థుల్లో శారీరక దారుఢ్యంతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని తెలిపారు. విద్యార్థినులు చదువులోనే కాకుండా క్రీడా రంగంలోనూ ప్రతిభ

# మాటలు కాదు.. మాది చేతల ప్రభుత్వం!

## రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ

వెంకటగిరి (చైతన్యరథం): వెంకటగిరి మున్సిపాలిటీ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పేర్కొన్నారు. తిరుపతి జిల్లా వెంకటగిరిలో శుక్రవారం మంత్రి సుడిగాలి పర్యటన చేశారు. ఎమ్మెల్యే కురుగొండ్లతో కలిసి మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించి, పట్టణంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై దిశానిర్దేశం చేశారు. అనంతరం అన్నా క్యాంటీన్‌ను మంత్రి నారాయణ ఆకస్మికంగా సందర్శించారు. అక్కడ ప్రజలతో కలిసి భోజనం చేస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రారంభానికి సిద్ధంగా ఉన్న ఎస్టీబీ ప్లాంట్‌ను పరిశీలించి, పనుల పురోగతిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజల నిత్యావసరాలపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. గత ప్రభుత్వం తొలగించిన 204 అన్నా క్యాంటీన్లను తిరిగి ప్రారంభించడంతో పాటు అదనంగా మరో 70 క్యాంటీన్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం వెంకటగిరి మున్సిపాలిటీ అభివృద్ధికి కేవలం 5 కోట్లు కేటాయిస్తే, కూటమి ప్రభుత్వం రెండేళ్లలోనే 192 కోట్లు మంజూరు చేసిందని తెలిపారు. పట్టణాభివృద్ధికి సంబంధించి రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున పనులు జరుగుతున్నాయని అన్నారు. 123 మున్సిపాలిటీల అభివృద్ధికి 50 వేలకోట్లను సీఎం చంద్రబాబు నాయుడు మంజూరు చేశారన్నారు. గత ప్రభుత్వ హయాంలో మ్యాచింగ్ గ్రాంట్ విడుదల చేయకపోవడంతో కేంద్రం నుంచి వచ్చినప్పటికీ వేల కోట్ల నిధులను వినియోగించుకోలేక పోయామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆగిపోయిన పనులను తిరిగి పట్టాలెక్కిస్తున్నామని తెలిపారు. నిలిచిపోయిన నీటి సరఫరా ప్రాజెక్టులను పునరుద్ధరిస్తున్నామని, రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయన్నారు. వైసీపీ నేతలకు రాష్ట్రాన్ని పాలించడం తెలియదన్నారు. పరిపాలన చేతకాక వ్యవస్థలను నిర్వీర్యం చేశారన్నారు. సీఎం చంద్రబాబు నాయుడి అపార అనుభవంతో ఇప్పుడు అన్ని వ్యవస్థలు గాడిలో పడుతున్నాయని. ఆగిపోయిన అభివృద్ధి పనులన్నీ తిరిగి ప్రారంభమవుతున్నాయని తెలిపారు. 2014లో కేంద్రం నుంచి 5,350 కోట్ల నిధులు తీసుకొచ్చామని, వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్ర వాటా అందకపోవడంతో పనులు నిలిచిపోయాయని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం వాటిని తిరిగి వేగవంతం చేస్తోందన్నారు. గతంలో మాటలే తప్ప పనులు కనిపించలేదని, ఇప్పుడు పనులు మాట్లాడుతున్నాయన్నారు. వెంకటగిరి అభివృద్ధికి గత ప్రభుత్వం ఐదేళ్లలో 5 కోట్లు కేటాయిస్తే, రెండేళ్లలో కూటమి ప్రభుత్వం 192 కోట్లు కేటాయించిందని తెలిపారు. మాటల ప్రభుత్వానికి, చేతల ప్రభుత్వానికి ఉన్న తేడా అదే అని ఉదహరించారు.







# అమరావతిలో ఇమ్మిగ్రేషన్ ఆఫీస్!

## దేశంలో 13వ ఫారెనర్స్ రీజనల్ రిజిస్ట్రేషన్ కార్యాలయం ఏర్పాటుకు అనుమతి ఇస్తూ కేంద్ర హోం శాఖ అధికారిక గెజిట్ విడుదల

**అమరావతి కేంద్రంగా ఫారెనర్స్ రీజనల్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ ఏర్పాటుకు కేంద్ర హోం శాఖ అధికారిక గెజిట్ విడుదల చేసింది. మన దేశంలో ఏర్పాటవుతున్న 13వ ఎఫ్ఆర్ఆర్వో కేంద్రం ఇది. అమరావతిలో ఇకపై విదేశీయుల నమోదు, వీసా పొడిగింపు, క్లియరెన్సులు నేరుగా జరగనున్నాయి. ఇది అంతర్జాతీయ పెట్టుబడులు, విదేశీ నిపుణుల రాకను సులభతరం చేసి అమరావతిని గ్లోబల్ సిటీగా నిలబెట్టనుంది. అమరావతి రాజధానికి వెళ్లువెత్తనున్న విదేశీ ప్రతినిధులు, పెట్టుబడిదారులు. విదేశీయుల నమోదు, వీసా కేటగిరీ మార్పులు, రెసిడెన్సీ అనుమతులు.. అన్నీ రాజధానిలోనే పరిష్కారం కానున్నాయి. అమరావతిలోని యూనివర్సిటీలు, ఐటీ కంపెనీల విదేశీ ఫ్యాకల్టీ, విద్యార్థులకు భారీ ఊరట లభించనుంది.**

**అమరావతి (చైతన్యరథం):** నవ్యాంధ్ర రాజధాని అమరావతికి కేంద్ర ప్రభుత్వం మరో అత్యంత కీలకమైన అధికారిక గుర్తింపు కల్పించింది. అమరావతి కేంద్రంగా సరికొత్తగా 'ఫారెనర్స్ రీజనల్ రిజిస్ట్రేషన్ ఆఫీస్' (FRRO) ఏర్పాటుకు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ అధికారిక గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. గతంలో ఉన్న నిబంధనలకు సవరణలు చేశారు. గతంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిసా రాష్ట్రాలకు సంబంధించిన విదేశీయుల నమోదు, ఇమ్మిగ్రేషన్ వ్యవహారాలన్నీ హైదరాబాద్‌లోని ఎఫ్ఆర్ఆర్వో అధికార పరిధిలో ఉండేవి. తాజాగా కేంద్ర హోం శాఖ ఉత్తర్వుల సవరణతో హైదరాబాద్ ఎఫ్ఆర్ఆర్వో పరిధి నుంచి ఆంధ్రప్రదేశ్‌ను పూర్తిగా వేరు చేస్తూ, అమరావతికి స్వతంత్ర హోదా కల్పించారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా కేవలం 12 ప్రధాన మెట్రో నగరాల్లో మాత్రమే ఈ కేంద్రాలు సేవలందిస్తుండగా, ఇప్పుడు అమరావతి 13వ ఎఫ్ఆర్ఆర్వో కార్యాలయంగా రికార్డులకెక్కింది. ఢిల్లీ, ముంబై, బెంగళూరు వంటి మెట్రో నగరాల సరసన అమరావతి చేరడం గర్వకారణం.

ఈ నూతన కార్యాలయం ఏర్పాటుతో విదేశీ పర్యాటకులు, పెట్టుబడిదారులు, నిపుణులు, విద్యార్థుల నమోదు ప్రక్రియ అత్యంత వేగవంతం కానుంది. ఇప్పటివరకు చిన్న పని కోసమైనా హైదరాబాద్ లేదా చెన్నై నగరాలకు ప్రయాణించాల్సిన శ్రమ, కాలయాపన విదేశీ ప్రతినిధులకు పూర్తిగా తప్పనున్నాయి. అమరావతి పరిధిలో ఏర్పాటవుతున్న ప్రతిష్టాత్మక విద్యా సంస్థలు, అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలు, పరిశోధనా కేంద్రాలు, ఐటీ కంపెనీల్లో పనిచేసే విదేశీ నిపుణులు, ఫ్యాకల్టీ, విద్యార్థులకు స్థానికంగానే అనుమతులు లభిస్తాయి. ఇమ్మిగ్రేషన్ అనుమతుల ప్రక్రియ సులభతరం కావడం వల్ల అంతర్జాతీయ నాలెడ్జ్ హబ్‌గా ఎదగడానికి అవసరమైన వేదిక అమరావతిలో సిద్ధమవుతుంది.

గ్లోబల్ ఇన్వెస్టర్లు ఎక్కడైనా పెట్టుబడులు పెట్టేందుకు ప్రశాంతమైన వాతావరణంతో పాటు శీఘ్రగతిన లభించే అధికారిక సేవలను కోరుకుంటారు. అమరావతిలోనే నేరుగా ఎఫ్ఆర్ఆర్వో అందుబాటులోకి రావడం వల్ల బహుళ జాతి కంపెనీల స్థాపన, ఒప్పందాల క్లియరెన్సులు శరవేగంగా జరుగుతాయి. అంతేగాక విదేశీ ప్రయాణికులు, వ్యాపారవేత్తల రద్దీ పెరుగుతుంది. విదేశీ దౌత్యవేత్తలు, సాంస్కృతిక బృందాలు, వాణిజ్య ప్రతినిధుల రాకపోకలు అధికంగా జరుగుతాయి. తద్వారా అమరావతి అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన నవ నగరంగా వేగంగా అభివృద్ధి చెందడానికి ఈ ఎఫ్ఆర్ఆర్వో కేంద్రం ఒక ప్రధాన చోదక శక్తిగా మారనుంది.

# పెన్సిల్వేనియాలో రక్తదాన శిబిరం




**పెన్సిల్వేనియా/డెలావేర్:** ఆంధ్రప్రదేశ్ అమెరికన్ అసోసియేషన్ (AAA) పెన్సిల్వేనియా, డెలావేర్ విభాగం అమెరికన్ రెడ్‌క్రాస్ సహకారంతో డౌనింగ్‌టౌన్, పెన్సిల్వేనియాలో రక్తదాన శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించింది. దీనికి ఆంధ్రప్రదేశ్ అమెరికన్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు హరి మోటుపల్లి సహకారం అందించారు. పెన్సిల్వేనియా, డెలావేర్ విభాగం కొత్త నాయకత్వ బృందం హారిక పెద్దిరెడ్డి, హేమంత్ దొమ్మరాజు, తేజోప్రకాశ్ రెడ్డివారి, దివ్య కీర్తి మలినేని ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరానికి ప్రవాసుల నుంచి విశేష స్పందన లభించింది. ఎంతో మంది దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేసి ఈ గొప్ప సేవా కార్యక్రమానికి మద్దతు అందించారు. శిబిరం విజయవంతం కావడానికి సహకరించిన దాతలు, వాలంటీర్లు, సమన్వయకర్తలకు ఆంధ్రప్రదేశ్ అమెరికన్ అసోసియేషన్ నాయకత్వ బృందం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసింది. 'మనమంతా కలిసి ప్రాణాలను కాపాడదాం.. సమాజంలో మార్పు తీసుకువద్దాం. ఐక్యత, సేవాభావం, సమాజ శ్రేయస్సే మా లక్ష్యం' అని సంస్థ పెన్సిల్వేనియా, డెలావేర్ విభాగం నాయకత్వ సభ్యులు పేర్కొన్నారు.










# రియాద్‌లో 'సాటా' ఆధ్వర్యంలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

## గల్ఫ్‌లో తెలుగు ప్రవాసుల పాత్ర ప్రశంసనీయం: భారత రాయబారి విపుల్

**రియాద్:** గల్ఫ్ దేశాల్లో నివసిస్తున్న భారతీయుల్లో సౌదీ అరేబియాలో ఉన్న తెలుగు ప్రవాసుల పాత్ర అత్యంత ప్రముఖమైనదని సౌదీలోని భారత రాయబారి విపుల్ పేర్కొన్నారు. గల్ఫ్ ప్రాంతంలోని భారతీయుల్లో తెలుగు ప్రజలు ప్రత్యేక విశిష్టత కలిగి ఉన్నారన్నారు. తెలుగు ప్రవాసీ సంఘం (సౌదీ అరేబియా తెలుగు అసోసియేషన్-సాటా) ఆధ్వర్యంలో రియాద్ నగరంలో 'తెలుగు భాషా దినోత్సవ' వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భారత రాయబారి విపుల్ మాట్లాడుతూ... సౌదీలో తాను చూసినంత క్రియాశీలక తెలుగు సమాజాన్ని మరెక్కడా చూడలేదని, గల్ఫ్ దేశాలన్నింటిలోనూ భారతీయులం దరికీ తెలుగు ప్రవాసులు ఆదర్శంగా నిలుస్తున్నారని వ్యాఖ్యానించారు. ఇక్కడ నివసించే తెలుగువారు కేవలం సాంస్కృతిక కార్యక్రమాలకే పరిమితం కాకుండా, అనేక సేవా కార్యక్రమాల్లో ముందంజలో ఉంటూ మాతృ భూమికి నిజమైన సేవలు అందిస్తున్నారని విపుల్ కొనియాడారు. ఈ సందర్భంగా 'సాటా' ప్రతినిధులు రంజిత్ చిత్తలూరి, జానీ బాషా, ముజ్జమ్మీల్ షేక్, సుచరిత, చేతన, ఎర్రన్న, యాకూబ్, నాగరాజు, సత్తిబాబు తదితరులు తమ అసోసియేషన్ ద్వారా చేపడుతున్న వివిధ సేవా, సాంస్కృతిక కార్యకలాపాలను వివరించారు.

పరాయి దేశంలో పిల్లలను మానసికంగా అభివృద్ధి చేయాలని, సమాజంతో పోటీపడే విధంగా తీర్చిదిద్దాలని ప్రవాసీ ప్రముఖులు మోబీన్, ప్రశాంత్ లోకే విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ప్రేరణ టోస్ట్ మాస్టర్ బాల, బాలికల కోసం నెలకొల్పిన జవేల్ క్లబ్‌లో చేరడం ద్వారా ఆత్మవిశ్వాసంతో పిల్లలు మాట్లాడే తీరు గురించి వారు వివరించారు. అక్షయ, రితిక అనే బాలికలు సభా వేదికపై ప్రసంగించిన తీరుకు సభికులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు.

సాటా అంటే సహజంగా గుర్తుకు వచ్చేది సాధికార మహిళలు మాత్రమే. మహిళా నాయకురాళ్లు సుచరిత, చేతన, రమ్య, ఉషా, సింధూ, మాధవిలత, పెద్ద భారతి, శ్రీ దేవి, పోకూరి కవిత, లావణ్య, చందన, కాకమూరి లక్ష్మి, కవిత సత్తిబాబు, చిన్న భారతీలు కార్యక్రమ నిర్వహణను సమన్వయం చేశారు. గోధాశ్రీ, శ్రీనివాస్ చరణ్... చిన్నారుల నృత్య కార్యక్రమానికి మార్గనిర్దేశం చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రతిసారీ దర్శకత్వం వహించే మండవ అక్షిత ఈసారి రియాద్‌లో లేకపోవడంతో ఆమె వెలితి కనిపించింది.

ప్రముఖ గాయకులు రఘు కుంచె, మాళవికలు పాడిన పాటలకు యువత ఉర్రూతలూగారు, కేరింతలు కొట్టారు. విరామం లేకుండా చిన్నారులు వేసిన చిందులకు వారి తల్లిదండ్రులు మురిసిపోయారు. షౌకత్, నాగార్జున, నరేంద్ర, నాజిం, హబీబ్ బృందం వచ్చిన అతిథులందరికీ స్వాగతం పలికింది.

భారతదేశంలో కంటే కూడా ఉత్సాహభరితంగా, ఉద్వేగభరితంగా సౌదీలో క్రికెట్ పోటీలు సాగుతాయి. తెలుగు భాషా దినోత్సవ వేడుకలకు ముందు రెండు వారాలు అత్యంత ఆసక్తికరంగా సాటా క్రికెట్ కప్‌ను రియాద్ నగరంలోని ప్రఖ్యాత స్పోర్ట్స్ దుకాణమైన స్పోర్ట్స్ సెంట్రల్ సౌజన్యంతో నిర్వహించగా విజేతలకు ఈ సందర్భంగా బహుమతులు ప్రదానం చేశారు. నెల్లూర్ ఎక్స్‌ప్రెస్ జట్టు విజేతగా నిలిచింది.

సభికులందరికీ మూడు పూటలా భోజనం వడ్డించారు. పక్కా పల్లెరుచితో నోరూరించే కమ్మని తెలుగు వంటకాలు చేసే ఆతిథ్యం గ్రూప్ ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రత్యేకంగా తెప్పించిన గోంగూర సహా వివిధ రకాల భోజనాలు వడ్డించింది. రెండు వేల మందికి భోజన వసతి ఏర్పాటు చేసినా సరిపోకపోవడంతో అదనపు వంటలు చేసి వడ్డించామని నిర్వాహకులు తెలిపారు. ఎడారి ప్రాంతాల్లో నివసిస్తున్న అనేక తెలుగు ప్రవాసీ కుటుంబాలు వందల కిలోమీటర్ల దూరం నుంచి ప్రయాణించి వచ్చి ఉదయం నుంచి రాత్రి వరకు కొనసాగిన వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.



# గుండారాజ్యం నుంచి గ్లోబల్ హబ్‌గా యూపీ

## సీఎం యోగీకి కేంద్ర హోం మంత్రి అమిత్ షా కితాబు





ఉత్తర్ ప్రదేశ్‌లో గతంలో రాజ్యమేలిన మాఫియాను భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం పూర్తిగా తుడిచిపెట్టేసిందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. ఇప్పుడు పరిశ్రమలు, పెట్టుబడులకు ఎంతో అనుకూలమైన వాతావరణాన్ని యోగీ సర్కారు సృష్టించిందని అమిత్ షా చెప్పారు. శుక్రవారం నోయిడాలో నిర్వహించిన 'యూపీ ఇంటర్నేషనల్ ట్రేడ్ షో 2026' ప్రారంభోత్సవంలో అమిత్ షా ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కేంద్ర హోంమంత్రి యూపీలో 2017కి ముందున్న పరిస్థితులను, యోగి ఆదిత్యనాథ్ ముఖ్యమంత్రి అయిన తర్వాత జరిగిన మార్పులను ప్రస్తావించారు. '2017కి ముందు రాష్ట్రంలో మాఫియా పాలన నడిచేది. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి యోగి ఆదిత్యనాథ్ సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత శాంతిభద్రతలను పునరుద్ధరించారు. రౌడీయిజం, మాఫియా మూలాలను ఉపేక్షించకుండా తొలగించడమే రాష్ట్రంలో భారీ పెట్టుబడులకు కారణం' అని అమిత్ షా తెలిపారు. '2013లో అప్పటి సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) ప్రభుత్వం పరిశ్రమలను ఆకర్షించడానికి ఒక ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్ ఏర్పాటు చేయాలనుకుంది. కానీ లఖ్‌నవూలో శాంతిభద్రతలు క్షీణించడంతో ఆ కార్యక్రమాన్ని ఢిల్లీకి తరలించాల్సి వచ్చింది. అధికారులు కూడా లఖ్‌నవూ వాతావరణం బాగోలేదని ఒప్పుకున్నారు. కానీ ఇప్పుడా పరిస్థితి పూర్తిగా మారింది' అని అమిత్ షా వ్యాఖ్యానించారు. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్రంలో యోగి ఆదిత్యనాథ్ నాయకత్వంలోని 'డబుల్ ఇంజిన్' ప్రభుత్వం వల్లే ఈ అద్భుత పరివర్తన సాధ్యమైందని అమిత్ షా కొనియాడారు. ఈ భద్రత, స్థిరత్వం వల్లే ఉత్తర్ ప్రదేశ్ 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోందన్నారు.



# ఛత్తీస్‌గఢ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

## ట్రక్, పికప్ వాహనం ఢీ.. ఆరుగురు మృతి.. ఏడుగురికి గాయాలు

ఛత్తీస్‌గఢ్‌లోని బలోద్ జిల్లాలో శుక్రవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ధమతరి, కంకేర్ మధ్య జాతీయ రహదారి 30పై మార్కటోలా ఘాట్ సమీపంలో వరి ధాన్యం లోడుతో వెళ్తున్న ట్రక్కు, డీజే సిస్టమ్‌తో వెళ్తున్న పికప్ వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆరుగురు మృతి చెందగా, మరో ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాద తీవ్రతకు పికప్ వాహనంతో పాటు అందులోని డీజే పరికరాలు కూడా ధ్వంసమయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. బలోద్ జిల్లాలోని పురూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ప్రమాదం జరిగినట్లు అధికారులు తెలిపారు. ఘటనపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాదానికి దారితీసిన పరిస్థితులు, వాహనాల వేగం తదితర అంశాలపై వివరాలు సేకరిస్తున్నారు. ఈ ఘటనలో ఆరుగురు మృతి చెందగా, ఏడుగురు గాయపడినట్లు బలోద్ అదనపు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ చంద్రకాంత్ గోవర్ల ధృవీకరించారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలను పోలీసులు దర్యాప్తు అనంతరం వెల్లడించనున్నారు.

# అప్పర్ భద్రపై సుప్రీంలో కీలక ముందడుగు

## ఏడు అంశాలపై విచారణ జరపాలని ధర్మాసనం నిర్ణయం



కృష్ణా జలాల వివాదాల ట్రైబ్యునల్ (కేడీడబ్ల్యు) అవార్డు పరిధిలో లేని కర్ణాటక అప్పర్ భద్ర ప్రాజెక్టు నిర్మాణంపై సుప్రీంకోర్టులో దాఖలైన కీలక కేసులో విచారణాంశాలు ఖరారయ్యాయి. ప్రాజెక్టు నిర్మాణాన్ని సవాల్ చేస్తూ కర్ణాటక ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దాఖలు చేసిన ఒరిజినల్ సూట్‌లో ప్రధానంగా ఏడు అంశాలపై విచారణ జరపాలని సర్వోన్నత న్యాయస్థానం నిర్ణయించింది. ఈ మేరకు ఏపీ, కర్ణాటక రాష్ట్రాలు ఉమ్మడిగా సమర్పించిన ముసాయిదా ప్రతిపాదనలను పరిగణనలోకి తీసుకుంది. విచారణాంశాలు ఖరారైన నేపథ్యంలో తదుపరి న్యాయ ప్రక్రియపై జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ అగస్టీన్ జార్జ్ మసీహ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. వాద ప్రతివాదులంతా సంబంధిత సాక్ష్యాధారాలను, డాక్యుమెంట్లను, అఫిడవిట్లను ఎనిమిది వారాల్లోగా న్యాయస్థానానికి సమర్పించాలని ఆదేశించింది. పత్రాల మార్పిడి ప్రక్రియను కూడా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఇరు రాష్ట్రాలను ఆదేశించింది. తదుపరి విచారణను 8 వారాలకు వాయిదావేసింది. కృష్ణా ట్రిబ్యునల్ కేటాయింపులు, అవార్డు పరిధిని దాటి కర్ణాటక ప్రభుత్వం అప్పర్ భద్ర ప్రాజెక్టు నిర్మాణం చేపడుతోందని పేర్కొంటూ ఏపీ ప్రభుత్వం 2023లో సుప్రీంకోర్టులో ఒరిజినల్ సూట్ దాఖలు చేసింది. ఇరుపక్షాల వాదనలు సమగ్రంగా వినేందుకు తొలుత విచారణాంశాలను ఖరారు చేయాలని గత ఏడాది డిసెంబరులో కోర్టు సూచించింది. దీంతో ఏపీ, కర్ణాటక రాష్ట్రాల న్యాయవాదులు చర్చించుకుని 7అంశాలతో ముసాయిదా సిద్ధం చేశారు. దానిని కోర్టు పరిగణనలోకి తీసుకుంది. త్రిసభ్య ధర్మాసనం విచారణ సందర్భంగా తెలంగాణ తరఫున న్యాయవాది హాజరై.. విచారణాంశాల్లో కొత్తగా ఒక అంశాన్ని చేర్చాలని కోరారు. దీనిపై ఏపీ, కర్ణాటక తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశాయి. ధర్మాసనం తెలంగాణ వినతిని తిరస్కరించింది. అభ్యంతరాలు ఉంటే విడిగా ఇంప్లీడ్ పిటిషన్ దాఖలు చేసుకోవాలని సూచించింది.

# కేదార్‌నాథ్‌లో పర్యాటకుల రద్దీతో రోజురోజుకూ పెరుగుతున్న చెత్తాచెదారం

ప్రముఖ శైవక్షేత్రమైన కేదార్‌నాథ్‌లో పర్యాటకుల రద్దీతో రోజురోజుకూ చెత్తాచెదారం ఎక్కువైపోతోంది. యాత్రికుల రద్దీ ప్రభావంతో ఈ ఏడాది ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు కేవలం ఐదు నెలల్లోనే సుమారు 50.30 మెట్రిక్ టన్నుల చెత్త పేరుకుపోయింది. గత మూడేళ్లలో ఎన్నడూలేని విధంగా ఇంత భారీగా వ్యర్థాలు పేరుకుపోవడం ఆందోళన కలిగిస్తోంది. ఉత్తర్‌ప్రదేశ్‌లోని నొయిడాకు చెందిన అమిత్ గుప్తా అనే వ్యక్తి సమాచార హక్కు చట్టం(ఆర్‌టీఐ) కింద కోరిన వివరాల మేరకు కేదార్‌నాథ్ నగర్ పంచాయతీ కార్యాలయం ఇచ్చిన సమాధానంలో ఈ వివరాలు వెల్లడయ్యాయి. గణాంకాల ప్రకారం.. కేదార్‌నాథ్‌లో 2023లో 32.58 టన్నులు, 2024లో 26.10 టన్నులు, 2025లో 21.40 టన్నుల వ్యర్థాలు నమోదయ్యాయి. అయితే.. ఈ ఏడాది ఏప్రిల్, ఆగస్టు నెలల్లోనే అది 50.30 టన్నులకు చేరింది. ఈ పరిమాణం 2023 ఏడాది మొత్తంతో పోలిస్తే సుమారుగా 54 శాతం ఎక్కువ కాగా.. 2024తో పోలిస్తే 93 శాతం, 2025తో పోలిస్తే ఏకంగా 135 శాతం అధికం కావడం గమనార్హం. ఈ ఏడాది నెల వారీగా చూస్తే.. ఏప్రిల్‌లో 1.7 టన్నుల వ్యర్థాలు నమోదవ్వగా.. మే నెలలో యాత్రికుల రద్దీ పెరగడంతో అది ఒక్కసారిగా 16.3 టన్నులకు చేరింది. జూన్‌లో 11.5 టన్నులు, జూలైలో 10.5 టన్నులు, ఆగస్టులో 10.3 టన్నుల చెత్త పేరుకుపోయింది. ఈ వ్యర్థాల ద్వారా ఇప్పటివరకు సుమారు 20 మెట్రిక్ టన్నుల ప్లాస్టిక్ వెలువడినట్లు తెలుస్తోంది. ఇందులో 18.5 టన్నులు(సుమారు 92.5 శాతం) ప్రాసెస్ చేసినట్లు అధికారులు తెలిపారు. మరో 1.5 టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు అలాగే ఉన్నాయని చెప్పారు. కేదార్‌నాథ్‌లో చెత్త నిర్వహణ కోసం 30 వేల చదరపు అడుగుల ల్యాండ్‌ఫిల్ సామర్థ్యం ఉన్నట్లు అక్కడి పంచాయతీ కార్యాలయం వెల్లడించింది. ప్రస్తుతం.. అందులో 28 వేల చదరపు అడుగుల స్థలం మిగిలుందని పేర్కొంది. ఐదేళ్ల కాలంలో అక్కడ 4 ల్యాండ్‌ఫిల్స్ నిర్మించినట్లు తెలిపింది. ఇక యాత్రికుల విషయానికొస్తే ఈ ఏడాది ఇప్పటివరకు సుమారు 15 లక్షల మంది యాత్రికులు కేదార్‌నాథ్‌ను సందర్శించినట్లు సమాచారం. ఏటా యాత్రికులు, పర్యాటకుల సంఖ్య పెరుగుతుండటంతో వ్యర్థాల పరిమాణం కూడా గణనీయంగా పెరుగుతోంది.



# సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌పై సుప్రీం కోర్టులో పిల్



ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌పై సుప్రీంకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలైంది. కీలక నిర్ణయాలను సీఈసీ ఏకపక్షంగా తీసుకున్నారని ఆరోపిస్తూ మీడియాలో వచ్చిన రిపోర్టుల ఆధారంగా శైలేంద్రమణి త్రిపాఠి అనే అడ్వొకేట్ ఈ పిల్ వేశారు. ఇద్దరు ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధూ, వివేక్ జోషిని సంప్రదించకుండా సీఈసీ జ్ఞానేశ్ కుమార్ నిర్ణయాలు తీసుకున్నారని, అలా చేయడం రాజ్యాంగ విరుద్ధమని త్రిపాఠి పేర్కొన్నారు. సీఈసీ తీసుకున్న నిర్ణయాలన్నీ తప్పుల తడక అని ఆరోపించారు. ఆయన తీసుకున్న నిర్ణయాలన్నింటినీ చట్టవ్యతిరేకంగా ప్రకటించాలని, అలాగే ఫాం6ను తిరిగి తీసుకురావాలని ఆయన కోరారు.

**మిగిలిన ఇద్దరినీ కాదని ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని వ్యాజ్యం**

ఇక ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) సమయంలో ఓటరు జాబితాల నుంచి 13 కోట్ల మంది ఓటర్లను తొలగించారని, ఆ వ్యవహారంపైనా ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) తో విచారణ చేయాలని డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో వైఫల్యం, నిర్లక్ష్యానికిగాను ప్రజా ప్రాతినిధ్య చట్టం కింద సీఈఓ జ్ఞానేశ్ కుమార్, సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ మనీష్ గార్గ్, డైరెక్టర్ జనరల్ (ఐటీ) సీమా ఖన్నాను ప్రాసిక్యూట్ చేయాలని కోరారు. ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) పై ఇద్దరు ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధూ, వివేక్ జోషి అభ్యంతరాలు వ్యక్తం చేసినా సీఈసీ జ్ఞానేశ్ కుమార్ పట్టించుకోలేదంటూ ఓ ఆంగ్ల ప్రతిక ఇటీవలే కథనం వెలువరించిన సంగతి తెలిసిందే. ఆ పత్రిక కథనం తర్వాత అడ్వొకేట్ శైలేంద్రమణి త్రిపాఠి సుప్రీంకోర్టులో పిల్ వేశారు. ఇక సర్ ప్రక్రియతో పాటు ఫాం6కు మార్పులు చేయడం, ఓటర్ల జాబితా నిర్వహణకు సంబంధించి ఆ ఇద్దరు ఎన్నికల కమిషనర్లు 14 సార్లు అభ్యంతరాలు వ్యక్తం చేయగా సీఈసీ పట్టించుకోలేదని ఆ కథనం పేర్కొంది. ఆ ఇద్దరు కమిషనర్లకు తెలియకుండానే సీఈసీ నిర్ణయాలు తీసుకున్నారని కథనం వెల్లడించింది.

## సత్తా చాటిన గుల్వీర్ సింగ్.. భారత్‌కు రజతం




ఆసియా క్రీడల్లో భారత అథ్లెట్ గుల్వీర్ సింగ్ రజత పతకం సాధించాడు. శుక్రవారం జరిగిన పురుషుల 10వేల మీటర్ల ఫైనల్లో 28:29.38 సెకన్లలో రేసును పూర్తిచేసి రెండో స్థానంలో నిలిచాడు. దీంతో ఆసియా క్రీడల్లో గుల్వీర్ ఖాతాలో రెండో పతకం చేరింది. 2022లో జరిగిన ఆసియా క్రీడల్లో గుల్వీర్ 10వేల మీటర్ల విభాగంలో కాంస్య పతకం సాధించాడు. నాలుగేళ్ల తర్వాత అదే విభాగంలో తన ప్రదర్శనను మెరుగుపరుచుకుని రజతం సొంతం చేసుకున్నాడు. ఈ ఏడాది అంతర్జాతీయ వేదికలపై నిలకడగా రాణిస్తున్న గుల్వీర్‌కు ఇది మరో కీలక పతకంగా నిలిచింది. 2026 కామన్వెల్త్ క్రీడల్లోనూ గుల్వీర్ సత్తా చాటిన సంగతి తెలిసిందే. 10వేలు, 5వేల మీటర్లలో కాంస్య పతకం సాధించాడు. దీంతో ఈ ఏడాది ప్రధాన బహుళ క్రీడా ఈవెంట్లలో అతడి పతకాల సంఖ్య నాలుగుకు చేరింది.

## టేబుల్ టెన్నిస్ మిక్స్‌డ్ డబుల్స్‌లో కాంస్యం



ఆసియా క్రీడల్లో టేబుల్ టెన్నిస్ మిక్స్‌డ్ డబుల్స్‌లో భారత ద్వయం అదరగొట్టింది. మనుష్ షా, దియా చిటాలే చైనా జంటను చిత్తు చేసి కాంస్యంతో మురిసింది. చైనా జంట వాంగ్ చుకిన్-సున్ ఇంక్షా ధాటికి మనుషా, దియా సమాధానం ఇవ్వలేకపోయారు. మ్యాచ్‌లో సంపూర్ణ ఆధిపత్యం చెలాయించిన చైనా జోడీ.. 11-5, 11-8, 11-8తో గెలుపొంది ఫైనల్లో అడుగుపెట్టింది.

# 'గురి'పెట్టారు... స్వర్ణం, రజత పట్టారు

టోక్యో: ఆసియా క్రీడల షూటింగ్ విభాగంలో భారత షూటర్లు సంచలన ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మిశ్రమ (మిక్స్‌డ్) టీమ్ ఈవెంట్‌లో భారత జంట కమల్‌జీత్, సురుచి సింగ్ అద్భుత ప్రతిభ కనబరిచి దేశానికి స్వర్ణ పతకం అందించారు. ఈ క్రీడల్లో భారత్‌కు ఇది రెండో పసిడి పతకం. ఈ విభాగం మెడల్ రౌండ్‌లో మొత్తం నాలుగు జోడీలు ఫైనల్స్‌కు అర్హత సాధించగా కమల్‌జీత్-సురుచి జంట ఏకంగా 484.6 పాయింట్లు సాధించి అగ్రస్థానంలో నిలిచి పసిడిని కైవసం చేసుకుంది. మరోవైపు పురుషుల 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్స్ టీమ్ ఈవెంట్‌లో భారత త్రయం ఐశ్వరీ ప్రతాప్ సింగ్ తోమర్, రుద్రాంక్ష్ పాటిల్, నీరజ్‌కుమార్ మెరుగైన ప్రదర్శనతో రజత పతకం సాధించారు. ఫైనల్లో భారత షూటర్లు మొత్తం 1762 పాయింట్లు సాధించగా చైనా జట్టు 1766 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచి స్వర్ణాన్ని గెలుచుకుంది. కేవలం నాలుగు పాయింట్ల తేడాతో భారత్‌కు తృటిలో పసిడి పతకం చేజారింది.



# పోల్ వాల్ట్‌లో నవశకం

### తొలి పతకంతో చరిత్ర సృష్టించిన బరానిక

ప్రతిష్ఠాత్మక ఆసియా క్రీడల్లో భారత అథ్లెట్లు అదుర్స్ అనిపిస్తున్నారు. ఒకరిద్దరు విఫలమైనా.. మిగతావారు మాత్రం అంచనాలు అందుకుంటూ పతకాలు కొల్లగొడుతున్నారు. భరణికా ఎలంగోవన్ చరిత్రాత్మక పతకం సాధించింది. ఆసియాడ్‌లో ఎన్నడూ పతకం గెలవని పోల్‌వాల్ట్‌లో అద్భుతం చేసి కాంస్యంతో మెరిసింది. తద్వారా ఈ ఆటలో మన దేశానికి మొట్టమొదటి పతకం అందించిన అథ్లెట్‌గా అవతరించిందీ 29ఏళ్ల తమిళ వనిత.

జపాన్‌లోని నగోయాలో శుక్రవారం జరిగిన ఫైనల్లో అబ్బురపరిచే విన్యాసం చేసింది భరణికా. ఒత్తిడిని జయించి.. గుండెనిండా ఆత్మవిశ్వాసంతో 4.15 మీటర్ల ఎత్తు దూకింది. దాంతో.. మూడో స్థానం ఖాయమవ్వగా.. ఈ విభాగంలో భారత్‌కు మొట్టమొదటి పతకం వచ్చింది. జాతీయ స్థాయిలో రికార్డులు నెలకొల్పిన బరానిక ఈసారి ఆసియాడ్‌లో అసాధ్యాన్ని సుసాధ్యం చేసింది. దాంతో.. ప్రస్తుతం ఈ తమిళ మహిళ పేరు నెట్టింట మార్మోగిపోతోంది.




# షాట్‌పుట్‌లో మన్‌ప్రీత్ 'కంచు మోత

నగోయా: జపాన్‌లో జరుగుతున్న ఆసియా క్రీడల్లో భారత షాట్‌పుటర్ మన్‌ప్రీత్ కౌర్ మెరిసింది. అంచనాలు నిలబెట్టుకున్న ఆమె మహిళల విభాగంలో కాంస్యం కొల్లగొట్టింది. శుక్రవారం ఫైనల్లో ఇనుప గుండును 17.17 మీటర్ల దూరం విసిరిన మన్‌ప్రీత్ కంచు మోత మోగించి మువ్వన్నెల జెండాను రెపరెపలాడించింది ఆసియాడ్ మహిళల షాట్‌పుట్‌లో పతకం సాధించిన మూడో భారత మహిళగా చరిత్ర లిఖించింది. ఆమె కంటే ముందు.. బర్బరా వెబ్‌స్టర్ (1951లో), కిరణ్ బలియన్ (2023లో) కాంస్యాలతో మెరిశారు. మన్‌ప్రీత్ పోడియంపై నిల్చోగా.. ఇదే విభాగంలో కృష్ణ జయశంకర్ మీనన్ 16.5 మీటర్ల దూరంతో ఐదో స్థానంతో సరిపెట్టుకుంది.



# వరల్డ్ కప్‌లో 'ఆ ఇద్దరు' చాలా ముఖ్యం

ఐసీసీ పురుషుల వన్డే ప్రపంచ కప్-2027 సన్నాహకాల్లో ఉన్న భారత జట్టు స్వదేశంలో వెస్టిండీస్‌తో సిరీస్ ఆడనుంది. ఆదివారం తిరువనంతపురంలో తొలి మ్యాచ్‌తో మూడు వన్డేల సిరీస్ మొదలవ్వనుంది. వరల్డ్ కప్‌లో టీమిండియా కాంబినేషన్ల కూర్పు కోసం ఇదే సరైన సమయం. దాంతో హెడ్ కోచ్ గౌతం గంభీర్ మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశాడు. జియో హాట్‌స్టార్ ఇంటర్వ్యూలో ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా, ప్రధాన పేసర్ జస్ప్రీత్ బుమ్రా గురించి చెప్తూ... వచ్చే ఏడాది దక్షిణాఫ్రికాలో వారిద్దరూ జట్టుకు చాలా ముఖ్యమన్నాడు గౌతీ.

వచ్చే ఏడాది వన్డే ప్రపంచ కప్ స్క్వాడ్‌లో ఉండేది ఎవరనేది ఉత్కంఠ రేపుతోంది. సీనియర్లు, జూనియర్లతో పటిష్టమైన బృందం ఎంపిక ప్రక్రియను భారత కోచ్ గౌతం గంభీర్, కెప్టెన్ శుభ్‌మన్ గిల్ కసరత్తు ఆరంభించారు. ప్రస్తుతం సన్నాహక సిరీస్‌లపై దృష్టి సారించిన టీమిండియా.. స్వదేశంలో విండీస్‌ను ఢీకొడుతోంది. ఆదివారం తొలి వన్డే జరుగున్నందున హెడ్ కోచ్ గంభీర్ జియో హాట్‌స్టార్ ఇంటర్వ్యూలో సీనియర్లు హార్దిక్ పాండ్యా, జస్ప్రీత్ బుమ్రా గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. టీ20 ఓపెనర్ సంజూ శాంసన్‌పై వేటు వేయడం తన కోచింగ్ కెరీర్లో తీసుకున్న కఠిన నిర్ణయమన్నాడు. 'వరల్డ్ కప్ వంటి మెగా టోర్నీకి సగం ఫిట్‌నెస్‌తో వెళ్లలేం. హార్దిక్ పాండ్యా, జస్ప్రీత్ బుమ్రాలు దక్షిణాఫ్రికాలో భారత జట్టుకు చాలా కీలకం. చాలా కొన్ని జట్లకు మాత్రమే హార్దిక్ లాంటి ఆటగాడు ఉన్నాడు. అతడు పది ఓవర్లు బౌలింగ్ చేయగలడు. 6, 7 స్థానాల్లో విలువైన పరుగులు చేస్తాడు. అందుకని మా ఫోకస్ అంతా అతడిమీదే. అయితే.. మెగా టోర్నీకి ముందు అతడు మరిన్ని మ్యాచ్‌లు ఆడాలి. ఐపీఎల్ 19వ సీజన్ తర్వాత పాండ్యా పెద్దగా క్రికెట్ ఆడలే. వన్డేల విషయంలో.. అతడిని తీసుకోవాల్సి వస్తే.. కచ్చితంగా సన్నద్ధత సరిపోదు. పాండ్యా టీ20లు ఆడేసి.. వన్డేల్లోకి వస్తాడు. కానీ వరల్డ్ కప్ ముందు సరిపోను గేమ్ టైమ్ ఉండడం చాలా చాలా ముఖ్యం.' అన్నాడు గంభీర్





# జిన్‌పింగ్‌కు ఘన ఆతిథ్యం

**వైట్‌హౌస్‌లో ప్రత్యేక విందు ఇచ్చిన ట్రంప్**





వాషింగ్టన్: అమెరికా పర్యటనకు విచ్చేసిన చైనా అధినేత షీ జిన్‌పింగ్, ఆయన సతీమణి పెంగ్ లియువాన్‌లకు అగ్రరాజ్య అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, మెలానియా దంపతులు అధికారిక విందు ఇచ్చారు. వైట్‌హౌస్‌లోని ఈస్ట్ రూమ్‌లో జరిగిన ఈ విలాసవంతమైన విందులో జిన్‌పింగ్ కోసం అమెరికన్, చైనీస్ రుచుల కలయికతో కూడిన ప్రత్యేక వంటకాలను సిద్ధం చేశారు.

మెనూ విశేషాలు:

మెయిన్ కోర్సులో నువ్వులతో చేసిన బాస్ (చేప), క్రిస్పీ బోక్ చోయ్ (చైనీస్ క్యాబేజీ), పసుపు గుమ్మడితో చేసిన వెలౌటే, అడవి పుట్టగొడుగులతో చేసిన సలాడ్, క్రిస్పీ పాన్‌సెట్టా, రోస్టెడ్ గార్డెన్ ఎగ్‌ప్లాంట్ వంటివి ఏర్పాటు చేశారు. డెజర్ట్‌లో వెనిలా క్రీమెక్స్, వైట్‌హౌస్ హనీ ఐస్‌క్రీమ్, వాల్‌నట్ ప్రాంగ్‌లైన్స్, చెర్రీ కాంపోట్ వంటివి అందించారు.

అరుదైన బహుమతి:

ట్రంప్–జిన్‌పింగ్ దంపతులు పక్కపక్కనే ఆసీనులయ్యారు. అమెరికా జాతీయ పక్షి అయిన 'బాల్డ్ ఈగిల్' కాంస్య విగ్రహాన్ని జిన్‌పింగ్‌కు ట్రంప్ బహుమతిగా ఇచ్చారు. మూడు అడుగుల ఎత్తు ఉన్న ఈ గిఫ్ట్‌ను విందు సమయంలో అతిథుల ముందు ప్రదర్శించారు. స్వేచ్ఛ, స్ఫూర్తికి చిహ్నమైన ఈ విగ్రహం చైనాలో ప్రత్యేకంగా నిలుస్తుందని ట్రంప్ ఆకాంక్షించారు. విందు అనంతరం వైట్‌హౌస్‌లో నూతనంగా నిర్మిస్తున్న బాల్‌రూమ్‌ను జిన్‌పింగ్‌కు చూపించారు. 'ఈ గదిలోకి వచ్చిన మొదటి విదేశీ నేత మీరే' అని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఈ విందుకు అమెరికా టెక్ రంగానికి చెందిన పలువురు ప్రముఖులు హాజరయ్యారు. టెస్లా అధినేత ఇలాన్ మస్క్, యాపిల్ మాజీ సీఈవో టిమ్ కుక్, ఎన్‌విడియా సీఈవో జెన్సన్ హువాంగ్, ఓపెన్ ఏఐకి చెందిన శామ్ ఆల్ట్‌మన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు యూఏఈ కంపెనీ సర్'ప్రైజ్'



యూఏఈ: సంస్థ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన ఉద్యోగులకు యూఏఈకి చెందిన 'వరల్డ్ స్టార్ మ్యాన్‌పవర్' కంపెనీ ఊహించని సర్ప్రైజ్ ఇచ్చింది. సంస్థ యాజమాన్యం ప్యాక్ చేసిన గిఫ్ట్ బాక్స్‌లను ఒక వరుసలో అమర్చి, అందులో తమకు నచ్చినది ఎంచుకోవాలని ఉద్యోగులకు ఆఫర్ చేసింది. ఈ క్రమంలో బాక్స్‌లు ఓపెన్ చేసిన కొందరు ఉద్యోగులకు ఖరీదైన ఐఫోన్లు రావడంతో ఆశ్చర్యానికి గురయ్యారు. మరికొందరు ఎంచుకున్న గిఫ్ట్ బాక్స్‌లలో చాక్లెట్లు మాత్రమే ఉండటంతో నిరాశ చెందారు. కానీ చివర్లో యాజమాన్యం మరో ఊహించని ట్విస్ట్ ఇచ్చింది. చాక్లెట్లు పొందిన ప్రతి ఒక్కరికీ కూడా సరికొత్త ఐఫోన్లను బహుమతిగా అందించి ఉద్యోగులను ఆనందంలో ముంచెత్తింది. ఈ సర్ప్రైజ్ వేడుకకు సంబంధించిన వీడియోను కంపెనీ వ్యవస్థాపకుడు నిషాద్ హుస్సేన్, ఆయన భార్య, మేనేజింగ్ డైరెక్టర్ హసీనా నిషాద్ సోషల్ మీడియాలో పంచుకున్నారు. ఈ సందర్భంగా హసీనా నిషాద్ మాట్లాడుతూ... "మన ఉద్యోగుల అంకితభావం, సామూహిక శ్రమ నుంచే సంస్థకు నిజమైన విజయం లభిస్తుందని నేను నమ్ముతాను. సంస్థను ముందుకు నడిపించడంలో ప్రతి ఉద్యోగి ప్రయత్నం, ఆలోచన, సహకారం ఎంతో ముఖ్యమైనవి. అందుకే వారందరికీ మా తరపున ఈ చిన్న కానుక అందించాం" అని పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

## ఆ తూరుపు... ఈ పశ్చిమం



వాషింగ్టన్: తూర్పు, పశ్చిమ దేశాలు దౌత్యపరంగానే కాకుండా భిన్నమైన ఫ్యాషన్ శైలులకు ఆకర్షణగా నిలిచింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, సతీమణి మెలానియా ట్రంప్.. చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్, సతీమణి పెంగ్ లియువాన్‌లకు అధికారిక విందుకు స్వాగతం పలికారు. అయితే ఇరుదేశాల ప్రథమ మహిళలు అయిన వారు ధరించిన వస్త్రాలు పూర్తి భిన్నంగా ఉన్నాయి. ఒకరిది ఆధునికతకు, మరొకరిది సంప్రదాయానికి నిలువుటద్దంగా నిలిచాయి. మెలానియా తెల్లని బో బ్లౌజ్, పెంగ్ మాండరిన్ కాలర్ గౌనును ధరించారు. మెలానియా తెల్లటి సెయింట్ లారెంట్ బ్లౌజు, నల్లటి బ్రోకేడ్ డోల్స్, గబానా ప్యాంటు ధరించారు. ఆధునిక, క్లీన్ కట్, వెస్ట్రన్ డిజైన్లకు ప్రాధాన్యం ఇచ్చారు. ఇతర దేశాల ప్రథమ మహిళా తమ సొంత దేశపు బ్రాండ్లకే పరిమితం కాకుండా యూరోపియన్ యూనియన్, అంతర్జాతీయ డిజైనర్ దుస్తులను ధరించారు. ఇది ఆమెకు నాలుగో అధికారిక విందు. పెంగ్ నేలను తాకే ఎర్రటి, మాండరిన్ కాలర్, మణికట్టును తాకే స్లీవ్స్ గౌనును ధరించారు. చైనీస్ సంస్కృతిలో సూర్యుడు, అగ్ని, శ్రేయస్సుకు ప్రతీకగా ఎరుపు రంగును భావిస్తారు. రెండు వరుసల ముత్యాల హారం కూడా ధరించారు.

## ఉప్పొంగుతున్న బాగమతి నది

**పొంచి ఉన్న వరద ముప్పు.. నేపాల్‌లో మరోసారి హై అలర్ట్**



ఇటీవలే భారీ వరదలకు అతలాకుతలమైన నేపాల్ మరోసారి ప్రమాదం అంచున ఉంది. బాగమతి నది ఉప్పొంగుతుండటంతో వరద ముంచుకొస్తుందేమోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. నేపాల్‌లో ప్రస్తుతం భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో అనేక నదుల్లో నీటి ప్రవాహం భారీగా పెరిగింది. ముఖ్యంగా బాగమతి నదికి భారీ వరద నీరు చేరడంతో ఉప్పొంగి ప్రవహిస్తోంది. తీరంలోని అనేక ఇళ్లను తాకుతూ నీళ్లు ప్రవహిస్తున్నాయి. నీటి ప్రవాహం ఇంకొంచెం పెరిగితే ఒడ్డున ఉన్న ప్రాంతాలను వరద ముంచెత్తే అవకాశం ఉంది. అందుకే ప్రభుత్వం హైఅలర్ట్ ప్రకటించింది. శుక్రవారం పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. భారీ వర్షాలకు కొండచరియలు కూడా విరిగిపడే అవకాశం ఉంది. రాజధాని ఖాట్మండ్, ఇతర ప్రాంతాలను కలిపే రహదారులపై నీరు ప్రవహిస్తోంది. ఈ ప్రాంతాల్లోనే వరదలు, కొండచరియల ముప్పు పొంచి ఉంది. పృథ్వి హైవే, బీపీ హైవే, కంటి లోక్‌పాత్ హైవేలు అనేకచోట్ల నీట మునిగాయి. రోడ్లపై వరద నీరు చేరడంతో పాటు కొన్నిచోట్ల కొండచరియలు విరిగిపడటంతో రహదారులు స్తంభించాయి. దీంతో వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. ఒకపక్క బాగమతి నది ఉప్పొంగుతుంటే.. మరోపక్క భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే ఛాన్స్ ఉందని వాతావరణ శాఖ తెలిపింది. రోషి నది కూడా ఉప్పొంగి ప్రవహిస్తోంది. దీంతో అనేకచోట్ల రోడ్లు కొట్టుకుపోయాయి. ఈ నేపథ్యంలో అధికారులు ట్రాఫిక్‌ను మళ్లించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ఈ నెల 27వ తేదీ వరకు భారీ వర్షాలు పడతాయని, వరదలు, కొండచరియలు విరిగిపడటానికి అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు. ఈ పరిస్థితిపై ప్రభుత్వం ఎప్పటికప్పుడు సమీక్షిస్తోంది.


## నా గెలుపును వారు ప్రచారం చేసుకోవడం విడ్డూరం

**స్వీడన్ ఎంపీ నీలా విఖే పాటిల్**



స్వీడన్ పార్లమెంటుకు ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఎంపీగా విజయం సాధించిన భారతీయ మూలాలున్న నీలా విఖే పాటిల్ (41)... తన గెలుపును భారత రాజకీయాలతో ముడిపెట్టి బంధువులు చేస్తున్న ప్రచారంపై తీవ్ర విస్మయం వ్యక్తం చేశారు. మహారాష్ట్ర మంత్రి రాధాకృష్ణ విఖే పాటిల్ ఈమెకు బాబాయ్ కాగా... ఆయన కుమారుడైన మాజీ ఎంపీ సుజయ్ విఖే పాటిల్ సోదరుడు అవుతారు. రాధాకృష్ణకు అన్న అయిన విద్యావేత్త డాక్టర్ అశోక్ విఖే పాటిల్ కుమార్తె నీలా. ఆమె స్వీడన్‌లో పుట్టి అక్కడే ఎంబీఏ, న్యాయవిద్య చదివిన అనంతరం స్వీడన్ ప్రధాని కార్యాలయంలో రాజకీయ సలహాదారుగా బాధ్యతలు నిర్వహించారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో స్టాక్‌హోమ్ సిటీ నియోజకవర్గం నుంచి ఆమె ఎంపీగా విజయం సాధించారు. ఈ విజయం నేపథ్యంలో మీడియాకు ఇచ్చిన ప్రకటనలో నీలా మాట్లాడుతూ... "కొంతమంది ఒక వీడియోను నాకు పంపారు. అందులో సుజయ్ విఖే తమ కుటుంబం గురించి గొప్పలు చెప్తూ మహారాష్ట్రలోని అహిల్యానగర్‌లో ఎంపీగా తాను ఓడిపోయినా, స్వీడన్‌లో తమ కుటుంబ సభ్యురాలు గెలిచిందని చెప్తున్నారు. ఇది నన్ను ఆశ్చర్యానికి గురిచేసింది. నేను భారత్‌కు తరచూ వచ్చిపోతున్నప్పటికీ దశాబ్దకాలానికి పైగా బాబాయ్ కుటుంబంతో నాకు ఎటువంటి సంబంధాలు లేవు. పైగా వారి రాజకీయాలు, పార్టీల మార్పిడి సంస్కృతి వేరు. నేను మొదటినుంచీ 'గ్రీన్ పార్టీ'కి కట్టుబడి ఉన్నాను" అని స్పష్టం చేశారు.

## హఫీజ్ సయీద్‌పై ప్రశ్నలు... పాక్ ప్రధాని మౌనం



న్యూయార్క్: ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబా వ్యవస్థాపకుడు హఫీజ్ మహ్మద్ సయీద్‌పై మాట్లాడేందుకు పాకిస్థాన్ ప్రధాన మంత్రి షెహబాజ్ షరీఫ్ నిరాకరించారు. 81వ ఐక్యరాజ్యసమితి సాధారణ సభ సందర్భంగా న్యూయార్క్‌లోని ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయానికి పాక్ ప్రధాని చేరుకున్నారు. యూఎన్ ప్రధాన కార్యాలయంలోకి ఆయన ప్రవేశిస్తుండగా.. 'మీరు ఉగ్రవాదులకు ఆశ్రయం ఇవ్వడం ఎప్పుడు ఆపుతారు?' అని జర్నలిస్టులు ప్రశ్నించారు. అయితే షెహబాజ్ షరీఫ్ స్పందించకుండానే వెళ్లిపోయారు. అనంతరం యూఎన్ ప్రధాన కార్యాలయం నుంచి బయటకు వస్తున్న సమయంలోనూ హఫీజ్ గురించి జర్నలిస్టులు ప్రశ్నించారు. 'లష్కరే తోయిబా అధినేత హఫీజ్ సయీద్‌పై ఎప్పుడు విచారణ చేపడతారు?' అని అడిగారు. అయితే ఈసారీ పాక్ ప్రధాని ఎలాంటి సమాధానం ఇవ్వలేదు. పైగా... జర్నలిస్టులను ఆపండి అన్న రీతిలో చేయి చూపిస్తూ అక్కడి నుంచి వెళ్లిపోయారు. కాగా పాకిస్థాన్‌లోని పంజాబ్ ప్రావిన్స్‌కు చెందిన హఫీజ్ మహ్మద్ సయీద్‌ను భారత ప్రభుత్వం ఉగ్రవాదిగా ప్రకటించింది.

## 'కాకా' డబ్బింగ్ షురూ!



డైరెక్టర్ బాబీ (కేఎస్ రవీంద్ర) దర్శకత్వంలో మెగాస్టార్ చిరంజీవి హీరోగా తెరకెక్కుతున్న మోస్ట్ అవేటెడ్ హై-వోల్టేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'కాకా'. ఈ సినిమాకు సంబంధించి మేకర్స్ వేగం పెంచారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన డబ్బింగ్ పనులు పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభమయ్యాయి.మెగాస్టార్ చిరంజీవి కదిరి కాళీదాస్ పాత్రలో నటిస్తుండగా... అన్నూరా రాజన్, నివేతా పేతురాజ్, సునీల్, గెటప్ శ్రీను, కన్నడ నటి రచిత రామ్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. కేవీఎన్ ప్రొడక్షన్స్ పతాకంపై వెంకట్ కె.నారాయణ ఈ సినిమాను నిర్మిస్తుండగా, ఎస్.థమన్ సంగీతం అందిస్తున్నారు. సినిమా షూటింగ్, పోస్ట్-ప్రొడక్షన్ పనులను ఏకకాలంలో జరుపుతూ చిత్ర యూనిట్ ఫుల్ స్పీడ్‌తో దూసుకెళ్తోంది. బాక్సాఫీస్ వద్ద ఒక సరికొత్త రికార్డును సృష్టించే లక్ష్యంతో 'ది బ్లడీ బెంచ్‌మార్క్' అనే క్యాప్షన్‌తో ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఇక ఈ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌ను 2027 జనవరి 13న ప్రపంచవ్యాప్తంగా అత్యంత వైభవంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు.

### మీ ప్రేమతోపాటు ట్రోల్స్‌ను
## ఎంజాయ్ చేస్తున్నా
### 'ప్యారడైజ్' నాని



నేచురల్ స్టార్ నాని హీరోగా శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో తెరకెక్కిన 'ది ప్యారడైజ్' సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ విజయంతో దూసుకుపోతోంది. ఈ నేపథ్యంలో సినిమా విజయంపై, సోషల్ మీడియాలో వస్తున్న ట్రోల్స్‌పై హీరో నాని స్వయంగా స్పందించారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా ఒక సుదీర్ఘమైన, ఎమోషనల్ నోట్‌ను షేర్ చేశారు. సినిమా చూసిన ప్రేక్షకుల స్పందనలు, రియాక్షన్స్ అన్నీ తాను చూశానని తెలిపారు. ప్రేక్షకులు చూపించిన ప్రేమాభిమానాలతో పాటు, వారు చేసిన నవ్వులు పూయించే హిలేరియస్ ట్రోల్స్‌ను కూడా తాను ఎంతో ఆస్వాదించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సినిమాను ప్రేక్షకులు తమ సొంత చిత్రంగా ఓన్ చేసుకున్న తీరు తన మనసును తాకిందని, అలాగే క్రిటిక్స్ మరియు రివ్యూయర్స్ ఎత్తిచూపిన తప్పుల నుంచి తాను చాలా విషయాలు నేర్చుకున్నానని నాని నిజాయితీగా అంగీకరించారు. అన్నింటికీ ధన్యవాదాలు చెప్పడం ఒక్కటే నేను చేయగలిగిన పని. ప్రేక్షకులకు ఒక సరికొత్త అనుభూతిని పంచడం కోసం మేము ఎంతో కష్టపడి, చెమటోడ్చి 'ది ప్యారడైజ్' చిత్రాన్ని తెరకెక్కించాము. ఇప్పుడు ఈ సినిమాను సెలబ్రేట్ చేసుకోవడమో లేదా విమర్శించడమో పూర్తిగా మీ చేతుల్లోనే ఉంది. ఈ సినిమాపై మీరు చూపిన ఉత్సాహం, నాపై చూపిన ప్రేమ నన్ను కృతజ్ఞతాభావంతో నింపేశాయి అంటూ నాని తన భావాలను పంచుకున్నారు. ప్రస్తుతం నాని చేసిన ఈ పోస్ట్ నెట్టింట వైరల్ అవుతోంది.

## రణబాలి... అక్టోబరు 16నే



విజయ్ దేవరకొండ, రశ్మిక మందన్న జంటగా నటిస్తున్న భారీ పాన్ ఇండియా మూవీ 'రణబాలి'. అక్టోబరు 16న విజయదశమి పర్వదినం సందర్భంగా ఈ సినిమా వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ మూవీ విడుదల వాయిదా పడుతుందనే రూమర్స్‌కు చెక్ పెడుతూ ఈ రోజు మేకర్స్ ఈ సినిమా విడుదల తేదీతో కొత్త పోస్టర్ రిలీజ్ చేశారు. తన మాతృభూమిని, తన ప్రజల్ని కాపాడేందుకు ప్రతిజ్ఞ చేసి వీరతిలకం పెట్టుకున్న యోధుడు రణబాలిగా విజయ్ దేవరకొండ మెస్మరైజింగ్ లుక్‌తో డిజైన్ చేసిన ఈ పోస్టర్ ఆకట్టుకుంటోంది.

## 'లవ్ & వార్'... అలియా భట్ ఫస్ట్ లుక్

సంజయ్ లీలా భన్సాలీ తెరకెక్కిస్తున్న 'లవ్ & వార్' చిత్రంలో అలియా భట్ ఫస్ట్ లుక్‌ను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో అలియా ఇంతకు ముందెన్నడూ కనిపించని గ్లామరస్ లుక్‌లో మెరిసింది. స్లిట్ స్కర్ట్, ప్రత్యేకమైన హెడ్‌పీస్‌తో కుర్చీలో కూర్చుని కనిపించింది.

ఆమె లుక్, స్టైలింగ్, హావభావాలు రెట్రో ఫీల్‌ను అందిస్తున్నాయి. ఈ పాత్రలో అలియా పూర్తిగా కొత్త అవతార్‌లో కనిపించనుందని పోస్టర్ చూస్తే అర్థమవుతోంది.

ఇక ఈ చిత్రంలో రణబీర్ కపూర్, అలియా భట్, విక్కీ కౌశల్ ప్రధాన




పాత్రల్లో నటిస్తున్నారు. 2027 జనవరి 21న హిందీ, తమిళం, తెలుగు భాషల్లో ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

## 'రామాయణ' నుంచి
## 'జై జై రామ్' పాట విడుదల



బాలీవుడ్ ప్రముఖ దర్శకుడు నితీష్ తివారీ దర్శకత్వంలో అత్యంత భారీ వ్యయంతో రూపుదిద్దుకుంటున్న పౌరాణిక దృశ్య కావ్యం 'రామాయణ'. ఈ చిత్రం నవంబరు 6న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది.

ఇటీవల ఈ సినిమా నుంచి విడుదలైన 'జై జై రామ్' హిందీ ఆడియో వర్షన్‌కు విశేష ఆదరణ లభించగా... తాజాగా శుక్రవారం ఈ పాట తెలుగు ఆడియో వర్షన్‌ను చిత్ర బృందం విడుదల చేసింది. ఈ పాటలో రాముడిగా రణ్‌వీర్ కపూర్, సీతగా సాయిపల్లవి తమ ప్రదర్శనలతో విశేషంగా ఆకట్టుకుంటున్నారు. ఈ గీతానికి ప్రముఖ గేయ రచయిత రాకేందు మౌళి ఆకట్టుకునే సాహిత్యం అందించగా ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్, ప్రముఖ సంగీత దర్శకుడు హన్స్ జిమ్మర్ ఉమ్మడిగా స్వరపరిచారు. దీపాలి, రాఘవ్ కౌశిక్ పాటను శ్రావ్యంగా ఆలపించారు. దిగ్గజ సాంకేతిక నిపుణులు కలిసి పని చేస్తున్న ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.



## ఎడారి ఒడిలో లీలమ్మ

శ్రీలీల. తెలుగు ప్రేక్షకులకు పరిచయం అక్కర్లేని పేరు. తక్కువ టైమ్‌లోనే విపరీతమైన స్టార్ డమ్ అందుకున్న శ్రీలీల ఓవైపు సినిమాలు చేస్తూనే మరోవైపు సోషల్‌మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ ఎప్పటికప్పుడు తన అప్డేట్స్ ను షేర్ చేస్తూ ఉంటుంది. అందులో భాగంగానే తాజాగా అమ్మడు పీచ్ కలర్ లెహంగా, దానికి మ్యాచింగ్ ఎంబ్రాయిడరీ శారీ, తలపై అందంగా దుపట్టా వేసుకుని ఎంతో ఎట్రాక్టివ్‌గా కనిపించింది. అవుట్ ఫిట్‌కు తగ్గట్టు నగలు, ఎడారి నేపథ్యానికి తగ్గట్టుగా ఇచ్చిన ఫోజులు ఆ లుక్‌ను మరింత స్పెషల్‌గా మార్చాయి.

### 'పార్కింగ్' దర్శకుడితో
## శివకార్తికేయన్ కొత్త సినిమా

కోలీవుడ్ టాలెంటెడ్ హీరో శివకార్తికేయన్ హీరోగా తెరకెక్కుతున్న తాజా సినిమా 'ఎస్కే27' అధికారికంగా ప్రారంభమైంది. ప్రముఖ నిర్మాణ సంస్థ సత్యజ్యోతి ఫిలింస్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. విమర్శకుల ప్రశంసలు పొందిన 'పార్కింగ్' చిత్రంతో జాతీయ అవార్డు గెలుచుకున్న టాలెంటెడ్ డైరెక్టర్ రామ్‌కుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ప్రొడక్షన్ పనులు గ్రాండ్‌గా మొదలయ్యాయి.శివకార్తికేయన్ సరసన కయాదు లోహర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, యువ సంగీత సంచలనం సాయి అభ్యాంకర్ ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నట్టు సమాచారం.

